
సంపుటి 52 సంచిక 131 సెప్టెంబర్ 2020

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



**దేశమంటే మట్టి కాదోయ్**

**దేశమంటే మనుషులోయ్**

# విషయ సూచిక

సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి

సెక్రెటరీ రిపోర్ట్ – వాణి మోటమఱ్ఱి

## శీర్షికలు

శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు

టీ దండకం  కీ.శే.- గండికోట విశ్వనాథం

గురువుకు వేల వందనాలు-గంజాం భ్రమరాంబ

నటసామ్రాట్ అక్కినేని - షామీర్ జానకీదేవి

సాహిత్య, సాంస్కృతిక అంతర్జాల వీక్షణం

కో...విధి రాత- అపర్ణ చెన్నాప్రగడ

అభ్యుదయ కవి గురజాడ అప్పా రావు- విజయ చావలి

సంగీత నాదామృతం - పద్మ మల్లెల

ఈ కథ పేరు కరోనా= సిసిలిక రామరాజు

సామెత కథ - పెయ్యేటి శ్రీదేవి

వీరసైనిక శతకం -మల్లికేశ్వరరావు కొంచాడ

మహోన్నత గాయని- విజయ గొల్లపూడి

ఒకసారేమైందంటే -పెయ్యేటి రంగారావు

మహిమ సీరియల్ -డి. కామేశ్వరి

బహుముఖ ప్రజ్ఞాశాలి- వంశీ రామరాజు

బాలవాహిని

సహజ కవి - లక్ష్మిగొర్తి

అవిశ్రాంత అక్షరతపస్వి.

మణిద్వీప వర్ణన – లలితరాంభట్ల

Telugu Association Inc.
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| **ఎడిటర్** | **అసోసియేట్ ఎడిటర్** | **వెబ్ అడ్మిన్** |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

సెప్టెంబర్ నెల తెలుగు వాహిని పాఠకులకు శుభాభివందనాలతో స్వాగతం పలుకుతోంది. నెమ్మదిగా చలి గాలులు, మంచు తెరలు తొలగి, కాంతివంతమైన సూర్యోదయ శుభోదయాలతో వసంతంలోకి అడుగిడాము.

ఎంతోమంది కళాకారులు, సాహిత్యసేవలందించిన ప్రముఖుల జన్మదినాలు ఈ సెప్టెంబర్ నెలలో ఉన్నాయి. వారి గురించి విలువైన విషయాలు ఈ సంచికలో పొందుపరిచాము. నెలనెల జూమ్ వీక్షణాలతో సాహితీ సదస్సుల జోరుతో రానురాను మనుష్యుల మధ్య దూరం తగ్గి సహృద్భావ వాతావరణంలో ఆత్మీయతలు పెనవేసుకుంటున్నాయి. సాహిత్యపు లోతులు తెలుసుకుంటూ భాషావేశాన్ని, భావావేశాన్ని పెంపొందించుకుంటున్నారు. కోవిడ్ కాలం తాత్కాలికంగా బహుశా ఒక ఏడాదిపాటు గృహవాసంలో ఉండమని శాసించినా, మన తెలుగువారు భాషాపరంగా, సాంస్కృతికంగా మరియు ఆధ్యాత్మికంగా పటిష్ఠం అవుతున్నారేమో కదా! ఇది ఆశావాద దృక్కోణంలోంచి చూస్తే శుభపరిణామమే.

వచ్చే దసరా పండుగ రోజులను పురస్కరించుకుని ప్రత్యేకంగా శ్రీమతి లలిత రాంభట్ల గారు అందిస్తున్న మణిద్వీపవర్ణన ను తెలుగు వాహిని పాఠకులకు అనుబంధ వ్యాసంగా అందిస్తున్నాము. వాహినిలో ప్రతి నెల ఈ మాసపు ప్రశ్న కు సమాధానం ఇచ్చిన వారిలో ఒకరిని ఎన్నిక చేసి వారికి జస్ట్ కేక్స్ వారి ఇరవై ఐదు డాలర్లు కూపన్ బహుమతిగా ఇవ్వబడుతుంది. సిడ్నీలో స్థానిక వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము. ప్రస్తుతానికి వాహిని మాసపత్రిక లో ప్రతి పేజీ చదివి మీ విలువైన అభిప్రాయాలు మరియు స్పందన తెలియచేయగలరని ఆశిస్తూ......

**మీ శ్రేయోభిలాషి**

**విజయ గొల్లపూడి**

**0438293687**


**vahini@sydneytelugu.org**

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమఱ్ఱి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475



కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటీ మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు



వాణి కన్వీనర్ : సారధి మోటమఱ్ఱి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ పెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546



సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమఱ్ఱి
0452 025 666

## ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాథ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు పెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear STA Members and friends,

Greetings. Festivals, Events, Celebrations… Month of August must have been very busy for you too. We, the Executive Committee and Telugu Badi missed an important and lively event – Ganesha Idol making. As many of you are familiar, we organize Clay for all our school children and have an open event at Eastwood Public School for anyone who is interested. Kids, parents and grand parents come over the Sunday before Vinayaka Chavithi for making the idol for their own puja. It is a celebration by itself. As we do not have permission to use the school premises during this season due to COVID, we could not organise Ganesha Idol making this year. Let us hope we can get together next year and compensate for what we have missed.

Now, let us talk about the events we have conducted, participated:

Dr Meegada Ramalingaswamy gari Sangita Navaavadhanam

Sydney Telugu Association hosted the 137th (The First One on Internet) **Sangita Navaavadhanm** of Dr Meegada Ramalinswamy garu on Zoom platform on Saturday 15-August-2020 on the occasion of India's Independence Day under the coordination of Sri Saradhi Motamarri. We have invited Sri Vruddula Kalyanaramarao, Advocate and Founder of Sahitya Surabhi from Vizag as the chief guest. Incidentally, Sahitya Surabhi hosted the very 1st Sangita Navaavadhanam. We have a great representation of Prasnikulu from Sydney, Melbourne and India. The event was well received with more than 60 participants on Zoom and being watched by thousands on social media platforms of FaceBook and later YouTube.

On this auspicious occasion, Dr Meegada garu unveiled his new book 'Bharataadityulu', financially supported by Mrs Vanisree & Mr Sateesh Babu Varada Raju. On the same platform, Dr. Meegada garu also unveiled 'Veera Sainika Satakam' written by Sri Rao Konchada gari group from Melbourne.

You can watch our Sangita Navaavadhanam event on Youtube link: https://youtu.be/6OQ9nmYT2CE

On behalf of the Executive Committee, I convey our appreciation to Saradhi Motamarri, Telugu Vani convenor.

On 5th Sep'20, STA participated in "Guruvandanam" a worldwide event initiated by TANA and participated by around 25 Telugu Associations. Smt. Latha Paramatmuni garu coordinated and presented a 30 minute program involving enthusiastic participants from our community.

Our President Sateesh garu represented STA and spoke in "Telugu Bhashadinostavam" organized by South African Telugu Community on 29th Aug'20.

- Important Notification: AGM will be conducted in October'20. Once the dates are finalized, AGM Notice will be sent to all the Life Members. Please update your correct email address if any changes by sending email to Secretary@sydneytelugu.org.

Best Regards,

Vani Motamarri,

Secretary, Sydney Telugu Association

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

Please visit sydneytelugu.org and subscribe to Vahini monthly magazine to receive by e-mail.

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీమద్భగవద్గీత

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్



## అథ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః

## (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)

అధర్మాభిభవాత్ కృష్ణ ప్రదుష్యంతి కులస్త్రియః |
స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ జాయతే వర్ణసంకరః || 41 ||

కృష్ణ ! = ఓ కృష్ణా !
అధర్మాభిభవాత్ = అధర్మము వ్యాపించుట వలన
కులస్త్రియః = కులస్త్రీలు
ప్రదుష్యంతి = దూషితులగుదురు
వార్ష్ణేయ = వృష్ణివంశమునందు జన్మించిన కృష్ణా !
స్త్రీషు = స్త్రీలు
దుష్టాసు = దూషితులైనపుడు
వర్ణసంకరః = వర్ణసంకరము
జాయతే = కలుగుచున్నది.

ఓ కృష్ణా ! అధర్మము పెచ్చుపెరిగిపోయినప్పుడు కులస్త్రీలు మిక్కిలి దూషితులగుదురు. ఓ వార్ష్ణేయా ! స్త్రీలు దూషితులు ఐనచో వర్ణసంకరము కలుగును.

సంకరో నరకాయైవ కులఘ్నానాం కులస్య చ |
పతంతి పితరో హ్యేషం లుప్తపిండోదకక్రియాః || 42 ||

సంకరః = వర్ణసంకరము
కులఘ్నానాం, చ = కులఘాతకులకును
కులస్య = కులమునకును
నరకాయ, ఏవ = నరకము కొరకే అగును. (నరకప్రాప్తి కలుగును)
లుప్తపిండోదకక్రియాః = పిండోదకక్రియలు లేనివారు
ఏషామ్ = వీరియొక్క
పితరః, హి = పితరులు కూడ

పతంతి = అధోగతి పాలయ్యెదరు.

వర్ణసంకరము వలన కులఘాతకులును, వారి కులమును నరకమును పొందెదరు. పిండోదకములు అనగా శ్రాద్ధతర్పణములు జరుగని కారణమున వారి పితరులు కూడ అధోగతి పాలయ్యెదరు.

43.

దోషైరేతైః కులఘ్నానాం వర్ణసంకరకారకైః |
ఉత్సాద్యంతే జాతిధర్మాః కులధర్మాశ్చ శాశ్వతాః || 43 ||

ఏతైః = ఇట్టి
వర్ణసంకరకారకైః = వర్ణసంకరమునకు కారకులైన
దోషైః = దోషములచే
కులఘ్నానాం = కులఘాతకుల యొక్క
శాశ్వతాః = సనాతనములైన
కులధర్మాః, చ = కులధర్మములును
జాతిధర్మాః = జాతిధర్మములును
ఉత్సాద్యంతే = నష్టములగును.

వర్ణసంకరములకు మూలములైన ఈ దోషముల వలన కులఘాతకుల యొక్క సనాతన కులధర్మములు, జాతిధర్మములు నష్టమగును.

44.

ఉత్సన్నకులధర్మాణాం మనుష్యాణాం జనార్దన |
నరకేఽనియతం వాసో భవతీత్యనుశుశ్రుమ || 44 ||

జనార్దన! = ఓ జనార్దనా!
ఉత్సన్నకులధర్మాణాం = కులధర్మములు నశించిన వారైన
మనుష్యాణాం = మనుష్యులకు
అనియతం = నిరవధికముగా
నరకే = నరకమునందు
వాసః = నివాసము
భవతి = అగును
ఇతి = ఈ విధముగా
అనుశుశ్రుమ = వినుచున్నాము.

ఓ జనార్దనా! కులధర్మములు నశించిన వారికి శాశ్వతముగా నరకవాసము తప్పదని ప్రతీతి.

45.

అహో బత మహత్పాపం కర్తుం వ్యవసితా వయమ్ |
యద్రాజ్యసుఖలోభేన హంతుం స్వజనముద్యతాః || 45 ||

యత = ఏ
రాజ్యసుఖలోభేన = రాజ్యసుఖమునందు గల లోభము చేత,
స్వజనం = స్వజనమును
హంతుం = సంహరించుటకు
ఉద్యతాః = ఉద్యుక్తులమైనామో
(ఆ కారణము వలన)
వయమ్ = మనము
మహత్ = గొప్ప
పాపం = పాపమును
కర్తుం = చేయుటకు
వ్యవసితాః = పూనుకొన్న వారము
అహో = ఎంత ఆశ్చర్యము!
బత! = ఎంత కష్టము!

అక్కటా! రాజ్యసుఖము నందలి యాశ చేత మనము బంధువులను చంపుటకు పూనుకొని ఎంతటి మహాపాపమును చేయుటకు సమకట్టితిమో కదా!

46, 47.

యది మామప్రతీకారమశస్త్రం శస్త్రపాణయః |
ధార్తరాష్ట్రా రణే హన్యుః తన్మే క్షేమతరం భవేత్ || 46 ||

సంజయ ఉవాచ
ఏవముక్త్వార్జునః సంఖ్యే రథోపస్థ ఉపావిశత్ |
విసృజ్యః సశరం చాపం శోకసంవిగ్నమానసః || 47 ||

యది = ఒకవేళ
అశస్త్రమ్ = శస్త్రములను త్యజించినట్టి
అప్రతీకారమ్ = ప్రతీకారము చేయనట్టి
మామ్ = నన్ను
శస్త్రపాణయం = శస్త్రములను చేతబూనిన
ధార్తరాష్ట్రాః = ధార్తరాష్ట్రులు
రణే = యుద్ధమునందు
హన్యుః = సంహరించిన వారైనను
తత్, మే = అది నాకు
క్షేమతరమ్ = క్షేమదాయకమే
భవేత్ = అగును. || 46 ||
సంజయ ఉవాచ = సంజయుడు పలికెను
అర్జునః = అర్జునుడు

శోకసంవిగ్నమానసః = దుఃఖము చేత వ్యాప్తమైన మనస్సు కలవాడై

ఏవం = ఈ రీతిగ

ఉక్త్వా = పలికి

సంఖ్యే = రణమునందు

సశరం = బాణములతో కూడిన

చాపం = విల్లును

విసృజ్య = విడచి

రథోపస్థః = రథమునందున్న వాడై

ఉపావిశత్ = కూర్చుండెను.

**ఇతి శ్రీ మహాభారతే శతసాహస్ర్యాం సంహితాయాం వైయాసిక్యాం భీష్మపర్వణి శ్రీమద్భగవద్గీతా సూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదేఽర్జున విషాదయోగో నామప్రథమోధ్యాయః.**

**ఓం తత్సత్.**

శస్త్రరహితుడనై ఎదిరింపని నన్ను శస్త్రములను చేబూని ధార్తరాష్ట్రులు యుద్ధమున వధించినను, అది నాకు క్షేమదాయకమే అగును.

సంజయుడు ఈ రీతిగ పలికెను, 'ఓ ధృతరాష్ట్ర మహారాజా! అర్జునుడీ విధముగ శోకతప్తమనస్కుడై రణరంగమున తన బాణములను, గాండీవమును రథమధ్యమందు విడచిపెట్టి, తాను యుద్ధము చేయనని రథములో క్రింద కూర్చుండిపోయెను.

**ఇట్లు నూరువేల సంఖ్య కలిగి వ్యాసప్రోక్తము, సంహితారూపమును అగు మహాభారతము నందంతర్గతమైన భీష్మపర్వము నందున్న యుపనిషద్రూపము, బ్రహ్మవిద్యారూపమును, యోగశాస్త్రమును అగు భగవద్గీతల యందున్న శ్రీకృష్ణార్జున సంవాదమందు గల అర్జునవిషాదయోగమను పేరి ప్రథమాధ్యాయము సమాప్తము.**

అర్జునుడు పలికిన పలుకులు వింటూవుంటే 'నిజమే కదా?' అనిపిస్తోంది కదూ?

తుచ్ఛమైన రాజ్యసుఖాన్ని ఆశించి, స్వజనులందరను వధించి బావుకునేది ఏముంటుంది? అందరూ హతమైతే కులక్షయమవుతుంది. దానివలన ధర్మం నశిస్తుంది. సనాతన ధర్మాలు ఆచరింప బడవు. పితృదేవతలకు పిండప్రదానాలు, తర్పణాలు జరగవు. దీనివలన వర్ణసంకరమవుతుంది. పితృదేవతలు శాశ్వతంగా నరకప్రాప్తిని పొందుతారు. ఇంతకన్నా అస్త్రసన్యాసం చేసి, యుద్ధం చెయ్యకుండా వెనక్కి వెళ్ళిపోవడమే మంచిది. ఒకవేళ, అస్త్రాలను విసర్జించగా శత్రువులు అది అదనుగా తీసుకుని తనను వధించినా, అది కూడా మంచిదే కదా?' అని అర్జునుడు ఆలోచించడం న్యాయబద్ధమే కదా? అనిపిస్తోంది కదూ?

ఇది భౌతికమైన పార్శ్వం. అహంకారము, మమకారాదులు ఆవరించి వున్న ప్రతిజీవుడు ఇది సమంజసమే అనుకుంటాడు. ఐతే, ఈ అజ్ఞానాన్ని

వదలిపెట్టి, బ్రహ్మజ్ఞానాన్ని తెలుసుకోగలిగితే జీవుడు ఈ బంధనాలనుంచి విముక్తుడై మోక్షప్రాప్తిని పొందగలడు. అందుకే శ్రీకృష్ణపరమాత్మ మానవులందరికీ

జ్ఞానోదయం కలగడానికే, అర్జునుడికి చేస్తున్న జ్ఞానబోధ రూపంలో మనందరకు బ్రహ్మజ్ఞానాన్ని బోధించబోతున్నాడు.

**ఓం తత్సత్.**

**ఓం నమో భగవతే వాసుదేవాయ!**

❖❖❖❖❖



# టీ దండకం

రచన; కీ. శే.గండికోట విశ్వనాథం



ప్రేమానురాగంబుతో సుప్రభాతంబునన్ వచ్చి మెప్పించు టీ సేవ చేయంగనే
నిద్దురన్ జబ్బులన్ మబ్బులన్ మాంద్యమున్ గింద్యమున్ మత్తులన్ చిత్తుగన్ చేయనంచెంచి,మేలెంచి,
విద్యార్థులుద్యోగులున్ పాఠకుల్ గాయకుల్ నాయకుల్ కార్మికుల్ కర్షకుల్
సాధకుల్ బోధకుల్ పండితుల్ పామరుల్ యోగులున్ భోగులున్ రోగులున్ జోగులున్
మెచ్చి టీ సేవచేయన్ చలిన్ యాగిలిన్ పోవ పోషించి శోభింపగా జేయు
టీ పుట్టు పూర్వోత్తరఖ్యాతులున్ ఓ చమత్కార తర్కంబుగా చెప్పి శ్లాఘింతు
తొల్దొల్త త్రేతాయుగంబందు ద్రోణాద్రియన్ పర్వతాగ్రంబునన్ గొప్పశక్తి స్వరూపాస్థిత సత్వ తేజస్వియై
ఓషధీలబ్ధ సిద్ధిం ప్రభావించు ఓ మొక్కలో నొక్క మేల్ పిక్కయా అంజనాదేవి పుత్రుండు ద్రోణాద్రి హస్తంబునన్ దాల్చి
ఆకాశ మార్గాన వేగంగా పోవంగా,చక్కంగ జారంగ చైనా ధరిత్రిన్ చిగుర్చన్ గుభాళించి
యా యాకృతిన్ మార్చి తేయాకు టీ యంచు నెన్నెన్నో నామంబులన్ దాల్చి
భూలోకమందెల్ల నాలోకనాక్రీడ  క్రీడించి సంతోషమందించి తత్సేవకున్ ఆర్తి కల్గించి
దాసానుబంధంబు సంధించి ఇందందు,నందందు,నెందెందు కాంచంగ ననంచు
సందేహ వాదంబు లేకుండా,ఆవేళ,నీవేళ,యేదిక్కు యేమొక్కు యేలెక్క సేవింపగన్,
సాధ్యమై పాధ్యమై సిద్ధమై బద్ధమై యొప్పు టీ సారా సాకార గర్వంబు సర్వంబుకషంబై,చెల్ల,
ఇంటింట నర్తించి వర్తించి యా యిష్టులన్ దుష్టులన్ వృద్ధులన్ కుర్రలన్ భక్తులన్ రక్తులన్
దేశమున్ వర్ణమున్ వాసమున్ వేషమున్ భాషయున్ భేధమొక్కింత లేకుండ
వీక్షించి శిక్షించి రక్షించి శోధించి సాధించి వేధించి బాధించి త్రాగించి లాలించి పాలించి ధూలించి దీవించ
ధీరత్వ,శూరత్వ,వీరత్వ తత్వంబులన్ పెంచునంచెంచి వారెల్ల సేవింప
ఏకాలమందైన స్నేహంబు పెంపొంద ఓ కప్పు టీ యిచ్చినన్ మెప్పులన్ గూర్చి
యేతద్రుచుల్ మెచ్చగా వేడిగా,చల్లగా,నల్లగా,తెల్లగా,తియ్యగా చప్పగా,పచ్చగా,పల్చగా,ఘాటుగా నీటుగా నాలుకల్ నాసికల్ చేర
యుప్పొంగు నాతిధ్యమందించగా నేర్పులన్ గూర్చి టానిక్కు టీ యంచు పాశ్చాత్య దేశాదులందాదరంబది
ఇంగ్లీషు శబ్దార్థ కోశమ్మునందుండు "టేస్ట్,ఎనర్జీ,ఏక్టివిటీ " యన్ మాటలన్ మూడు ముందరాక్షరాల్ గూర్చినన్ టీ పదంబయ్యెనన్
టీక నాటీక భాషింప భల్ టీవి మిట్టాడు టీ గొన్న వారెల్లరున్ హాయి మేయంగ
టీటోటలర్లనుచు టీ సేవ చేయంగ ఆ ఫ్లేవరే గ్లామరై మించగా వచ్చు నంచెంచి
టీకంచు టీకంచు టైకించి వాచించి నాడన్ చమత్కార తర్కంబుగన్
గండికోటాన్వయా విశ్వనాథాఖ్యుడన్ నేను శ్రీరామ భక్తున్ నమస్తే నమహా.

❖❖❖❖❖


STAY HEALTHY STAY SAFE
TELUGU ASSOCIATION INC.,SYDNEY Estd.,1992
WWW. SYDNEYTELUGU.ORG
/SYDNEYTELUGU
"Stay healthy, Stay safe Campaign."
COVID19
Support for International Students & Needy
Wear a mask if you have a cough or runny nose
See a doctor if you feel unwell
Wash hands frequently with soap
Cover your mouth with a tissue paper when coughing or sneezing
Telugu Association Sydney
FOR HEALTH SUPPORT ASSISTANCE
CONTACT
MOHAN KUMAR PARASU
0419 219 526
VISA AND IMMIGRATION SERVICES
CONTACT
MADHU BYREDDY
0425 209 397
1.5 METRE
MAINTAIN SOCIAL DISTANCING
LET'S ALL DO OUR PART
ACCOUNTING AND TAXATION SERVICES
CONTACT
HARI KOLLURI
0425 291 032
FOOD AND GROCERY ASSISTANCE
CONTACT
MURTHY VOLETI
0402 137 475
THANKS TO OUR SUPPORTING ORGANISATIONS
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE QUALITY COMMUNITY CARE
CENTRAL EQUITY 30TH AWARD WINNING MELBOURNE DEVELOPER OVER 70 PROJECTS DELIVERED AS PROMISED
Apex Dental Centre Gentle, Caring, Quality Dentistry
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi, B.Com, MPA, FIPA, FTIA Mortgage Broker & Tax Agent Mobile: 0421374365
SMG Stone SMG Stone pty ltd.
Mirch Masala INDIAN CUISINE
Dosa Hut Indian Multi Cuisine
ARA VAULTS
Family Care GP
SIRI SAMPADA Trust . Innovation . Tradition
PARADISE
SoftLabs Demands Delivered
Rainbow Dental Practice @ sydney olympic park Dr. Shalini Sunkara Call: 02 8021 5285
INDAUS IMMIGRATION Home to all your migration needs...
Swagath Biryani House
Sweet UTSAV
RAY Finance Group
DESIGNED BY DSLRCREW- 0403226300
AVAIL THIS FREE SUPPORT DURING THE PANDAMIC PERIOD
President: SATEESH BV RAJU Mobile: 0408469758 Email: ec@sydneytelugu.org
For Further Details Contact: Vani Motamarri 0418184111 || Raj Gunnam 0431712501

# గురువుకు వేల వందనాలు

శ్రీమతి గంజాం భ్రమరాంబ, ఉపాధ్యాయిని, తిరుపతి



అజ్ఞాన తిమిరాలను

పారద్రోలే వేళ తానొక భాస్కరుడు

చల్లని ప్రేమానురాగాలను

కురిపించే వేళ తానొక చంద్రుడు

పిల్లల ఊహలను

అందంగా మలిచే వేళ తానొక శిల్పి

మంచి విషయాలను నేర్పి

జ్ఞానం అందించే వేళ తానొక మార్గదర్శి

పిల్లల బాగోగులు

ఆకాంక్షించే వేళ తానొక శ్రేయోభిలాషి

అటువంటి మహోన్నత గురువుకు

చేతులెత్తి మొక్కుదాం

మనసారా గౌరవిద్దాం

❖❖❖❖❖



# నటసామ్రాట్ అక్కినేని

-శ్రీమతి షామీర్ జానకీ దేవి, హైద్రాబాద్



ఒక మనిషి తనను తాను ఇంతలా మలచు కోవడం తెలిసిన వ్యక్తి అక్కినేనిగారు మాత్రమే... "పల్లెటూరి అబ్బాయిని పదునుపెట్టి వెన్నుదట్టి మట్టిని మనిషిగా మలచిన"అన్న సి నా రె గారి పాట గుర్తుకొస్తుంది... ఈ వాక్యం అక్కినేనిగారికి చక్కగా సరిపోతుంది... తనను తానే మలచుకున్న సంపూర్ణ వ్యక్తి అక్కినేనిగారు...

కానీ అలా మొదలు పెట్టింది ఎవరు?.. తనను తానే మోటివేట్ చేసుకుని వెలుగొందిన మహానటుడు మన అక్కినేనిగారు...నిరంతర అధ్యయనం, అభ్యాసం, సాధనలతో తనను తాను మలచుకుంటూ, సరిదిద్దుకుంటూ, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తూ ఎదిగిన మహోన్నత శిఖరం అక్కినేని... తను చదువుకోలేక పోయినా చదువుల తల్లికి హారతులందించారు...


కొన్ని ఆత్మీయతలకు అనుబంధాలకు వ్యక్తీకరణకు అందవు... ఎందుకు, ఎలా అంటే కారణాలు ఉండవు... అలాంటిదే అక్కినేనిపై నాకున్న అభిమానం...

ఎక్కడో మారుమూల పాల్వంచలో ఉన్న నేను, అక్కినేని నాగేశ్వర రావుగారిని కలిసి, వారితో ఫోటో దిగగలనని ఏనాడూ ఊహించలేదు... ఒక మనిషిపై అభిమానం, మన జీవితంలో ఏదైనా సాధించేలా చేస్తుందేమో... నా బాల్యంలో దేవదాసు సినిమా చూశాను... ఇదేమిటి తనే కదా ప్రేమను వద్దు అనుకున్నాడు, మరి ఇంతలా బాధ పడతాడు ఏంటి అని అనుకునే దాన్ని... తన మనసు తనకే తెలియదు... అంత పిరికితనం ఉన్నప్పుడు ఆ ప్రేమ కోసం తనను తాను ఇంతలా బలి తీసుకోవడం ఏమిటి అని అనుకునేదాన్ని...

ఈమధ్య ఒకరి ప్రసంగాల్లో విన్నాను... "బాట తెలియని, బాట కలవని బాటసారుల జీవితం బాటసారి సినిమా"... ఈ వాక్యం నాకెంతో నచ్చింది... మనం కోరింది మన కళ్ళ ముందుంటే దాని విలువ తెలియదు... అది దూరమైనప్పుడే దాని విలువ తెలుస్తుంది... బాటసారిలో అంత గొప్పగా నటించారు, కాదు, కాదు, ఆ పాత్రలో జీవించారు అక్కినేని... నేను అక్కినేని గారిని కలిసినప్పుడు ఈ సినిమా చూడలేదు... ఆయనతో మాట్లాడుతూ, తన సినిమాలు నాకు చాలా ఇష్టం అని చెప్పినప్పుడు ఆయన "బాటసారి సినిమా చూశావా" అని అడిగారు... ఎలాగైనా ఆ సినిమా చూడాలని అనుకున్నాను, ఆ రోజుల్లో... ఆ సినిమా చూసిన తరువాత తెలిసింది, అక్కినేని ఎందుకు అలా అడిగారా అని...

"విప్రనారాయణ" ప్రేమలో దైవత్వాన్ని ఆపాదించారు... మన హృదయాలను కదిలించే నటన...


నేను ప్రేమనగర్ చిత్రం గురించి ఆయనతో మాట్లాడుతూ "మీరు ఆ చిత్రంలో చూపుడు వేలు ఎక్కువసార్లు చూపిస్తూ డైలాగులు చెప్పారు, అది బాగాలేదు" అని అన్నాను...
దానికాయన "అలాగా నేను అబ్జర్వ్ చేయలేదు... ఈసారి సరి చేసుకుంటాను" అని అన్నారు...
నేను ఒక సామాన్య విద్యార్థినిని ఆ రోజుల్లో... నేను చేసిన విమర్శకు ఆయన విలువ ఇచ్చారంటే ప్రేక్షకుల మనోభావాలకు ప్రాముఖ్యత ఇస్తూ తనను తాను గొప్పగా మలుచుకున్న వ్యక్తి మన అక్కినేని గారు...




ఇలా అక్కినేని గురించి ఆయన చిత్రాల గురించి ఎంతైనా రాయగలను... సెప్టెంబర్ 20వ తారీఖున ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఒక అభిమానిగా ఇవన్నీ నా అభిమానానికి ప్రతీకలు... ఈనాటికీ ఆయన చిత్రాలలో పాటలు ఆణిముత్యాలు... ఎందరో గాయకులు అక్కినేని చిత్రాలలోని పాటలు పాడుతూ తమకు తాము గుర్తింపు తెచ్చుకుంటున్నారు.
అక్కినేని నాగేశ్వరరావు ఎక్కని శిఖరాలు లేవు, సాగలేని దూరాలు లేవు, మోయలేని భారాలు లేవు, చేరుకోని తీరాలు లేవు అన్నారు బాపు రమణలు...
"ఏదీ తనంత తానై నీ దరికి రాదు... శోధించి సాధించాలి"... అక్కినేని జీవితానికి ఈ చరణాలు చక్కగా సరిపోతాయి... ప్రతిది నేర్చుకుంటూ ముందుకు సాగిన ధీరోదాత్తుడు... ఘంటసాలగారు, అక్కినేనిగారు ఒకే ఆత్మ రెండు హృదయాలలో ఉంటుంది అన్నట్టుగా ఎన్నో మధురమైన పాటలు మనకు అందించారు... ఈ రోజు వరకు ఆ పాటలు వినపడని లోగిలి ఉండదేమో...
"అమ్మాయిగారు అన్నా, పెళ్ళామా అంటూ అమాయకంగా పిలిచినా చెప్పేది ఏమిటో చేసేయి సూటిగా అని మార్గాన్ని నిర్దేశించినా, ఈ జగమంతా మాయ అని హెచ్చరించినా", అది అక్కినేని చిత్రాలలోనే దొరుకుతుంది... ఎన్నో జీవిత సత్యాలను తాను ఆచరించి, తన "అ-ఆ" లలో మనకు అందించిన వేదాంతి మన అక్కినేని...
ఎదుటి వ్యక్తి మాట్లాడేటప్పుడు వారి వయస్సుకు, జ్ఞానానికి సంబంధం లేకుండా మనసు లగ్నం చేసి వినడం, ప్రతిదీ పరిశీలించడం, ఇంకా క్రొత్తవి నేర్చుకోవాలనే ఆయన తపన ఎదగాలనుకునేవారికి చక్కటి మార్గదర్శకాలు...
అక్కినేని పుట్టినరోజు సందర్భంగా వారికి నా ఆత్మీయ నివాళి...

❖❖❖❖❖

# సాహిత్య, సాంస్కృతిక అంతర్జాల వీక్షణం




సంగీత నవావధానం







ఆగష్టు 15 వ తేదీన సిడ్నీ తెలుగు అసోసియేషన్ నిర్వహించిన సంగీత నవావధానం, పుస్తక ఆవిష్కరణల చిత్రాలు





అందాలతార జమున రమణారావుకు భానుమతీ రామకృష్ణ జాతీయ పురస్కారం దక్కింది. "వంశీ ఇంటర్నేషనల్", "శ్రీ సాంస్కృతిక కళాసారథి" సింగపూర్ వారి సంయుక్త నిర్వహణలో భానుమతి రామకృష్ణ 96వ జయంతి సందర్భంగా సోమవారం అంతర్జాలం ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని జమున మనుమడు రాఘవేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్, ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, సినీ గేయ రచయిత భువనచంద్ర, లండన్ నుంచి కవి రచయిత డాక్టర్ జొన్నలగడ్డ మూర్తి, ఆస్ట్రేలియా నుంచి 'తెలుగు అసోసియేషన్ సిడ్నీ' అధ్యక్షులు సతీష్ వరద రాజు, 'తెలుగు వాహిని' సంపాదకురాలు విజయ గొల్లపూడి, మారిషస్ నుంచి తెలుగు రేడియో వ్యాఖ్యాత సంజీవ నరసింహప్పడు, "దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక" అధ్యక్షులు రాపోలు సీతారామరాజు పాల్గొన్నారు.

❖❖❖❖❖

WESTMEAD
DOCTORS



**Shop 6, Coles Complex**
**29-33 Darcy Road**
**WESTMEAD**

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

**GENERAL PRACTICE**

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

**ALLIED HEALTH**

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian


**SPECIALISTS**

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

**ONSITE PATHOLOGY**

# కో...విధి రాత

శ్రీమతి అపర్ణ చెన్నాప్రగడ, కాలిఫోర్నియా



హఠాత్తుగా ప్రపంచం ఊగింది
అకస్మాత్తుగా కాల చక్రం ఆగింది

దగ్గర వారితో దూరాన ఉండవలసిన దుర్గతి
ఆరోగ్య సేతులెన్నున్నా చేతులెత్తేసిన పరిస్థితి

కానీ...

యూట్యూబ్ ఏకలవ్యులమై వంటలు వండుతూ
రేపటి రైతులమై పెరటి లో పంటలు పండిస్తూ

టిక్ టాక్ లో హాస్యాలు చూసి,
వాట్స్ ఆప్ లో వ్యాసాలు వ్రాసి,
స్మూల్ లో పాటలు పాడి,
జూముల్లో అందరితో కూడి,

కోవిడ్ పుణ్యమాని కోటి విద్యలు నేర్చుకుంటున్నాం.
ఆరువేల మైళ్ల నున్నా  ఆరడుగులనున్నా ఆప్తులను మనస్సున చేర్చుకుంటున్నాం

❖❖❖❖❖


Dr. Murali Thiruvengadam
MBBS, FRACGP
Principal GP, Conjoint Lecturer
Western Sydney University
Fluent in:
Hindi, Tamil, Telugu, Malayalam
RRMC RAILWAY ROAD MEDICAL CENTRE
QUALITY COMMUNITY CARE
P: (02)88891383 | F: (02)86254326
Bulk Billing
OPEN 7 DAYS
New Medical Centre at
Quakers Hill
Mon - Fri: 8.00am - 8.30pm
Sat: 8.00am - 6.00pm
Sun: 8.00am - 12.00pm
G02 / 25 Railway Road
Quakers Hill, NSW-2763
88891383
Fax: 86254326
www.railwayroadmedical.com.au

# అభ్యుదయ కవి గురజాడ అప్పారావు

శ్రీమతి విజయ చావలి, సిడ్నీ

గురజాడ అప్పారావు (1862 సెప్టెంబర్ 21 - 1915 నవంబర్ 30) ప్రముఖ రచయిత. గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ఆ రోజుల్లో అతను ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. అభ్యుదయ కవితా పితామహుడు అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనికు కవి శేఖర అనే బిరుదు కూడా ఉంది.



దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా
వొట్టి మాటలు కట్టిపెట్టోయ్ గట్టి మేల్ తలపెట్టోయ్
పాడిపంటలు పొంగిపొరలే దారిలో నువు పాటు పడవోయ్
తిండి కలిగితే కండ కలదోయ్ కండ కలవాడేను మనిషోయ్..

అది ప్రభుత్వ పాఠశాల ఐనా, ప్రైవేట్ పాఠశాల ఐనా తెలుగు మీడియంలో చదివించే ప్రతి పాఠశాల గోడలమీద గురజాడ గారి సూక్తులుంటాయి.. ప్రతిరోజు జరిగే ప్రార్ధనలో జాతీయగేయం తర్వాత ఆయన రాసిన పద్యాలను వల్లెవేస్తూ ఎంతో స్ఫూర్తిని పొందేవాళ్ళం. "తెలుగు భాష మహాకవి" అనే కీర్తిని ఆర్జించిన అతి తక్కువ తెలుగు కవులలో ఆయన ఒకరు. ఎప్పుడో 19వ శతాబ్దంలో జాలువారిన ఆ అక్షరాలు ఇప్పటికి తెలుగుప్రజలలో బ్రతికే ఉన్నాయి, శక్తివంతంగా దారి చూపిస్తున్నాయి.

**"పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయ్" స్ఫూర్తి మన వాహిని కవర్ పేజీమీద కనిపిస్తుంది. ఇది ఈ గేయంలోనిదే.**

నాటి సమాజంలోని కన్యాశుల్కం దురాచారానికి బలి అవుతున్న బాలికల పట్ల అత్యంత కరుణతో, వారికి సమాజం చేస్తున్న దురన్యాయాన్ని కళ్ళకు కట్టే ఉద్దేశంతో అటువంటి చిన్నారి బాలికలకు ప్రతినిధిగా పూర్ణమ్మ అనే పాత్రను సృష్టించి కథనాత్మక మైన కావ్యంగా, అత్యంత కరుణరస ప్లావితమైన రసభరితమైన గేయంగా పూర్ణమ్మ కథ పేరుతో ఈ రచన చేసారు గురజాడ. 'పుత్తడిబొమ్మా పూర్ణమ్మా'అంటూ అందచందాల రాశిపోసిన ముగ్ధ అయిన ఓ కన్య బ్రతుకు, మూఢాచారానికి బలయిన తీరును ఈ కథలో వివరించారు గురజాడ.

నలుగురు కూచుని నవ్వే వేళల
నా పేరొక తరి తలవండి;
మీమీ కన్న బిడ్డల నొకతెకు
ప్రేమను నా పేరివ్వండి."
బలబల కన్నుల కన్నీరొలికెను
పుత్తడి బొమ్మకు పూర్ణమకు
కన్నులు తుడుచుకు కలకల నవ్వెను
పుత్తడి బొమ్మా పూర్ణమ్మ.
వగచిరి వదినెలు, వగచిరి తమ్ములు
తల్లియు కంటను తడిబెట్టన్
కాసుకు లోనై అల్లుని చూసుకు
ఆనందించెను అయ్యొకడె.
యెప్పటి యట్టుల సాయంత్రమ్మున
యేరిన పువ్వులు సరిగూర్చి
సంతోషమ్మున దుర్గను కొలవను
వొంటిగ పోయెను పూర్ణమ్మ.
ఆవులు పెయ్యలు మందలు జేరెను
పిట్టలు చెట్లను గుమిగూడెన్
మింటను చుక్కలు మెరయుచు పొడమెను
యింటికి పూర్ణమ రాదాయె.
చీకటి నిండెను కొండల కోనల
మేతకు మెకములు మెసల జనెన్
దుర్గకు మెడలో హారము లమరెను
పూర్ణమ యింటికి రాదాయె.
కన్నుల కాంతులు కలవల చేరెను
మేలిమి జేరెను మేని పసల్ !
హంసల జేరెను నడకల బెడగులు
దుర్గను జేరెను పూర్ణమ్మ.


ఇక వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో అతను సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి.

కన్యాశుల్కం తెలుగుజీవనాన్నీ, వాతావరణాన్నీ,మనుషుల శ్వాసనిశ్వాసాల్నీ, ఆంతరిక వ్యధల్నీ, భ్రష్టు పట్టిన మానవస్వభావాల్నీ ఆవిష్కరించే మొదటి సాంఘిక నాటకం. ఆనాటి హేయమైన మానవ నైజాలూ, జీవచ్ఛవాల్లాంటి బాలవితంతువులూ, సారామత్తులో ఉండే బైరాగులూ, దొంగ సాక్షులూ, వేశ్యలూ, లాయర్లూ, ... నాటి సంక్షుభిత సమాజ సమగ్ర స్వరూపాన్ని గురజాడ ఫొటో తీసి మన ముందుంచాడు.

తెలుగు సమాజంలో వేళ్లూనుకుంటున్న వినిమయ సంస్కృతిని, పాతుకుపోయిన పితృస్వామిక భావజాలాన్ని, జుగుప్స కలిగించే కట్టుబాట్లను, ఆంగ్లభాషపై పెరుగుతున్న మోజుని అద్భుతంగా పట్టుకున్నారు గురజాడ.

ఈ నాటక కథలో ఎక్కువ భాగపు సంఘటనా స్థలాలు విజయనగరానికి చేరువగా ఉన్న అగ్రహారాలు. నాటకం అప్పటి సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలచింది. కన్యాశుల్కం లో చిత్రించిన అనేక రుగ్మతలు ఇప్పటికీ సమాజంలో పేరుకుపోయి ఉన్నాయి.

కన్యాశుల్కంలో ప్రధానమైన ఇతివృత్తం సంఘ సంస్కరణ. అగ్నిహోత్రావధాన్లు తన రెండవ కుమార్తెను చిన్న పిల్ల అని చూడకుండా 70 ఏళ్ళు నిండుతూన్న ముసలివాడు లుబ్ధావధాన్లకి ఇచ్చి కన్యాశుల్కం కోసం పెళ్ళి చేయబోతాడు. అగ్నిహోత్రావధాన్లు కుమారుడికి ట్యూషన్ చెప్తానంటూ అప్పులు చేస్తూ, గొప్పలు చెప్పుకుంటూన్న గిరీశం అనే మోసకాడు ఆ ఇంట్లో ప్రవేశిస్తాడు.




అగ్నిహోత్రావధాన్లు అప్పటికే పెద్ద కూతురు బుచ్చెమ్మకి కన్యాశుల్కం తీసుకుని ముసలివాడికి కట్టబెట్టగా, ఆ పెళ్ళిచేసుకున్న వ్యక్తి పెళ్ళి పూర్తికాకుండానే మరణిస్తాడు. విధవగా ఇంట్లో ఉన్న బుచ్చెమ్మ అందానికి ముగ్ధుడైన గిరీశం ఆమెను మోసగించి వివాహమాడదామని ప్రయత్నిస్తాడు. మరోవైపు గతంలో గిరీశం పోషణలో ఉండే మానవత్వం కలిగిన సాని మనిషి మధురవాణి, లుబ్ధావధాన్లును మోసం చేసి పెళ్ళికి ఒప్పించి డబ్బు తీసుకుందామని ప్రయత్నిస్తున్న రామప్పంతులు వద్దకు చేరారు. కుమార్తెకు ఆ పెళ్ళి చేస్తే, చనిపోతానని అగ్నిహోత్రావధాన్లు భార్య బెదిరించగా, ఆమె అన్నగారు కరటకశాస్త్రి ఆ పెళ్ళి తప్పించేందుకు ప్రయత్నిస్తాడు. తన శిష్యుడికి ఆడవేషం వేసి రామప్పంతులుకు గుంటూరుశాస్త్రులుగా పరిచయం చేసుకుని, అగ్నిహోత్రావధాన్లు కుమార్తెతో లుబ్ధావధాన్లుకు పెళ్ళి తప్పించి ఆడవేషం వేసిన శిష్యునికి ఇచ్చి పెళ్ళిచేసి కన్యాశుల్కం తీసుకునివెళ్ళిపోతాడు. కనిపెట్టినా, కరటకశాస్త్రి చేసే పని మంచిదన్న ఉద్దేశంతో పెళ్ళికి మధురవాణి సాయం లభిస్తుంది. ఆడవేషంలోని శిష్యుడు సాధ్యమైనంత బాధపెట్టి, నగలు, బట్టలు మూటకట్టుకుని వెళ్ళిపోతాడు. ఈలోగా పెళ్ళికి తరలివచ్చిన అగ్నిహోత్రావధాన్లు బంధుకోటిలోంచి బుచ్చెమ్మను తీసుకుని గిరీశం లేచిపోతాడు. అగ్నిహోత్రావధాన్లు ఈ పరిణామాలకు ఆగ్రహం చెంది, రామప్పంతులుతో కలిసి లుబ్ధావధాన్లుపై దావా తెస్తాడు. ఈ కేసులో లుబ్ధావధాన్లు పక్షాన్ని ధర్మాత్మునిగా, సంఘసంస్కర్తగా, వేశ్యా వ్యతిరేకిగా పేరొందిన లాయరు సౌజన్యారావు పంతులు వకాల్తా పుచ్చుకుంటాడు. చివరికి నిజం తేలడంతో పాటుగా, మధురవాణి సౌజన్యారావు పంతులుకి గిరీశం నిజస్వరూపం తెలియజేయడంతో బుచ్చెమ్మను శరణాలయానికి పంపడంతో నాటకం ముగుస్తుంది.

ఈ నాటకంలోని కథావస్తువు " సంఘసంస్కరణ"కి ఉద్దేశించింది. అందులో ముఖ్యాంశాలివి. చిన్న పిల్లల్నిముసలివాళ్ళకిచ్చి పెళ్ళిచేయడం,వేశ్యావృత్తి హైన్యత, స్త్రీల దుస్థితి, పెద్ద మనుషులుగా చెలామణీ అయే కుహనామేధావులు.

ఐదేళ్ళకే బాలికలకి పెళ్ళిచేసేవారు. ఈ అన్యాయాన్ని ఎత్తి చూపాడు గురజాడ. పసిపిల్లల్ని కాలం గడిచినవాళ్ళకిచ్చి పెళ్ళిచేస్తే వైధవ్యం రాక తప్పదు. బాలవితంతువులుగా జీవితం వెళ్ళబుచ్చవల్సిందే.

ఈ నాటకం లో అగ్నిహోత్రావధాన్లు తన చిన్న కూతురిని లుబ్ధావధాని కివ్వడంలో ప్రేమ లేక కాదు ధనాశ వల్లనే. ఎందుకంటే తన కొడుక్కి కూడా డబ్బు ఖర్చు లేకుండా పెళ్ళి చెయ్యాలనుకుంటాడు

కాబట్టి కన్యాశుల్కం తీసుకోవడంలో ఉచితానుచితాలూ,న్యాయాన్యాయాలూ లేవు. అభం శుభం తెలియని ఆడపిల్లకి అమానుషంగా పెళ్ళి చెయ్యడం వెనుక ఉన్నది ధనవ్యామోహం. వీటిని గురజాడ వెల్లడించాడు.

ఏ నాటకానికైనా ఇతివృత్తానికైనా ప్రాణాలు పాత్రలే. ఈ నాటకంలోని పాత్రలు సజీవంగా ప్రకాశిస్తూంటాయి. ఒక పాత్ర మరొక పాత్రతో పోటీ పడుతూంటుంది. ఇవి మన సమాజంలో మనకు కనుపించే పాత్రలే. రామప్పంతులు వంటి దగాకోరులు, స్వార్థపరులు, గిరీశంలాంటి బడాయి కోరులూ మాటకారులు, అగ్నిహోత్రావధాన్లులాంటి ధనాశాపరులు, సంస్కర్తలకి కూడా బుద్ధి చెప్పగల మధురవాణి వంటి సమయోచిత ప్రజ్ఞగల స్త్రీలు నేటి సమాజంలో అడుగడుగునా కన్పిస్తారు.

ఇంతటి వైవిధ్యం, సహజత్వం గల పాత్రపోషణ వల్ల నాటకం సజీవంగా నిలిచింది. కన్యాశుల్కం నాటకం లో ఎవరి ప్రవృత్తికి తగ్గట్టుగా ఆ యా పాత్రలకు పేర్లు పెట్టడం గురజాడ చతురతకు నిదర్శనం. లుబ్ధావధాన్లు, కరటక శాస్త్రి,మధురవాణి, గిరీశం, పోలిశెట్టి, వెంకటేశం, పండా సిద్ధాంతి వంటి పేర్లకు తగ్గట్టే వారి ప్రవర్తన ఉంటుంది. సౌజన్యరావు పంతులు వంటి సౌజన్య మూర్తి వంటి న్యాయవాదులు కూడా ఉంటారు. నిరంతరం మధువు, గంజాయి వంటి వాటితో కాలక్షేపం చేసే బైరాగులు అప్పుడే కాదు, నేడూ మనకు దర్శనమిస్తారు. నాటి కన్యాశుల్కంలోని పాత్రలన్నీ నేటికీ వివిధ వ్యక్తుల్లో సజీవంగానే ఏదో రూపంలో మనకు కనుపిస్తుంటాయి. కవి క్రాంత దర్శి అంటారు. అందులోనూ మహాకవి నాలుగు రాళ్ళు ఎక్కువే చదివారు. అందుకే అడుగుజాడ గురజాడదిగా పేర్కొన్నారు.

గిరీశం సమాజంలోని దొంగ పెద్ద మనుషులకి ప్రతీక. నాటకంలో జరిగే సంఘటలపై వ్యతిరేకంగా వ్యాఖ్యానించే గిరీశం పాత్ర సాంఘిక, సాంస్కృతిక ప్రయోజనాల్ని ఆశించి గురజాడ సృష్టించి ఉండవచ్చు. “డామిట్ ! కథ అడ్డం తిరిగింది” అంటూ నాటక రంగం నుంచి నిష్క్రమించినా సమాజంలో కనుపిస్తూ నేటికీ అస్తిత్వాన్ని కాపాడుకుంటూనే ఉన్నాడు.

ఈ నాటకంలోని రెండవ ముఖ్య పాత్ర “మధురవాణి”. ఈ పాత్రలో అసాధారణత, పరిణామం, శీఘ్రప్రగతీ కన్పిస్తాయి. మొదట్లో సామాన్య వేశ్యగా కన్పించే మధురవాణి, నాటకం ముగిసేసరికి గొప్ప మనిషిగా కనబడుతుందిఆమె సంస్కారవతి. దురాచారాల్ని సహించదు. కన్యావేషంలో ఉన్న శిష్యుణ్ణి లుబ్ధావధానికి కట్టబెట్టి, సుబ్బి పెళ్ళి తప్పించడంలో ఆమె వ్యూహశక్తి మనకి తెలుస్తుంది.

రామప్పంతులు పాత్ర చాలా ఆసక్తికరమైనది. ఇతను కుటిల దృష్టికలవాడు. ఇతను ఎవళ్ళెక్కువ డబ్బిస్తే వాళ్ళ పక్షం. ఒక మాటమీద నిలబడడు.

అగ్నిహోత్రావధాన్లు వేద వేత్త, అమాయక బ్రాహ్మణుడు,ధనాశాపరుడు, సనాతనాచారాలున్నవాడు.

సౌజన్యారావు న్యాయవాది . వివిధ స్వభావాలున్న మనుషుల్ని చూసినవాడు. వ్యవహారాన్ని నేర్పుగా చక్కబెట్టే ప్రవృత్తి గలవాడు.

ఇకపోతే తనకు తానుగా చెడు చెయ్యని లుబ్ధావధాని, మంచి స్వభావంగల కరటక శాస్త్రి, తండ్రికి బుద్ధి చెప్పే పాత్రలో మీనాక్షి..,పాత్ర పోషణా నైపుణ్యం కన్యాశుల్కం సజీవంగా నిలబడడానికి దోహదం చేసింది.

చిన్నపిల్లలకి పెళ్ళిళ్ళు కూడా లేవు. కన్యాశుల్కం స్థానంలో వరకట్నం వచ్చింది. వేశ్యలకి చదువు, తెలివి, సంపద పోయి దౌర్భాగ్యమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయినా ఈనాటికీ ఈ నాటకం జనాదరణ పొందడానికి కారణం, ఈ నాటకాన్ని ఒక “సజీవసాహిత్య ప్రక్రియ” గా గురజాడ రూపొందించడమే. ఆయనలోని కళాప్రతిభ కూడా ఒక ముఖ్యకారణం. పాత్రల తీరుతెన్నులు,సంభాషణల్లోని నైపుణ్యం, నాటకాన్ని సజీవం చేసాయి.”గిరీశం” పాత్ర నాటకానికి పుష్టి కలిగించింది. హాస్యం అన్ని కాలాల్లో అందరూ ఆనందించేటట్టు పోషింపబడింది. ఈ రోగిష్టి సమాజం, మనసు పుచ్చిన మనుషులు ఉన్నంతవరకూ ఈ నాటకం నిలుస్తుంది. నిలిచి శస్త్ర చికిత్స చేస్తుంది కూడా. ఈ నాటకం ఆధునిక నాటకసాహిత్యానికి “విజ్ఞాన సర్వస్వం” వంటిది. ఈ నాటకాన్ని ఒక సాంఘిక అధిక్షేప నాటకమని గాని, సాంఘిక ఇతిహాస నాటకమని గాని అనవచ్చు.

సంభాషణలు భాష ఈ నాటకానికి జవజీవాలు. తెలుగు పలుకుబడులతో, పాత్రోచిత భాషతో, వ్యంగ్యంతో, హాస్యంతో సంభాషణల్ని నడిపించిన గురజాడ ప్రతిభ అసామాన్యం

సంఘంలోని కొన్ని లోపాల్ని ఎత్తిచూపడం కోసం గురజాడ హాస్యాన్ని ఆయుధంగా వాడాడు. ఉదాహరణకి, గిరీశం "లెక్చర్లు ఎంతసేపూ సిటీల్లోనే గాని పల్లెటూళ్ళలో ఎంతమాత్రం పనికిరావు" అంటాడు. అలాగే " నీ మాస్టరుకు నన్ను చూస్తే గిట్టదు. అందుచేత నిన్ను ఫెయిల్ చేసాడు గానీ.." అనడం గూడా. "పొగత్రాగని వాడు దున్నపోతై పుట్టున్", "మీ వల్ల నాకు వచ్చిందల్లా చుట్ట కాల్చడం ఒక్కటే!" అన్నప్పుడు సరదాగా నవ్వుకుంటాం. అలాగే, "సత్యం చ మే, ధర్మం చ మే" వంటి వేద మంత్రాలకు "చేగోడిం చ మే" లాంటి పేరడీలు హాస్యస్ఫోరకాలు.

మనవాళ్ళు వట్టి వెధవాయలోయ్", "డామిట్ కథ అడ్డం తిరిగింది" లాంటివి సాక్ష్యాలు.

తాంబూలం ఇచ్చేశాను, ఇహ తన్నుకు చావండి" అన్న వాక్యం నేటికీ ప్రజల్లో వినబడడమే గురజాడ సంభాషణల్ని నడిపిన చాతుర్యానికి నిదర్శనం.

మానవత్వాన్ని చాటి చెప్పి, మానవుడిని క్రియాపరునిగా ప్రేరేపించగల శక్తి గలది ఉత్తమ సాహిత్యమైతే, "కన్యాశుల్కం" ఉత్తమ సాహిత్యరూపం. ఉదాత్తమైన నాటకం. తెలుగు వాడు గర్వించదగ్గ నాటకం.


శ్రీ గురజాడ అప్పారావుగారి జయంతి సెప్టెంబర్ 21 వ తేదీ సందర్భంగా ఈ ప్రత్యేక వ్యాసం.

❖❖❖❖❖



# సంగీత నాదామృతం —- గమకం

డా. పద్మ మల్లెల,సిడ్నీ



గత సంచికలో తాళం ,కర్ణాటక సంగీతం లో దాని విశిష్టత, దానికి సంబంధించిన తాళ దశ ప్రాణాలను గురించిన వివరాలు తెలుసుకున్నాం కదా ఇక ఇప్పడు రాగానికి సంబంధించిన కొన్ని వివరాలను తెలుసుకుందాం. రాగానికి సంబంధించిన ప్రధానమైన విభజన గురించి ముందు సంచికలలో తెలుసుకున్నాం కదా ఇప్పడు రాగానికి సంబంధించిన గమకం అనే ప్రక్రియను గురించి తెలుసు కుందాం.

ముందుగా గమకం అంటే ఒక రాగ స్వభావాన్ని, అందాన్ని ఇను మడింప జేయటానికి ఆ రాగం లోని స్వరాలకు ఇచ్చే కదలికలను గమకంగా పేర్కొనవచ్చు. ఇదే 'స్వరస్య కంపో గమకః' అనే వాక్యంలో
చెప్పబడింది. అయితే ఈ ప్రక్రియ ఏదో ఒక కదలిక లా కాకుండా శ్రోతల హృదయాలకు ఆనందంకలిగించేదిగా ఉండాలి. మతంగుడు బృహద్దేశి అనే తన సంగీత లక్షణ గ్రంథంలో ' యోసౌ ధ్వని విశేషస్తు ,
స్వర వర్ణ విభూషితః, రంజకో జన చిత్తానాం' అని నిర్వచించారు. ఈ గమకానికి ముందు అలంకారమనే అంశం గ్రంథాలలో విశదీకరింప బడి ఉంది. ' స్వర సందర్భ వర్ణాలంకారో ప్రకాశతే' అని చెప్పబడింది.
ఇదే అలంకారాలన్నమాట. 2వ శతాబ్దికి చెందిన దత్తిలుడు 33 అలంకారాలను, 13 వ శతాబ్దికి చెందిన శార్గదేవుడు 63 రకాలయిన అలంకారాలు వర్ణించారని గ్రంథాలలో చెప్పబడింది. దత్తిలుడి కాలం నాటికి రాగాలు ఇంకా జాతి మూర్ఛనల స్థాయి లోనే ఉంది కానీ శార్గ దేవుని కాలానికి రాగాలు కొంత వరకూ స్థిరీకరింపబడ్డాయి. కనుక శార్గ దేవుడు అలంకార సాధనయొక్క విశిష్టతను వివరించి రాగానికి అవ సరమయిన పంచదశ అంటే 15 గమకాలను వివరించారు. అవే తరువాతకాలంలో వెంకటమఖి నుండి సుబ్బరామ దీక్షితుల వారి వరకూ అనుసరించి మనకి ప్రస్తుతం వాడబడుతున్న దశవిధ మరియూ పంచ దశ గమకాలు రూపొందించ బడ్డాయి.ముందుగా దశవిధ గమకాలకు సంబంధించిన శ్లోకం ఈ క్రింది విధంగా ఉంది.

" ఆరోహ మవరోహంచ ఢాలు స్ఫురిత కంపితః
ఆహత ప్రత్యాహతశ్చ త్రిపుచ్ఛాందోళ మూర్ఛనాః"

దీని ప్రకారం దశవిధ అంటే రాగాలలోని స్వరాలకు ఇవ్వదగ్గ పది రకాలయిన గమకాలు ఈ క్రింది విధంగా ఉంటాయి.

1 ) ఆరోహణ : అనగా స్వరాలు క్రింద నుంచి పైవరకూ క్రమంగా హెచ్చుతూ వెళ్ళటం అనమాట. ఉదాహరణ
' స రి గ మ ప ద ని'

1. అవరోహణ : స్వరాలు పై నుంచి క్రిందకు దిగుతూ రావటం. ఉదా:

'స ని ద ప మ గ రి'

1. ఢాలు గమకం లో స్వరాలు ఈ క్రింది విధంగా ఉంటాయి. ఒక రకంగా దాటు స్వర ప్రయోగాలుగా చెప్పకోవచ్చు.

‘సప సమ సగ సరి సస’

1. స్ఫురితం: ఈ గమకం జంట స్వర ప్రయోగంలో వర్తిస్తుంది. ఎలా అంటే జంట స్వరం లో రెండో స్వరం విసురుగా నొక్కి పాడటాన్నిస్ఫురితం గా పేర్కొంటారు.

1. కంపితము: అనగా ఒక స్వరాన్ని పైకి కిందికి కదల్చటాన్ని కంపిత గమకం అంటారు. దీన్ని సంగీత సంకేత శాస్త్రంలో (w) తోసూచిస్తారు.

1. ఆహతము: అనగా స్వరాలను ఆరోహణ క్రమంలో ‘సరి రిగ గమ

మప పద’ అనే వరుసలో పాడటం అన్నమాట.

1. ప్రత్యాహతము: అనగా స్వరాలను అవరోహణ క్రమంలో ‘సని నిద

దప పమ మగ’ అనే వరుస క్రమంలో పాడటం లేక వాయించటం అన్నమాట.

1. త్రిపుచ్ఛము: అనగా స్వరాలను 3 ఖండములుగా అంటే ‘ససస

రిరిరి గగగ మమమ’ వంటి గుఛ్ఛాలుగా అమర్చి పాడటం లేక వాయించటం.

1. ఆందోళము: అంటే స్వరాలను ‘ సరిస పాప, సరిసమామ వంటి ప్రయోగాలలో పాడటం లేక వాయించటం

1. మూర్ఛన: అనగా స్వరాలను ‘సరిగమపదని, రిగమపదనిస’ వంటి క్రమంలో పాడటం లేక వాయించటం అన్నమాట.

ఇవి కాక పంచదశ (15) గమకాలు ఈక్రింది విధంగా ఉన్నాయి:

1. తిరుపము లేక నొక్కు: ఇది పాటకి, వాయిద్యాలకు కూడా చాలా ముఖ్యమైన గమకం. ఈ గమకం ఒక స్వర అక్షరాన్ని కాన్ని సాహిత్య అక్షరాన్ని కాని శృతిలో నిలవటానికి నొక్కి పట్టి పాడటం అన్నమాట.

1. స్ఫురితము పైన వివరింపబడింది
2. వాలి, ఆందోళితము మరియు ప్లావితము 3 ఒకే విధమయిన గమకానికి ఇవ్వబడిన వేరే పేర్లు. ఇది పైన పేర్కొన్న దశవిధ గమకాలలోని కంపిత గమకం లాంటిదే అన్నమాట. వివిధమైన కంపిత గమకాలకు ఒక్కొక్క పేరు.
3. కంపితము: పైన వివరింపబడింది.
4. కురుళము, ఆహత మరియు త్రిభిన్నము 3 కూడా వీణానాద వాయిద్యానికి సంబంధించిన గమకాలు.
5. ఉల్లసితము లేక జారు: జారు అనే పదం సూచించినట్లే ఒక స్వరంనుంచి వేరొక స్వరానికి పైకి కాని కిందికి కాని జారుతున్నట్టు కదల్చటం అన్నమాట. ఇది తిరిగి 2 రకాలు

a) ఎగు జారు: క్రింది స్వరంనుంచి పై స్వరానికి వెళ్ళటం
b) దిగు జారు: పై స్వరంనుచి క్రింది స్వరానికి దిగడం

1. గుంఫితము: ఒక స్వరాన్ని అతి క్రింది స్థాయి నుండి చేరగలిగిన అతి తారస్థాయి వరకు క్రమంగా శబ్దాన్ని పెంచుతూ పాడటం అన్నమాట. ఇది మనకు డా. బాలమురళీ గారి గానాన్ని నిశితంగా పరిశీలిస్తే మనకు అర్ధమవుతుంది. ఆయన తన ‘లవంగి’ రాగం లోని ‘ఓంకారాకారిణి’ అనే కీర్తన లోని అనుపల్లవి ‘హుంకార మాత్ర’ అనే చోట చాలా చక్కగా చొప్పించారు.

1. నమితము: అంటే నియమిత శబ్దంతో పాడటం లేక వాయించటం అన్నమాట.

2. నోరు తెరవకుండా చక్కని నాదంతో పాడటాన్ని 'ముద్రితము' అంటారు.

3. లీనము: ఒక స్వరాన్ని ఇంకొక స్వరంతో లీనమయేట్లు పాడటం అన్నమాట. ఇది మనం M.S. సుబ్బులక్ష్మి గారి గానంలో బాగా గమనించ వచ్చు.

4. మిశ్రితము: అనగా 2, 3 స్వరాలను కలగలుపుగ పాడటం. ఇది లలిత సంగీతం, సినిమా సంగీతం మరియు హిందుస్తానీ సంగీతంలో గమనించ వచ్చు.

ఇక్కడ 11 గమకాలు పైన 2 చోట్ల రెండేసి చొప్పున మొత్తం 15 గమకాలనూ పంచదశ గమకాలు అని పేర్కొంటారు.

ఇక ఇప్పుడు అంతగా ఎవరికి తెలియని త్యాగరాజ కీర్తన శంకరాభరణ రాగంలోని మరియాదగాదురా అనే కీర్తన చూద్దాం. ముందుగా కీర్తన సాహిత్యం:

పల్లవి:
మరియాద గాదురా
అనుపల్లవి:
కరుణాకర వారిని వీరిని సరిజేసి జూచేది
॥మరియాద గాదుర॥
చరణం:
రాగము తాళము రక్తి భక్తి యోగము మరి అనురాగములేని
భాగవతులు ఉదరశమనులె గాని త్యాగరాజార్చిత తారక చరిత
॥మరియాద గాదుర॥

ఇక్కడ త్యాగరాజ స్వామి పల్లవి లో ఒక statement చేసారు అది అర్థం కావాలంటే ముందు అనుపల్లవి సాహిత్యం చూద్దాం. కరుణాకర వారిని వీరిని అంటే అందరిని కనుక ఇక్కడ చిన్న ప్రశ్న వేసుకుందాం వారిని వీరిని అంటే ఎవరిని అని. దీని సమాధానం చరణంలో ఉదరశమనులైన భాగవతులను సరియైన భక్తులను ఒకే లాగా చూడటం మరియాద గాదు అనే అర్థం తెలుస్తుంది. కనుక సంగీత జ్ఞానాన్ని కేవలం ఉదరపోషణకు మాత్రమే ఉపయోగించే వారిని, కరుణాకర! నిజమైన భక్తులను ఒకే లాగా చూడటం మరియాద కాదని త్యాగరాజ స్వామివారు ఒక రకమైన తర్జనితో రామయ్యను వేడుకోవటం ఈకృతిలో కనపడుతుంది. కనుక కోటి విద్యలు కూటి కొరకే అనే నానుడి ఉన్నప్పటికీ విద్యలలో పరమార్థాన్ని
అందరికీ తెలియ జెప్పిన త్యాగయ్య గారికి నమస్సులతో ఇప్పటికి ముగిస్తున్నాను.
పైన ఉదహరించిన కీర్తనలు సంగీత విద్వాన్ శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారి గళంలో ఈ లింకుల ద్వారా విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=VwlcCjvsScU

https://www.youtube.com/watch?v=8Y_TgGRDChg

❖❖❖❖❖





# కామేశ్వరి



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra times are finishing and Varjyam times are start to finish - Standard or Daylight Saving Time (AEST/NZDT) as applicable in Australia.

## సెప్టెంబర్ 2020

శ్రీ శార్వరి భాద్రపద శు చతుర్దశి నుండి అధిక ఆశ్వయుజ శు త్రయోదశి వరకు

శు – శుద్ధ; బ – బహుళ; వ – వర్జ్యం; పూ – పూర్వ; ఉ – ఉత్తర; రా - రాహు కాలం; పూర్తి అనగా తిధి/నక్షత్రం 00:00 నుండి మరుసటి రోజు 00:00 గంటల వరకు - 24 గంటల వ్యాప్తి. ఆస్ట్రేలియా లోని సిడ్నీ మెల్బోర్న్ కాల మానాలకు వర్తిస్తుంది.

పంచాంగ కర్తలు: నేతి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & కర్రా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఆది**<br>రా - 16:30 to 18:30 | **School Holidays**<br>Vic: 19 Sep - 04 Oct<br>NSW: 28 Sep - 11 Oct | **6**<br>బ చవితి 23:29<br>రేవతి 6:53<br>వర్జ్యం లేదు | **13**<br>బ దశమి 8:41<br>పునర్వసు 21:2<br>వ 8:59 - 10:35 | **20**<br>శు తదియ 10:10<br>చిత్ర 5:51<br>వ 10:53 - 12:19 | **27**<br>శు ఏకాదశి పూర్తి<br>శ్రవణం పూర్తి<br>వ 4: 9 - 5:51 |
| **సోమ**<br>రా - 7:30 to 9:30 | Festivals & Holidays<br>03 – Mahalaya Paksham<br>17 – Mahalaya Amavasya | **7**<br>బ పంచమి పూర్తి<br>అశ్విని 9:52<br>వ 5:22 - 7:10<br>వ 20:40 - 22:28 | **14**<br>బ ఏకాదశి 7:44<br>పుష్యమి 20:18<br>వ 4:47 - 6:20 | **21**<br>శు చవితి 6:53<br>స్వాతి 3:25<br>వ 8:31 - 9:59 | **28**<br>శు ఏకాదశి 0:14<br>శ్రవణం 1:19<br>వ 5:37 - 7:20 |
| **మంగళ**<br>రా - 15:00 to 16:30 | **1** భాద్రపద<br>శు చతుర్దశి 14:5<br>ధనిష్ఠ 21:4<br>వ 00:09 - 02:09 | **8**<br>బ పంచమి 2:6<br>భరణి 12:51<br>వర్జ్యం లేదు | **15**<br>బ ద్వాదశి 5:55<br>ఆశ్లేష 18:56<br>వ 8:22 - 9:53 | **22**<br>శు పంచమి 4:6<br>విశాఖ 1:18<br>అనురాధ 23:43<br>వ 5:2 - 6:32 | **29**<br>శు ద్వాదశి 1:23<br>ధనిష్ఠ 3:6<br>వ 10:59 - 12:44 |
| **బుధ**<br>రా - 12:00 to 13:30 | **2●**<br>శు పూర్ణిమ 15:16<br>శతభిషం 23: 5<br>వ 4:52 - 6:36 | **9**<br>బ షష్ఠి 4:28<br>కృత్తిక 15:46<br>వ 2:18 - 4: 6 | **16**<br>బ త్రయోదశి 3:26<br>మఖ 16:49<br>వ 5:53 - 7:20<br>వ 23:58 - 1:24 | **23**<br>శు షష్ఠి 1:52<br>జ్యేష్ఠ 22:53<br>వ 5: 8 - 6:40 | **30** అధిక<br>**ఆశ్వయుజ**<br>శు త్రయోదశి 3:0<br>శతభిషం 5:21<br>వ 12:24 - 14:9 |
| **లక్ష్మి**<br>రా - 13:30 to 15:00 | **3**<br>బ పాడ్యమి 16:55<br>పూర్వాభాద్ర పూర్తి<br>వ 6:5 - 7:50 | **10**<br>బ సప్తమి 6:25<br>రోహిణి 18:7<br>వ 9:20 - 11:5 | **17●**<br>బ చతుర్దశి 0:25<br>బ అమావాస్య 20:58<br>పుబ్బ 14:16<br>వ 20:40 - 22:5 | **24**<br>శు సప్తమి 0:18<br>శు అష్టమి 23:22<br>మూల 22:34<br>వ 21:0 - 22:34 | **Daylight Saving Time Starts from Sunday, 27 Apr 2020** |
| **శుక్ర**<br>రా - 10:30 to 12:00 | **4**<br>బ విదియ 18:46<br>పూర్వాభాద్ర 1:21<br>వ 11:58 - 13:45 | **11**<br>బ అష్టమి 7:58<br>మృగశిర 19:51<br>వ 0:7 - 1:50 | **18** అధిక<br>**ఆశ్వయుజ**<br>శు పాడ్యమి 17:19<br>ఉత్తర 11:34<br>వ 18:57 - 20:22<br>**శరత్ ఋతువు** | **25**<br>శు నవమి 23: 8<br>పూర్వాషాఢ 22:55<br>వ 8:18 - 9:56 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:14 17:36<br>8 6:05 17:41<br>15 5:55 17:45<br>22 5:45 17:50<br>29 5:35 17:55 |
| **శని**<br>రా - 09:00 to 10:30 | **5**<br>బ తదియ 21: 2<br>ఉత్తరాభాద్ర 3:55<br>వ 17:24 - 19:12 | **12**<br>బ నవమి 8:43<br>ఆరుద్ర 20:55<br>వ 4:37 - 6:18 | **19**<br>శు విదియ 13:43<br>హస్త 8:40<br>వ 15:44 - 17:8 | **26**<br>శు దశమి 23:20<br>ఉత్తరాషాఢ 23:55<br>వ 7:15 - 8:55 | **Melbourne**<br>Sun Rise Set<br>1 6:41 19:59<br>8 6:31 18:05<br>15 6:20 18:10<br>22 6:09 18:16<br>29 5:58 18:22 |

suklam baradharam vishnum sasi varnam chaturbhujam |
prasanna vadanam dhyayeth sarva vighnopa santhaye ||

# ఈ కథ పేరు కరోనా

కుమారి సిసిలిక రామరాజు, హైద్రాబాద్

సమయం రాత్రి పదిన్నర. నల్ల మబ్బులు ఆకాశాన్ని మింగేసాయా అన్నట్టుగా వుంది ఆ రోజు. కారు చీకట్లు కమ్ముకున్న సమయం ఆ కుటుంబానికి. అది 3040 వ సంవత్సరం. అయినా ఆ రోగానికి మందు కనుక్కోలేదు. తేజ తన కూతురి పరిస్థితిని చూసి చలించిపోయాడు. స్మృతి దీనంగా తన మంచం మీద పడుకొని, తేజ ని చూస్తూ వుంది.చెంగు చెంగున ఎగురుతూ, ఎన్నో ప్రశ్నలు అడిగే పిల్ల హఠాత్తుగా ఆలా మంచం మీద నిశ్శబదంగా పడుకోవడం అతని మనస్సు తట్టుకోలేకపోయింది. నిస్సహాయంగా కంట నీరు పెట్టుకుంది అతని భార్య.

ఏదో చీకటి శక్తీ కమ్ముకున్నట్టు గా అనిపించింది అతనికి. ఆ రోగాన్ని జయించడానికి ఏ మార్గము లేదా ? అని ప్రశ్నించుకున్నాడు. బయటకు ఏ రుగ్మత బాధ పెట్టక పోయినా, లోపల మనస్సును తినేస్తూ ఆశను చంపేస్తున్నట్టు కనిపిస్తోంది. తన రాకుమారిని ఆలా చూసే ముందే చని పోయి ఉంటే బాగుండు అని అనుకున్నాడు తేజ.

నీరసంగా, నిస్సయంగా, నిశ్శబ్దంగా, నిర్జీవంగా, నిరాశగా, ని అనే అక్షరం ఇంత బాధ పెడుతుందని తాను ఎన్నడూ భావించలేదు. ఒక్క క్షణం పాటు తన భార్య వంక చూసాడు తేజ. నేనున్నాను అని కళ్ళ తో వ్యక్తం చేసి, స్మృతి దగ్గరకు వెళ్లి పక్కనే కూర్చున్నాడు.

తన కూతురి వంక ప్రేమ తో చూసాడు, ఆమె బలవంతంగా ఓపిక లేకపోయినా నవ్వింది. తనకు ఇక యుద్ధం చేసే ధైర్యం లేనట్లు అనిపిస్తోంది ఆమెకు. ఆ రోగానికి లొంగి పోతున్న భావన ఆమెలోకి ప్రవేశించి అప్పటికే రెండు రోజులు అయ్యింది. ఓటమిని ఇక ఒప్పుకునే సమయం వచ్చేసినట్లు అనిపించసాగిందామెకి. తల మీద చెయ్యిపెట్టి నిమిరాడు తేజ .
"తల్లీ, నీకో వాస్తవంగా జరిగిన మహావీరుడి కథ చెప్తాను వింటావా?" అని అడిగాడు తేజ.
"ఆ వింటాను నాన్న" అంది స్మృతి, ఆసక్తిగా.

"అది 2020 వ సంవత్సరం. రాక్షసులు మనుషుల మీద తాండవిస్తున్న సమయం. ఎక్కడ చూసినా చీకటి శక్తులు ఆక్రమిస్తున్నాయి. ఈ భూమ్మీద చీకటి ఆక్రమించుకుంటున్న సమయం. అరాచకాలు, హత్యలు, దురాలోచనలు, బలంగా లోకాన్ని వశపరుచుకుంటున్న వేళ అది.

ఒక్క జంతువుని కూడా వదలకుండా తినేస్తున్నారు మనుషులు. ప్రకృతిని రాక్షసులలా ధ్వంసం చేయసాగారు. కొట్టుకోవడాలు, చెడు ప్రకంపనాలు వ్యాప్తి అవుతున్నాయి భూమి అంతటా. నిస్సహాయత, నిరాశ ఇంత భయంకరంగా ఉంటాయా అని అనిపించింది అందరికి. ఎవరి పనులలో వాళ్ళు ఉండగా, ఇతరుల గురించి ఆలోచించక, ఐకమత్యం అనే పదాన్ని వెలి వేసేసారు.
యుద్ధం చేసే ధైర్యం ఎవరికి సరిపోవట్లేదు. ఓటమి తాలూకు ఆలోచనలతో నిండి పోయారంతా." అని ఆపాడు తేజ.

స్మృతి నాన్న ని ఆసక్తిగా వింటోంది. ఆ తరవాత ఏం జరిగిందో తెలుసుకోవాలనే ఆతృత ఆమెలో...

కళ్ళు రెండూ ఇంత పెద్దవి చేసి అడిగింది వాళ్ళ నాన్నని. "ఆ, అప్పడు ఏమయ్యింది నాన్న ? చెప్పుఉఉఉఉఉఉఉ " తేజ మనస్సే కుదుట పడింది. ఒక్క క్షణానికి ఇద్దరు తన రుగ్మత గురించి మర్చిపోయి, మంత్ర ముగ్ధులై వింటున్నారు ఆ గాథని.

తన గొంతును మారుస్తూ తేజ చెప్పసాగాడు ఆ కథ లో లీనమవుతూ. "అప్పడు జరిగింది ఓ మహాద్భుతం. ఎవ్వరూ వెళ్ళడానికి ధైర్యం చెయ్యని గ్రహానికి అతడొచ్చాడు. ఆకాశం లో మెరుపులు మెరిసాయి. భూమి ఆనందంతో త్రుళ్ళిపడింది . ఢిల్లీ అనే ప్రదేశంలో భూకంపం కూడా వచ్చింది. తుఫానులు, సునామీలు అమ్మో, ప్రకృతి తాండవం చేసింది. గురువుల ఆశీర్వాదంతో వచ్చాడు అతడు భూమ్మీద కి. మనందరినీ రక్షించడానికి. మనందరిలో మానవత్వాన్ని నిద్దర లేపడానికి, మనందరినీ బతికించడానికి. అతడు అడుగు పెడుతూనే ప్రకృతి స్వాగత గేయం పాడింది. దీనమయిన ఆ ప్రకృతి పరిస్థితిని, మనుషుల దౌర్భాగ్యాన్ని చూసి అతని మనస్సు కదిలి పోయింది. కంట నీరు పెట్టుకున్నాడతడు. ఆ పరిస్థితి నుండి మనల్ని బయటకు తేగలిగేది శక్తి వంతుడైన అతడు మాత్రమే".

స్మృతి కి అతడి గురించి చెప్తుండగా కొండంత ధైర్యం వచ్చింది. "ఎవరు నాన్న ఆ మహానుభావుడు ? ", అని ఆత్రుత గా అడిగింది వాళ్ళ నాన్నని.

వెంటనే సమాధానం చెప్పలేదు తేజ. కథను మాత్రం కొనసాగించాడు.

"అతడి ఆగమనంతో ఎందుకో, ప్రజల గుండెలలో కొన్ని విషయాల్లో ఓ భయం మొదలైన మాట వాస్తవం. అయితే దాని వలన వారు ప్రకృతిని మరింత బాగా చూసుకోసాగారు. వీలైనంత సమయం ఇంట్లో గడుపుతూ, కాలుష్యాన్ని తగ్గించ సాగారు. ప్రకృతి తలుచుకుంటే ఏం చేయగలదో అర్థం అయింది అందరికీ... అతడి ఉనికి తీసుకువచ్చిన మరో మార్పు అది. చెట్లు పెరిగాయి. ఆనందమయమైన భావ తరంగాలు అంతటా నిండసాగాయి. అత్యాచారాలు తగ్గాయి. మంచితనం తాలూకు ప్రకంపనలు వ్యాపించాయి. చీకటి బదులుగా ప్రపంచాన్ని వెలుగు కమ్ముకో సాగింది. అంతటా ఆశా దీపాలు అంకురించాయి. ప్రేమ తరంగితమై అందరిలోనూ అంతర్లీన సమైక్యతను తీసుకు వస్తోంది. ఐకమత్యం అనే ఒక అందమయిన భావన పరిచయం అయ్యింది. ఎవరికి నచ్చిన పని వారు చేయసాగారు. నచ్చిన పనే చేస్తుండడంతో, అందరూ సంతోషాన్ని వెదజల్లసాగారు.
అయితే, అతడిని మాత్రం బాగా తిట్టుకున్నారు. వారికి అతడు మంచి చేసాడని ఎందుకో గుర్తించలేక పోయారు.

వెలుగు లో ఉంటే ఇంత ఆనందంగా ఉంటుందో అతడి వల్ల అందరికీ అవగతమైంది. ప్రేమ తత్వాన్ని నేర్పించాడు అతడు. ఎవరు ఏమన్నా, ఎలా అనుకున్నా, అతడు వచ్చాడు, జీవితాలని బాగు చేసాడు, అంతలోనే తిరిగి వెళ్ళిపోయాడు.
ఏ గుర్తింపునూ పొందకుండా. అతడు ఒక యోధుడు."

ఆ ఇంట్లో చీకటి ఒక్కసారిగా మటుమాయం అయినట్లు అనిపించింది ఆ క్షణంలో.

"అతడే కొరోనా, ఒక మహమ్మారి" అన్నాడు తేజ.

స్మృతి తన కళ్ళని పెద్దవి చేసి తండ్రిని చూస్తూండి పోయింది కొద్ది క్షణాలు.
"మహమ్మారా ? అమ్మో ఒక శక్తిని కొట్టడానికి మరో శక్తా ? " అంది తేరుకోగానే...

తన కూతురి గుండెల మీద చెయ్యి పెట్టి, "నాన్నలూ, ఇదిగో ఇక్కడ, ఇక్కడ సంతోషం, వెలుగు, ధైర్యం ఉంటే ఏ చీకటి శక్తీ మనల్ని ఏమి చెయ్యలేదు. గురువులు ఎప్పుడు మనతోనే వున్నారు. చీకటి మనలోనే వుంది, యోధులూ మనలోనే వున్నారు. అలాంటప్పుడు దేనికి భయం? పోరాడాలి, ఒక యోధుడిలా పోరాడాలి... పోరాడదామా మరి ?" అని అడిగాడు తేజ.

తన గుండెలలో ఎంతో శక్తి వచ్చేసింది. "నాతో యుద్ధం చెయ్యడానికి వచ్చి నువ్వు చాల తప్పు చేశావే" అనుకుంది స్మృతి మనసులో.
మూడు రోజులు గడిచాయి, డాక్టర్ సిన్హా ఫోన్ లో చెప్పారు, "మీ కూతురికి పూర్తిగా నయం అయిపోయింది. ఇదో మెడికల్ మిరకిల్" అని.

తేజ తన కూతురు ఇంటి ముందు వాళ్లమ్మ ను పరుగులు పెట్టిస్తూ తిట్లు తింటున్న దృశ్యాన్ని తిలకిస్తూ, తనలో తానే నవ్వుకున్నాడు తేజ.
ఇంకో ప్రాణం కాపాడిన ఆ యోధుడికి మానసికంగా కృతజ్ఞతలు చెప్పకున్నాడు...

❖❖❖❖❖



SRI LAKSHMI SUPERMARKET
SLS
WEEKEND DEALS
Friday
Saturday &
Sunday Only
FRUIT & VEG
SPICES & LENTILS
FROZEN FOODS
UTENSILS
SNACK
FLAVOURS
RICE
Visit our store for
Weekly specials
WIDE RANGE OF GROCERIES,
INDIAN, SRILANKAN, NEPALESE,
PAKISTAN & BANGLADESH
86 Station Street,
Wentworthville NSW 2145

# 'ఉపాయం లేని వాళ్ళని ఊర్నుంచి తరిమేయాలి'

శ్రీమతి పెయ్యేటి శ్రీదేవి, హైద్రాబాద్

**సామెతకథ**

కామేశ్వరి ఉదయమే లేచి ఆరుగంటలకల్లా స్నానం, పూజ చేసి, వంటతో పాటు పులిహోర చేసి దేవుడికి నైవేద్యం పెట్టింది. ఆరోజు కూతురు శ్రావ్య, అల్లుడు ప్రకాశ్, మనవడు, మనవరాలు రాత్రి ఫ్లైట్ లో బొంబాయి వెళ్తున్నారు. అక్కణ్నించి మారి, అమెరికా వెడుతున్నారు. ఫ్లైట్ లో వాళ్ళు పెట్టే ఫుడ్ బాగుండదని కామేశ్వరి పులిహోర, పూరీలు చేసింది. పులిహోర చూపులకి బాగానే వుంది గాని, మరీ ఆవాలు ఎక్కువగా ఉన్నాయనిపించింది. తినిచూస్తే ఆవాలు పంటికింద పడి చేదుగా ఉన్నట్టనిపించింది. అసలే కామేశ్వరి ఏ వంట చేసినా రుచిగానే చేస్తుంది. ఏ మాత్రం తేడా వచ్చినా చాలా బాధ పడుతుంది. అందులో తను చేసిన పులిహోర అంటే అమ్మాయికి, పిల్లలకి చాలా ఇష్టం. 'అమ్మా! నువ్వు చేసే పులిహోర రుచి మరి ఎవరు చేసినా రాదమ్మా.' అంటూ అడిగి మరీ చేయించుకుంటుంది కూతురు శ్రావ్య. ఇంక మనవడు, మనవరాలుకైతే తను చేసే దోశలు, ఇడ్లీలు, పులిహోర అంటే మరీమరీ ఇష్టం. అందుకే ఏ మాత్రం ఓపిక లేకపోయినా వాళ్ళకోసం వాళ్ళడిగినవన్నీ చేసిపెడుతుంది.

ఎప్పుడూ ఎంతో రుచిగా చేసే పులిహోరలో ఆవాలు ఎక్కువయాయని అల్లుడు ప్రకాశ్ ఎక్కడ వంకలు పెడతాడో అని తెగ బాధ పడిపోతుంది. అదివరకు పులిహోరలో కరివేపాకు రెబ్బలు, చింతపండు తీగలు ఏరుకుంటూ, ఏరుకుంటూ తినేటప్పటికి గంట సేపైందని వేళాకోళం చేసాడు. ఆవాలు ఏరడం కూడా కష్టమే. ఒకసారి ఉప్మాలో శనగపప్పు ఎక్కువైందంటే భర్త రఘురాంకి ఉప్మాలో శనగపప్పు బద్దలన్నీ ఏరిపెట్టింది.

ఇప్పుడు కరివేపాకు రెబ్బలు, చింతపండు తీగలు లేకుండా చేసినా హడావిడిలోఆవాలు ఎక్కువయ్యాయి. ఇప్పుడెలా పులిహోరలో అన్ని ఆవాలు ఏరడం? ఏం చేయాలో అర్థం గాక....గమ్మున ఊర్మిళ గుర్తుకొచ్చింది. ఊర్మిళ ఎన్ని సమస్యలొచ్చినా ఏదో ఉపాయం ఆలోచించి చిటికెలో పరిష్కరిస్తుంది.

ఊర్మిళ, కామేశ్వరి పక్కపక్క ఇళ్ళలో వుండేవారు. చాలా స్నేహంగా ఉండేవారు. తరవాత ఊర్మిళ దగ్గర్లోనే వేరే ఇల్లు కొనుక్కుని వెళిపోయింది. ఐనా అప్పుడప్పుడు వస్తూనే వుంటుంది. గమ్మున ఏ క్లిష్ట సమస్య వచ్చినా ఊర్మిళనే పిలుస్తుంది కామేశ్వరి. కామేశ్వరి కన్నా ఊర్మిళ చాలా చిన్నది. అందుకని కామేశ్వరిని ఊర్మిళ 'పిన్ని' అనే పిలుస్తుంది.

ఒకసారి కార్తీకమాసం పిక్నిక్ ప్రోగ్రాం కని అన్నం, కూరలు వండింది. ఊర్మిళని కూడా రమ్మంటే వంట్లో బాగుండక రాలేనంది. ఆవేళ వండిన అన్నం కొంచెం పలుకుంది. ఏం చెయ్యమంటావని ఊర్మిళని అడిగితే అన్నం గిన్నెల్లో పెద్ద కుక్కర్లో పెట్టి మూడు విజిల్స్ వచ్చేదాకా ఉంచమంది. అంతే, అన్నం సరిగ్గా పదునుగా అయింది. ఒకసారి కామేశ్వరి భర్త రఘురాం ఆఫీసునించి వస్తూ వడదెబ్బ తగిలి పడిపోయారు. అప్పుడు ఊర్మిళ, మొహం సోడానీళ్ళతో కడగమంది. నిమ్మకాయ మజ్జిగ తాగించింది. రాత్రి మజ్జిగన్నం పెట్టమంది. అంతే, దెబ్బకి వడదెబ్బ తగ్గిపోయింది. ఇంకా చాలా సలహాలిచ్చింది. శీతాకాలంలో ఇడ్లీపిండి పులవక పోయినా, పెరుగు తోడుకోకపోయినా కరెంటు కుక్కర్ ఆన్ చెయ్యకుండా, అందులో వేడినీళ్ళు పోసి పెడితే ఇడ్లీపిండి పులుస్తుంది, పెరుగు తోడుకుంటుంది. ఇడ్లీలు మెత్తగా రావాలంటే కొంచెం అటుకులు వేసి రుబ్బాలి అని చెప్పింది .

ఒకసారి నెయ్యి పేకెట్టు కరిగించి డబ్బాలో పోయడానికని గేస్ స్టౌ వెలిగించి, గిన్నె అడుగున నీళ్ళు పోసి, నెయ్యి పేకెట్టు అందులో వేసింది. ఈలోగా ఊర్మిళ వస్తే కబుర్లలో పడి మర్చిపోయింది. లోపల్నించి బాగా వెలుగొస్తుంటే, ఏమిటా అని చూస్తే, నెయ్యి పేకెట్లోని నెయ్యంతా ఇగిరిపోయి పెద్దమంట వచ్చేస్తోంది. కిటికీలో ఉన్న ప్లాస్టిక్ వాటర్ జగ్ కాలిపోయింది. ఏం చేయాలో తోచలేదు. గమ్మున ఊర్మిళ వచ్చి పట్టకారుతో మండుతున్న గిన్నె సింకులో పడేసింది. నీళ్ళు చల్లబోతుంటే, 'నీళ్ళు చల్లితే మంట ఇంకా ఎక్కువవుతుంది. నీళ్ళు చల్లవద్దు.' అని వారించింది. క్రమేపి మంట తగ్గిపోయింది. ఫుల్ గా ఫేన్ వేసి, ఎగ్జాస్ట్ ఫేన్ వేసింది. తలుపులు తీసి వుంచింది. కాస్తలో ప్రమాదం తప్పింది. కాని, తెల్లగా ఉన్న గోడలన్నీ మసిబారిపోయాయి. ఆ సమయానికి ఊర్మిళ లేకపోతే తనపని ఏమయ్యేదో తల్చుకుంటే ఇప్పటికీ ఒళ్ళు జలదరిస్తుంది. ఆ సమయానికి ఆలోచన కూడా తట్టదు. తనయితే గమ్మున నీళ్ళు పోసేసేదే.

అప్పుడప్పుడు, 'నీకిన్ని ఆలోచనలు ఎక్కడ్నించి వచ్చాయే?' అంటుంది కామేశ్వరి ఊర్మిళని.

'ఏమిటో పిన్నీ! ఉపాయం లేని వాళ్ళని ఊర్నించి తరిమేయాలని మా బామ్మ చెబుతూ వుండేది. ఆవిడ పొట్ట కోస్తే అన్నీ ఉపాయాలే. నేనంటే మహా గారాబం. ఆవిడ తనదగ్గర కూచోబెట్టుకుని బోలెడన్ని కథలు, కబుర్లు, సామెతలు చెబుతూండేది. నన్నందరూ మా బామ్మ తెలివితేటలే వచ్చాయంటారు.' అంది.

ఒకసారి కామేశ్వరి కూతురు శ్రావ్య స్కూల్లో చదువుతుండగా మధ్యాహ్నం లంచ్ కి ఇంటికి వచ్చింది. స్కూల్ దగ్గరే అవడంతో ఇంటికొచ్చి భోంచేసి వెళ్ళేది. శ్రావ్య అన్నం తిన్నాక గొంతులో ఏదో ఇరుక్కుందని చాలా బాధ పడింది. తీరా చూస్తే అంగుట్లో పెద్ద జీలకర్ర ముల్లు గుచ్చుకుంది. డాక్టరు దగ్గరకెడదామంటే ఎటూగాని టైము. ఇ.ఎన్.టి. స్పెషలిస్ట్ దగ్గిరకి తీసికెళ్ళాలి. సాయంత్రం అయిదు తరవాత గాని డాక్టర్లు రారు. కామేశ్వరికి కంట్లో కన్నీరు వచ్చి తనని తను తిట్టుకుంది. జీలకర్ర వేసేటప్పుడు చూసి వెయ్యాల్సింది. కూతురు బాధ చూస్తే తనకీ ఏడుపొస్తోంది. ఈలోగా దేవతలా ఊర్మిళ వచ్చింది. 'ఏమిటి పిన్నీ, ఆందోళనగా ఉన్నావు?' అంది. జరిగిన విషయం చెప్పి, 'ఇప్పుడెలా? డాక్టర్లు కూడా ఎవరూ ఈ టైములో వుండరే?' అంది.

ఊర్మిళ శ్రావ్య నోరు తెరవమని చూసింది. జీలకర్ర ముల్లు బాగా పొడవుగా అంగిట్లో గుచ్చుకునుంది. స్టీలు టంగ్ క్లీనర్ తెమ్మంది. 'అయ్యో! ఇంట్లో ప్లాస్టిక్ వే వాడతాం. స్టీలుది లేదంది. 'ఇదిగో అమ్మా! మొన్న ఊర్నించి తాతగారు వచ్చి వెళ్ళారు కదా? ఆయన స్టీలు టంగ్ క్లీనరే వాడతారు. మర్చిపోయి వెళ్ళారు. ఇదిగో.' అంటూ తెచ్చిచ్చాడు శ్రావ్య తమ్ముడు, ఏడేళ్ళ రవి. అప్పుడు శ్రావ్యని నోరు బాగా తెరవమని, ఆ స్టీలు టంగ్ క్లీనరు, కొబ్బరిపుల్లమొదలు లావు పాటిది విరిచి, ఆ టంగ్ క్లీనరు, కొబ్బరిపుల్ల రెండూ పట్టుకుని మెల్లగా, జాగర్తగా ఆ జీలకర్ర ముల్లు తీసేసింది.

'అమ్మ! ఎంత బాగా తీసావే ఊర్మిళా! ఈపాటి ఆలోచన నాకు లేకపోయింది. ఇదే డాక్టరు దగ్గరకెళితే వేలు వేలు గుంజేవాడు.' అంటూ చీర పెట్టబోతే తీసుకోలేదు ఊర్మిళ. అప్పట్నించి ఉపాయాల ఊర్మిళ అంటారు అంతా.

అదంతా గుర్తొచ్చింది కామేశ్వరికి. అప్పుడు గొంతులో జీలకర్ర ముల్లు దిగిన తన కూతురు శ్రావ్య, భర్త, పిల్లలు అమెరికా వెడుతూంటే, వాళ్ళకి ప్రయాణానికని చేసిన పులిహోరలో ఆవాలు ఎక్కువైతే, ఎంత ఉపాయాల ఊర్మిళైనా ఏం చెప్పగలదు? పారేయమని మళ్ళీ చేయమంటుంది. అంతకన్న ఏమంటుంది? అంత చిన్నగా వుండే ఆవాలు ఎలా ఏరటం? అనుకుంటూ ఊర్మిళకి ఫోను చేసింది. 'పాహిమాం, పాహిమాం. నువ్వే ఏదో ఉపాయం చెప్పి పుణ్యం కట్టుకోవే ఊర్మిళా.' అంది.

'ఇందులో అంత కంగారు పడాల్సిన పనేముంది? పులిహోర జల్లించు పిన్నీ.' అంది.

'చాల్లే ఊరుకో. వేళాకోళానికన్నా వేళాపాళా వుండాలి. ఎంత ఉపాయం తెల్సుంటే మటుకు పులిహోర జల్లించడమేమిటే ఊర్మిళా? నేనంత పిచ్చిదాన్లా కనిపిస్తున్నానా? తెలిసుంటే చెప్పు. లేకపోతే లేదు.'

'లేదు పిన్నీ. నిజమే చెబుతున్నాను. ఒకసారి నాకూ ఇలాగే అయింది. పులిహోరలో ఆవాలెక్కువయితే ఎవరు మాత్రం తినగలరు చెప్పు? అందుకే కూరల వాడేసే పెద్ద చిల్లుల గిన్నెలో ఆ పులిహోర రెండు తడవలుగా వేసి జల్లించాను. అంతే. ఎక్కువైన ఆవాలన్నీ కిందకి దిగిపోయి పులిహోర చక్కగా పైనే వుంది. అందరూ పులిహోర చాలా బాగా చేసావంటూ ఒకటే మెచ్చుకున్నారు.'

ఫోన్లోనే ఊర్మిళని పొగడ్తలతో ముంచేసి, ఊర్మిళ చెప్పినట్టే పెద్ద చిల్లులున్న పళ్ళెంలో పులిహోరంతా జల్లించింది. ఆవాలన్నీ కిందకి దిగిపోయాయి. ఆ పులిహోర ప్రయాణానికని అందరికీ తలో బాక్సులోను పెట్టి ఇచ్చింది.

కూతురు, అల్లుడు, పిల్లలకి భోజనం పెట్టి, అప్పడాలు వేయిద్దామని స్టౌ మీద మూకుట్లో నూనె పోసి, హైలో పెట్టి మర్చిపోయింది. నూనెలో బాగా కాగి మాడిపోయి, పెద్దమంటలు వస్తుంటే గమ్మున కూతురు శ్రావ్య 'నీళ్ళు పొయ్యకు.' అంటూ మెల్లగా పట్టకారుతో నూనె మూకుడు పట్టుకుని దొడ్లో పడేసింది. కాసేపు మండి మండి ఎలాగో తగ్గింది.

'చూసుకో అమ్మా! అంత అజాగ్రత్త అయితే ఎలాగా? సమయానికి నేనుండబట్టి సరిపోయింది. నేను అమెరికా వెళ్ళాక ఏం చేసుండేదానివి? ఊర్మిళ ఇంటికి ఫోను చేసి ఏం చెయ్యాలో తెలుసుకునే సమయం కూడా లేదు కదా? ఒకసారి ఊర్మిళాంటీయే తనకి ఇలా జరిగితే ఏం చెయ్యాలో చెప్పింది. కొన్ని ప్రమాదాలు ఎలా ఎదుర్కోవాలో ఎవ్వరికీ తెలియదు. ఏం చెయ్యాలన్న ఆలోచనా వుండదు. ఎటువంటి ప్రమాద స్థితిలో నైనా నిదానంగా ఆలోచించి నిర్ణయం తీసుకునే నైపుణ్యం ఒక్క ఊర్మిళాంటీకే తెలుసు. జాగ్రత్త అమ్మా.' 'అత్తయ్యగారూ, జాగ్రత్త. మీరేం పన్లు చెయ్యకండి. వంటమనిషిని పెట్టుకోండి.' 'అమ్మమ్మా, జాగ్రత్త.' అంటూ అందరూ కార్లో ఎయిర్ పోర్ట్ కి బయలుదేరారు. అందరికీ సెండాఫిచ్చి రఘురాం, కామేశ్వరి ఇంటికి చేరుకునేసరికి, నెల్లాళ్ళు కూతురు, అల్లుడు, పిల్లలు వున్నసందడంతా మాయమయి పోయింది. నీరసంగా నిద్రలోకి జారుకుంది కామేశ్వరి.

అమెరికా చేరుకున్నాక కూతురు శ్రావ్య ఫోను చేసింది. ప్రయాణం బాగా జరిగిందని, 'విమానంలో ఎక్కడా ఫుడ్ బాగా లేదు. నువ్విచ్చిన పులిహోర, పూరీలు అందరం ఎంతో ఇష్టంగా తిన్నాం. పులిహోర చాలా బాగుంది.' అంటూ మళ్ళీ జాగ్రత్తలు చెప్పి ఫోను పెట్టేసింది శ్రావ్య.

కామేశ్వరి వెంటనే 'ఓ ఉపాయాల ఊర్మిళా! పులిహోరలో ఆవాలెక్కువయాయని పెద్ద చిల్లుల పళ్ళెంలో వేసి జల్లించమని చెప్పిన నీ అమోఘమైన ఉపాయానికి,నీ సమయస్ఫూర్తికీ, నీ తెలివితేటలకూ ,నీకు వేలవేల ధన్యవాదాలు.' అంటూ మళ్ళీ పొగడ్తలతో ముంచెత్తుతూ ఎంతో ఆనందంగా ఊర్మిళకి ఫోను చేసి చెప్పింది కామేశ్వరి.

'ఉపాయం లేని వాళ్ళని ఊరునించి తరిమేయాలని' సామెత అందుకే వచ్చిందేమో! అమ్మో!కొంపదీసి తననెవరూ ఊర్నించి తరిమేయరు కదా?' అనుకుంటూ నవ్వుకుంది కామేశ్వరి.

❖❖❖❖❖

# వీరసైనిక శతకం

శ్రీ మల్లికేశ్వరరావు కొంచాడ, మెల్బోర్న్



హిమనగంబుపైన నెంచగ రుద్రునిఁ
వాయు సేననుండ పవనసుతునిఁ
బోలు, జలము లందు పుండరీ కాక్షుడా
వీర సైనికునిది విజయ పథము !

త్యాగ నిరతి జూపు తనయులై వెలుగొంది
భరత మాత హితము భవిత కోరి
శౌర్యమంజనముగ చరితనే లిఖియించు
వీర సైనికునిది విజయపథము !

రేయి పవలు నిలిచి రిపుచయంబును గూల్చ
నలుపు లేక కునుకు తలపు లేక
జన్మభూమిఁ గాచ సర్వంబునర్పించు
వీర సైనికునిది విజయపథము !

కుట్ర పన్ని రిపువు కుటిల బుద్ధితోడ
రేఖ దాటి రాగ రేయి నందు
సూక్ష్మబుద్ధి తోడ చురకత్తిగన్ మారు
వీర సైనికునిది విజయపథము !

కండబలముతోడ గుండెలదరగొట్టి
శత్రుసేన దునిమి శాశ్వతముగ
శాంతిపరిఢవిల్లు చరితనే లిఖియించు
వీర సైనికునిది విజయపథము !

హద్దుమీరువారిఁ హతమార్చ శత్రువుల్
ప్రాణభయముదోడ పరుగులెత్తు
శాంతికొరకు బలము శౌర్యంబుఁ జూపెడు
వీర సైనికునిది విజయపథము!

❖❖❖❖❖



# వాహిని ఈ మాసపు ప్రశ్నావళి

**'వాహిని'** మాసపత్రికలో ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినవారిలో స్థానికంగా సిడ్నీ **వారికి Just Cakes** వారిచే **$25** విలువ గల **Gift Voucher** కానుకగా అందించబడుతుంది. సమాధానాలు Vahini@sydneytelugu.org e-mail కు సెప్టెంబర్ 30 వ తేదీలోగా పంపగలరు.

## 'తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావం ఎపుడు జరిగింది?'





**గత మాసపు ప్రశ్నకు సమాధానం:** 'కూనలమ్మ పదాలు రచించిన కవి పేరు?

జవాబు: శ్రీ ఆరుద్ర గారు.

శ్రీమతి షామీర్ జానకీ దేవి, హైద్రాబాద్

❖❖❖❖❖



# వాహిని పాఠకుల స్పందన

అంతర్జాలంలో తెలుగు భాష ప్రవాహమై వెలుగొందడం చాలా బావుంది... వాహిని కృషి కడు ప్రశంసనీయం. ఈ కరోనా సమయంలో ఎంతో మంది తమలో ఉన్న ప్రతిభను బయటకు తీస్తూ నిరూపించుకుంటున్నారు... అందులో వాహిని వెలుగొందడం ముదావహం... ఎడిటర్ గారి కృషి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది...

నేను నాది అన్న అహంకారం, మమకారం, ఈ రెండూ మోక్ష మార్గంలో ప్రతిబంధకాలంటూ శ్రీ పెయ్యేటి రంగారావు గారు వారి భగవద్గీతలో చక్కగా వివరించారు... గణపతికి ప్రీతికరమైన దూర్వ మహాత్మ్యంలో పరమేశ్వరుని కళ్యాణానికి వినాయకుడు వచ్చారని వ్రాసారు... కథ క్రొత్తగా బాగుంది... గణపతిపై విశ్లేషణ బాగుంది... శ్రీ పెయ్యేటి రంగారావు గారి 'పిల్లికి చెలగాటం' బాగుంది... పేదవాళ్ళ బ్రతుకులు ఎవరూ మార్చలేరేమో...

'కవిత్వమంటే' అంటూ డా. మూర్తిగారు కవిత్వం గురించి బాగా చెప్పారు... కవిత్వానికి నియమాలు లేవు... అదీ భావ వ్యక్తీకరణ మాత్రమే... నిజమే సార్... మీతో ఏకీభవిస్తాను...

'ఓ జ్యోతి కథ' ను శ్రీమతి పెయ్యేటి శ్రీదేవిగారు విషాదాంతం కాకుండా మంచి ముగింపు ఇస్తే బాగుండేది... ఎన్నో మంచి పనులు చేసిన జ్యోతిని బ్రతికిస్తే ఎందరికో స్ఫూర్తిదాయకంగా ఉండేది...

విజయగారు 'ఎంకి నాయుడు బావ గురించి బాగా వ్రాసారు... వందేళ్ళయినా ఆ పాటలు మన మదిలో చిరస్థాయిగా నిలచి ఉన్నాయి...

డి. కామేశ్వరిగారి 'మహిమ' సీరియల్ బాగుంది... క్రొత్త బాగం ఎప్పుడొస్తుందాని ఎదురుచూసేలా చేస్తున్నది...

అయోధ్యలో నిర్మాణం కాబోయే 'రామ మందిరం' నమూనా బాగుంది...

'పాట నేర్చుకుందాం' అంటూ ప్రచురించిన పాట మంచిగా, సందర్భోచితంగా ఉంది...

వంగూరి చిట్టెన్ రాజుగారి 'అమెరికార్తీకుల భోజనాలు' బాగున్నాయి... 'పురోగముంచడం' ఇంకా బాగుంది...

శ్రీ పెయ్యేటి నాగేంద్ర కుమార్ గారి 'పావురాల అతిథి సత్కారం' బాగుంది... ఇలాంటి కథలు చిన్నప్పుడు చదివేవాళ్ళము...

ఆధునిక రచయిత్రుల పరిచయాలు బాగున్నాయి... వినాయకుడి ముఖ చిత్రంతో ఆగస్ట్ నెల వాహిని సర్వాంగ సుందరంగా ఉంది...

--- శ్రీమతి షామీరు జానకీ దేవి, హైద్రాబాద్

❖❖❖❖❖

# మహోన్నత గాయని లతామంగేష్కర్

శ్రీమతి విజయ గొల్లపూడి,సిడ్నీ



**లతా మంగేష్కర్** ప్రఖ్యాతిగాంచిన హిందీ సినిమారంగ నేపథ్యగాయని, నటిగా కొన్ని సినిమాలలో వేసారు. 1942లో చిత్రసీమలో అడుగిడారు. దాదాపు 980 సినిమాలకు గాను మెలోడీ పాటలు పాడారు. 20 భాషలలో 50 వేలకు పైగా పాటలు పాడి అలరించారు శ్రోతలను భారతదేశమంతా. లతాకు భారత ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇచ్చి సత్కరించింది. తెలుగు లో 'సంతానం; చిత్రానికి గాను లతా మంగేష్కర్ పాడిన పాట 'నిదురపోరా తమ్ముడా' సంగీతదర్శకుల విలక్షణ ప్రయోగం తెలుగువారిని ఆకట్టుకుంది. ఆఖరి పోరాటం చిత్రంలో చిలక పలుకుల్లా లత పాడిన గీతం తెల్లచీరకు తకధిమి కూడా అతి మధురం. లత గాయనిగా 1947లో మొదట మజ్ బూర్ చిత్రంలో పాట పాడారు. ఐతే నాచు య గడే, ఖేలు సారీ మనీ హౌస్ *భారీ* అనే పాటను మరాఠీ సినిమా కిటీ హాసల్ (1942) కోసం పాడారు లత. ఈ పాట ఆమె మొదటి పాట. సదాశివరావ్ నవరేకర్ ఈ పాటకు స్వరాలు అందించారు. కానీ ఈ సినిమా విడుదల కాలేదు. నవయుగ చిత్రపత్ బ్యానర్ లో తీసిన మరాఠీ సినిమా పహలీ మంగళా-గౌర్ (1942) సినిమాలో ఒక పాత్ర పోషించారు. దాదా చందేకర్ స్వరపరచిన నటాలీ చైత్రాచీ నవలాయీ పాట కూడా పాడారు ఈ సినిమాలో. మరాఠీ సినిమా గజబాహు (1943) లో మత ఏక్ సపూత్ కీ దునియా బాదల్ దే తూ ఆమె పాడిన మొదటి హిందీ పాట. 1963 జనవరి 27లో చీనా-భారత్ యుద్ధ సమయంలో అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ ఎదుట అయే మేరే వతన్ కే లోగో(నా దేశ ప్రజలారా) పాట పాడారు లత. ఈ పాట సి.రామచంద్ర స్వరపరచగా, కవి ప్రదీప్ రాశారు. ఈ పాట వింటూ నెహ్రూ కంట తడి పెట్టారు. 1948 నుండి 1978 వరకు 30,000 పాటలు పాడిన ఏకైక గాయనిగా గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో పేరు పొందారు. భారత ప్రభుత్వం నుండి అన్ని అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలు. భారత రత్న, పద్మవిభూషణ్, పద్మభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే, తాన్ సేన్ మొదలైన అవార్డు అందుకున్న మధుర గాయని. ప్రముఖ శాస్త్రీయ గాయకురాలు శ్రీమతి ఎమ్. ఎస్ సుబ్బులక్ష్మి తరువాత ఇటువంటి ఘనత సాధించిన విశిష్ట వ్యక్తి లతా మంగేష్కర్ ఒక్కరే కావటం గమనార్హం. **తొంభై ఒకటో వసంతం**లోకి అడుగిడుతున్న ఈ మహాగాయని **లతామంగేష్కర్** కు **తెలుగు వాహిని** మాసపత్రిక హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతోంది. క్రింది లింక్ ద్వారా లతా మంగేష్కర్ ఆలపించిన తెలుగు పాటలు విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=E4uu53v3YAk

https://www.youtube.com/watch?v=3XySJ-1vssc

❖❖❖❖❖

## ఒకసారేమైందంటే......

శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

నేను తణుకు బ్యాంక్ లో పనిచేస్తున్న రోజులవి. ఒకావిడ ఒక గవర్నమెంట్ చెక్కు తీసుకుని, సొమ్ము తీసుకునే నిమిత్తం నా వద్దకు వచ్చారు. ఆవిడ నాకు తెలియదు. కాని ఆ చెక్కు వెనకాల ఆవిడ సంతకాన్ని మరొకరు అటెస్ట్ చేసారు. ఆవిడ తాను **షణ్ముఖి ఆంజనేయరాజు** గారి సోదరినని, వెనకాల తన సంతకాన్ని అటెస్ట్ చేసిన సంతకం వారిదే నని చెప్పారు. ఐతే వారి సంతకం కూడా మా రికార్డుల్లో లేదు. అందుకని సరైన గుర్తింపు లేకుండా సొమ్ము చెల్లించలేమని చెప్పాను. ఆవిడ వెళ్ళిపోయారు. ఒక్క అరగంటలో రౌద్రావతారంతో **షణ్ముఖి ఆంజనేయరాజు గారు** బ్యాంక్ కి వచ్చారు.

"నేను సంతకం పెట్టాక కూడా ఈ చెక్కుని పాస్ చెయ్యరా? ఎవరు, ఈ చెక్కుని తిప్పేసినది?' అని కోపంగా అడిగారు.

నేను వెంటనే వారికి నమస్కరించి, "అయ్యా! మా బ్యాంక్ ఇవాళ పవిత్రమై పోయింది, మీరు పాదం మోపేసరికి. నేను కూడా రంగస్థల నటుడినే. నేను తమ దర్శనం కోసమే కావాలని అలా అన్నాను. నన్ను క్షమించండి.

ఇదుగో, ఎవరక్కడ? నాలుగు కూల్ డ్రింక్స్ తీసుకురండి." అని వారికి మర్యాద చేసాను.

తరువాత నేనే కవుంటర్ లోనికి వెళ్ళి సొమ్ము తీసుకుని వచ్చి వారికి ఇచ్చేసరికి వారు మహదానందపడిపోయారు.



**షణ్ముఖి ఆంజనేయరాజు గారు**

**ప్రసిద్ధ రంగస్థల నటుడు, దర్శకుడు, నాటక ప్రయోక్త:**

పాండవోద్యోగం, గయోపాఖ్యానం, సతీ సక్కుబాయి నాటకాలలో శ్రీకృష్ణ పాత్రను, రామాంజనేయ యుద్ధం, పాదుకా పట్టాభిషేకంలో రాముని పాత్రను, తులాభారం, కృష్ణలీల, మైరావణలో నారద పాత్రను, హరిశ్చంద్రలో హరిశ్చంద్ర, నక్షత్రక పాత్రలను, రామదాసులో కబీరు, చింతామణిలో బిల్వమంగళుడు, భవానీశంకరుడు పాత్రలను, బొబ్బిలిలో విజయరామరాజు పాత్రను, తెలుగుతల్లిలో నాగేశ్వరరావు మొదలైన పాత్రల్లో నటించి ప్రాచుర్యం పొందారు. ప్రధానంగా పద్యనాటకాల్లో ఆయన పద్యగానం, అభినయం విపరీతమైన ప్రజాభిమానాన్ని సంతరించిపెట్టింది.

షణ్ముఖి ఆంజనేయరాజు తన నటన కెరీర్లో వైభవం అనదగ్గ స్థాయిని చవిచూశారు. ఇప్పటి సినీనటుల్లా ఓ మెటాడోర్ వ్యాన్, దానిలో పరుపులు, అసిస్టెంట్లు వగైరా ఉండేవి. ఒకరోజు రాత్రి ఒక ఊళ్ళో ఒకటో కృష్ణుడిగా నటించి మరో ఊళ్ళో రెండో కృష్ణునిగా నటించేవారు.

షణ్ముఖి ఆంజనేయరాజుకు పేరు తెచ్చిపెట్టిన పాత్రల్లో రామాంజనేయ యుద్ధం నాటకంలో

రాముని పాత్ర కూడా ఒకటి. మరీ ముఖ్యంగా, రాముడి పాత్రలో షణ్ముఖి, హనుమంతుని పాత్రలో సంపత్‌నగర్ లక్ష్మణరావుల కాంబినేషన్ చాలా ప్రాచుర్యం పొందింది. వ్యక్తిగత స్పర్థ కొంతవరకూ ఉన్న వీరిద్దరూ నాటకంలో ఒకరినొకరు ఎత్తిపొడుచుకునే పద్యాలు పాడుతూండడం ఈ జోడీకి మరీ లాభించింది.

వీరు 1948లో బాలా త్రిపురసుందరీ నాట్యమండలిని స్థాపించి ఎన్నో నాటకాలను ప్రదర్శించారు. వీరు నాటక దర్శకుడిగా నందనార్, రేవతి, తెలుగుతల్లి, హరిశ్చంద్ర, గయోపాఖ్యానం, సుభద్రార్జున, శ్రీకృష్ణాభిమన్య యుద్ధం మొదలైన నాటకాలకు ప్రాణం పోసి అనేక మంది నటీనటులకు శిక్షణ ఇచ్చారు. వీరు హార్మోనియం, వాయులీనంలలో ప్రవీణులు.

ఇక్కడ క్రింద లింకులో రంగస్థల పద్యాలు శ్రీ షణ్ముఖి ఆంజనేయరాజు గారు ఆలపించినవి ఇస్తున్నాం. ఆస్వాదించండి.

https://www.youtube.com/watch?v=DhQGMB3iAEQ

❖❖❖❖❖



# మహిమ

1. శ్రీమతి డి. కామేశ్వరి, హైద్రాబాద్

## సీరియల్ మూడవ భాగం



అమ్మాయిలంతా లేచి వెళ్లారు. సీమ రూముకెళ్ళి కాస్త జుత్తు బ్రష్ చేసి క్లిప్ పెట్టి, లైట్‌గా లిప్‌స్టిక్ వేసుకుని, చున్నీ తీసుకుని, రూము తాళం వేసి, రింగు లోంచి ఓ తాళం తీసి మహిమ కిచ్చింది. "నీ 'కీ' నీ దగ్గరుంచుకో. ఎప్పుడొచ్చినా నీ ఇష్టం. నా దగ్గరొకటి, రేణుక దగ్గర ఒకటి ఉంటుంది. మనం వెళ్లాక రూము శుభ్రం చేస్తుంది గదా. కప్‌బోర్డు తాళం వేశావుగా, అది నీ దగ్గరుంచుకో. రేణుకతో ముందే చెప్పాం. నిన్ను నమ్మి తాళం ఇచ్చాం. ఏం పోయినా నీదే బాధ్యత అని చెప్పాం. అయినా నమ్మకంగానే ఉందిలే. అందుకే జీతం కాక అందరం బోలెడు బట్టలు అవి అన్ని బాగా ఇస్తాం. మనతోపాటే భోజనం అన్నీ ... తనకి పెళ్ళయింది. కానీ మొగుడు ఇంకొకామెతో చెప్పా చెయ్యకుండా వెళ్లిపోయాడు. పిల్లలు, బాదర బందీలు లేవు. నమ్మకంగా మన దగ్గరే ఉంటోంది. అందుకే ..." లిఫ్ట్‌లో వస్తూ గబగబా అన్నీ చెప్పింది. "నీ ట్రాన్స్‌పోర్ట్ నీవు ఏర్పాటుచేసుకునే వరకు నాతో వచ్చేయి. లేదంటే పెట్రోలు ఇద్దరం షేర్ చేసుకుంటూ ఇదే వాడుకోవచ్చు. చూడు ... ఇలా ఖచ్చితంగా అంటున్నానని ఏమనుకోకు. డబ్బు దగ్గర గొడవలు రాకూడదు. అందుకే అందరం ముందే మాట్లాడుకున్నాం. ప్రతి రూపాయి ఖర్చు షేర్ చేసుకుంటాం. లేకపోతే గొడవలు వస్తాయి. ఐ హోప్ యూ అండర్‌స్టాండ్ ..."

"ఇదే మంచి పద్ధతి. నాకు ఇదే ఇష్టం. మా డాడీ ఎప్పుడూ అంటారు ఎంత మంచి స్నేహితులైనా డబ్బు దగ్గర మొహమాటాలుండకూడదని".

"ఇక్కడ మేమందరం ఒక ఫ్యామిలీలా ఉంటూ, ఎవరికి ఏ అవసరం, ఇబ్బంది వచ్చినా అందరం ఒకరికొకరం అన్నట్టు ఉంటాం ..."

"సీమా ! రియల్లీ అయామ్ వెరీ హ్యాపీ ! కొత్త ఊర్లో మంచి అకామడేషన్, భోజన ఏర్పాట్లు అన్నీ ఇంత తొందరగా, ఇంత చక్కగా అమరిపోయాయి. మీలాంటి ఫ్రెండ్స్ దొరికారు. రియల్లీ హ్యాపీ !" అంది మనస్ఫూర్తిగా.

"ఇందాక ప్రీతి అన్న అమ్మాయి ఎవరు ? ఆఫీసుకు వెళ్లదా ... ?" ఆఫీసు లిఫ్ట్‌లో కుతూహలంగా అడిగింది. "ప్రీతి ... తనకు ఒక ట్రైము పాడు

ఏం ఉండదు. ఏదన్నా షూటింగ్ కాల్ వస్తే తయారయి వెళ్తుంది. లేదంటే తిని దొర్లుతూ ఉంటుంది" విరక్తిగా అంది సీమ.

"యాడ్స్‌లో నటిస్తుందా ? ఎక్కడో చూసిన మొహంలా అనిపించింది".

"ప్రీతి సంగతి తరువాత. అదంతా ఓ పెద్ద కథలే ! పద, వెళ్లి జాయినింగ్ రిపోర్ట్ ఇచ్చిరా. తెల్సుగా ఎక్కడో" అంటూ తన సీటు వైపు వెళ్ళింది సీమ.

'సో, యూ ఆర్ మహిమ', అపాయింట్‌మెంట్ కాగితాలు, జాయినింగ్ రిపోర్టు కాగితాలు అందుకుని పరిశీలిస్తూ మహిమని కళ్లెత్తి ఓసారి పైనించి కింది వరకు చూస్తూ అన్నాడు మీనన్, క్రియేటివ్ హెడ్ మీనన్ ఏభై ఏళ్ళ లోపు, బట్టతలతో, గంభీరంగా ఉన్నాడు.

'ఓకే ! బీ సీటెడ్ ! మీరు చెయ్యాల్సిన పని ... లెట్‌మీ ఎక్స్‌ప్లెయిన్. మా దగ్గరకు అనేక కంపెనీల కొత్త, పాత ప్రోడక్ట్స్ వస్తాయి. కొన్ని కేవలం పేపరులో ప్రకటనలకి, కొన్ని విజువల్ యాడ్స్‌గా, కేవలం ప్రోడక్ట్‌ని పరిచయం చేసే వాక్యాలు, కొన్ని బొమ్మలతో, కొన్ని డాక్యుమెంటరీలుగా, కొన్ని ఒకటి రెండు నిమిషాల వీడియోలుగా ... అనేక విధాలుగా ప్రోడక్ట్‌ని కస్టమర్ కోరినట్టు తయారు చేయడం మన పని. ఏ ప్రకటనకైనా ముందు ఇక్కడ స్క్రిప్టు తయారుచెయ్యాలి. ఉదాహరణకి ఒక టూత్‌పేస్ట్ ప్రకటన చెయ్యాలంటే ఆ టూత్‌పేస్ట్ బొమ్మ, కొన్ని కొటేషన్స్, లేక పరిచయ వాక్యాలు ... కస్టమర్ ఎంత ఖర్చుపెట్టగలడు అన్నదాన్ని బట్టి తయారు చెయ్యాలి. ఆ టూత్‌పేస్ట్ చిన్న ప్రకటనలా విజువల్‌గా, అంటే ఒక డాక్టరు చెప్పినట్టో, తల్లి ఇంట్లో పిల్లలకి చెప్పి చూపిస్తున్నట్టో షూట్‌చేసి ప్రెజెంట్ చెయ్యాలి. అదే ఉట్టి ప్రకటన అయితే ఆ టూత్‌పేస్ట్ గురించి రెండు మూడు కాచింగ్ వాక్యాలతో మంచి అర్థమొచ్చి, కొనుగోలు దారులని ఆకర్షించే విధంగా ఉండాలి. "ఏ ప్రోడక్ట్ ఎలా తయారుచెయ్యాలి అన్నది కస్టమర్ కోరిక ప్రకారం, పేమెంటు ప్రకారం మనం తయారుచేసి వారికి అందించాలి. యూ గాటిట్" !

"ఎస్ సర్ ! ముద్రా ఇనిస్టిట్యూట్‌లో ఇవన్నీ వివరంగానే బోధపరుస్తారు".

"ఓకె దెన్. అది ఎంత కొత్తగా, ఆకర్షణీయంగా ప్రెజెంట్ చెయ్యాలన్నది క్రియేటివ్ డిపార్ట్‌మెంట్ పని. ఇక్కడ ప్రతి చిన్నది ముందు ఇంగ్లీషులో తయారు చెయ్యాలి. తరువాత భారతీయ భాషల్లో, వారు కోరిన భాషలో అదే ప్రకటన తర్జుమా చెయ్యాలి. ఇంగ్లీషులో చేసిన భావప్రకటన ఇతర భాషలలో చేసేటప్పుడు సహజంగా ఉండాలి. కాని వర్డ్ టూ వర్డ్ అనువదించినట్లు ఉండకూడదు. అన్ని భాషలకి కాపీ రైటర్లుంటారు. అది వారి పని. ఇంగ్లీషు డిపార్ట్‌మెంట్ మెయిన్ కనక, మీ ఒరిజినల్ టాలెంట్ ఇక్కడ బయటపడాలి. అంటే మీ క్రియేటివిటీ, టాలెంట్ అన్నీ వెచ్చించి ఆకర్షణీయమైన స్క్రిప్టు తయారుచెయ్యడంలో మీ ప్రతిభ కనపడాలి. గాటిట్ ..." మీనన్ మహిమకు అర్థమయ్యేట్టు చెపుతూ, ఆమె ఎంత వరకు గ్రహించింది అన్నట్టు చూశాడు.

"ఎస్ సర్ ! నాకు క్రియేటివిటి అన్నది ఇష్టమైన సబ్జెక్ట్. అందుకే ఈ వృత్తి ఎంచుకున్నాను. భాష మీద పట్టు ఉంది. అర్థమైన విషయాన్ని అక్షరాలలో భావ వ్యక్తీకరణ చెయ్యగలనని, మెప్పించగలనని అనుకునే ఈ జాబ్‌కి వచ్చాను" చాలా నమ్మకం, ఆత్మవిశ్వాసంతో అంది మహిమ.

"దెన్ లెటజ్ సీ ! మా దగ్గరికి వచ్చిన ప్రకటనల ఆర్డర్ మీ దగ్గరికి వస్తుంది. అది మీరు కస్టమర్ కోరిన విధంగా ప్రజెంట్ చేసిన స్క్రిప్టు మళ్ళీ ఇక్కడికి వస్తుంది. ఆ తరువాత వాటిల్లో ఏమయినా మార్పులు చేర్పులు చెయ్యాల్సి ఉంటే, తిరిగి సవరించి పంపాలి. అది యాడ్‌గా, లేక విజువల్స్ డిపార్ట్‌మెంటుకి వెడుతుంది. ఈ పనికి మీతోపాటు ఇంకా ఇద్దరున్నారు. ఒక అమ్మాయి పెళ్ళి చేసుకుని రిజైన్ చేసి వెళ్ళిపోయింది. ఆ సీట్‌లోకి మిమ్మల్ని తీసుకున్నారు. మీతో పాటు అనుపమ, గిరీష్ ఈ సెక్షన్‌లో ఉన్నారు. యూ వర్క్ అండర్ మీ ... క్రియేటివ్ డిపార్ట్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ జైన్ తెలుసుగా ..." మీనన్ అడిగాడు.

"ఎస్ సర్. ఇంటర్వ్యూ చేసినప్పుడు ఆయన ఉన్నారు. ఆ రోజు మీరూ ఉన్నారు. కానీ నాకు తెలియదు మీరెవరో ..."

తల ఊపాడు మీనన్. "ఎస్ ! డిపార్ట్‌మెంట్ హెడ్‌గా ఇంటర్వ్యూలో, సెలెక్షన్‌లో నా పాత్ర ఉంటుంది. ఓకే దెన్ ... ఇదిగో, నిన్ననే వచ్చిన ఈ రెండు ఆర్డర్లు తీసికెళ్లి స్టడీ చేసి ఎలా ప్రెజెంట్ చేసేది రాసి పంపండి. కమాన్. మీ ప్రతిభకి పదునుపెట్టండి" అంటూ రెండు ఆర్డర్ కాగితాలున్న ఫైల్స్ ముందుకు జరిపాడు. మహిమ అందుకుని లేచి నిలబడింది. "ఆ, బై ది బై మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ గారిని కలిసి, జాయిన్ అయిన విషయం చెప్పి వెళ్లండి. నౌ యూ కెన్ గో" అన్నాడు.

మహిమ గదిలోంచి బయటికి వచ్చి, రిసెప్షనిస్ట్‌ని "మేనేజింగ్ డైరెక్టర్‌ని కలవాలి, వెళ్ళొచ్చా ?" అని అడిగింది.

ఆమె చిరునవ్వుతో "లెట్ మీ సీ !" అంటూ ఫోను తీసి మాట్లాడి, "మీరు వెళ్ళొచ్చు. బాస్ రమ్మన్నారు" అంది.

మహిమ ఆమె చూపిన గుమ్మం వైపు వెళ్ళి, డోర్ నాక్ చేసింది.

"ఎస్ కమిన్" అన్నాడు విశాల్.

మహిమ లోపలకు వెళ్ళి, 'గుడ్‌మార్నింగ్ సర్ ! ఇవాళ డ్యూటీలో జాయిన్ అయ్యాను. మీనన్ గారిని కలిసి ..."

"ఐ హోప్ అతను అంతా మీకు వివరించి ఉంటాడు. హోప్ యూ ఎంజాయ్ వర్కింగ్ విత్ అజ్. ఆల్ ద బెస్ట్ మహిమ ! మీకు ఏ విధమైన సలహా, సహాయం కావల్సినా నిస్సంకోచంగా అడగండి ప్లీజ్ ..." అని విష్ చేశాడు నవ్వుతూ.

విశాల్ మర్యాద, మన్నన, సంస్కారవంతమైన అతని ప్రవర్తన మహిమకి ఎంతో నచ్చింది. పాతిక ముప్పై మధ్య వయసు, ఆకర్షణీయమైన మొహం,

విదేశాలలో చదువుకుని వచ్చిన పాలిష్ అతనిలో కన్పించి, మంచి బాస్ దొరికాడు. బట్టతల, బానపొట్టవాడు కాదు" అనుకుంది మహిమ బయటికి వస్తూ.

తన క్యాబిన్ దగ్గరికి చేరి చుట్టూ చూసింది. ఎవరి పని వారు చేస్తూ అందరూ కంప్యూటర్లలో మునిగిపోయారు. టేబుల్ మీద కంప్యూటర్, టేబుల్‌కి రెండు అరలు, రివాల్వింగ్ ఛైర్, ఫైల్స్ ట్రేలు ... కుర్చీ జరుపుకుని కూర్చోబోతుండగా, "హాయ్ ! వెల్‌కమ్ !" అంటూ అనుపమ, గిరీష్ తమ సీట్లలోంచి లేచి వచ్చారు. అనుపమ షేక్‌హ్యాండ్ ఇచ్చి తనను తాను పరిచయం చేసుకుని, గిరీష్‌ని పరిచయం చేసి, "మన ముగ్గురిదీ ఒక జాబ్. సో ఉయ్ ఆర్ ఫ్రెండ్స్" అంది చనువుగా.

"అఫ్‌కోర్స్ ..." అంటూ గిరీష్ చాచిన చెయ్యి అందుకుంది మహిమ. "మీ ఇద్దరూ నాకు కాస్త సహాయం చెయ్యాలి. నాకు అలవాటయ్యేవరకు ఏం కావాలన్నా మీ ఇద్దర్నీ అడుగుతా, తెలియనివి చెప్పండి" అంది.

"విత్‌ప్లెజర్" అన్నాడు గిరీష్. ముప్పై ఏళ్ళ లోపు ఉండి చామనచాయగా, స్మార్ట్‌గానే ఉన్నాడు గిరీష్. అనుపమ కాస్త చామనచాయగా ఉన్నా కళైన మొహం. సల్వార్ కుర్తా, బాబ్డ్ హెయిర్, మాటకారిలా ఉంది. చనువుగా చకచక మాట్లాడేసి మహిమ కొత్త పోగొట్టింది. "బాస్‌ని మీట్ అయ్యావా ! మీనన్ బాస్ సరే ... మేనేజింగ్ డైరెక్టర్‌ని కలిశావా ?"

"ఇప్పుడే కలిసి వస్తున్నాను. ఇంటర్వ్యూ అప్పుడు కూడా చూశారు ..."

"ఓకే దెన్ ! సెటిల్‌డౌన్ ! వర్కేమన్నా ఇచ్చారా ! పని బాగానే ఉంటుంది. ఇది పెద్ద అడ్వర్టైజింగ్ ఏజెన్సీ. ప్రకటనలకి ఆర్డర్లు బాగానే వస్తాయి. ఏ ప్రకటనైనా మన డిపార్ట్‌మెంటే తయారుచెయ్యాలి. నేను రాసిన స్క్రిప్టుకి బొమ్మలు వేయడం, విజువల్స్ అయితే స్క్రిప్ట్ పని. గిరీష్ కూడా అంతే ..."

"నేను క్రియేటివ్ కాప్షన్స్ ఎలా ప్రెజెంట్ చెయ్యాలో ఆలోచించి ప్రోడక్ట్ ఇంట్రొడ్యూస్ చేయడానికి భాష, భావం ... అంతా సృష్టించాలి. నాకిష్టమైన సబ్జెక్ట్‌కి తగిన పని అని ఈ ఫీల్డ్‌లోకి వచ్చాను ..." మహిమ నవ్వుతూ అంది.

"ఓకే గుడ్‌లక్ ! అదిగో మీనన్ క్యాబిన్‌లోంచి చూస్తున్నాడు" అంటూ తన సీట్‌లోకి వెళ్ళింది అనుపమ. "ఏదన్నా హెల్ప్ కావాలన్నా, ఇన్ఫర్మేషన్ కావాలన్నా అడగండి" గిరీష్ చెపుతూ తన సీట్‌లోకి వెళ్ళిపోయాడు.

మహిమ సీట్‌లో కూర్చుంది. మీనన్ ఇచ్చిన ఫైలును టేబుల్ మీద పెట్టి, కంప్యూటర్ ఓపెన్ చేసి పనిలో పడింది. ఇచ్చిన రెండు కొత్త ప్రకటనలను శ్రద్ధగా చదివి, మెదడుకు పనిపెట్టి, ఒక్కొక్క దానికి రెండు మూడు వెర్షన్స్ తయారు చేసి, రాసినదాన్ని చదువుతూ, ఇంకా బాగా మంచి పదాలు వెతుకుతూ, కొత్త ఐడియాల కోసం కంప్యూటర్ గాలిస్తూ, గూగుల్‌లో వెతుకుతూ, ఏకాగ్రతతో పనిచేస్తూ కూర్చుంది. ఒంటిగంట అయ్యాక గల గల అందరూ సీట్లల్లోంచి లేచిన చప్పుడుకి తలెత్తి చూసింది మహిమ. లంచ్‌కి కాబోలు, కొంతమంది హ్యాండ్‌బ్యాగ్స్‌లోంచి టిఫిన్ డబ్బాలు పట్టుకుని డైనింగ్ స్పేస్ వైపు వెళుతూ కనిపించారు. అనుపమ సీట్‌లోంచి లేచి వచ్చింది. "లంచ్ బాక్స్ తెచ్చుకున్నావా? లేకపోతే కింద క్యాంటీన్ ఉంది" అంది.

"లేదు ... తెచ్చుకున్నాను".

"అయితే రా ..." అంటూ పక్కనున్న డైనింగ్ హాలు వైపు దారితీసింది.

"గిరీష్ ..." అంది అటు చూస్తూ.

"మగాళ్లంతా ఓ గ్రూపుగా పోతారులే ..."

పెద్ద డైనింగ్ టేబుల్ చుట్టూ కుర్చీలు, వాటర్ ఫిల్టర్. "ఆ వెనుక డోరు లోంచి వెడితే వాష్‌రూములున్నాయి" కుర్చీ జరిపి కూర్చుంటూ చెప్పింది అనుపమ.

"ఓ ! అంతా చాలా ప్లాన్డ్‌గా, నీట్‌గా మెయిన్‌టైన్ చేస్తున్నారు" మహిమ అంది.

"మరి. దానికి తగ్గట్టే డబ్బూ వస్తుందిగా. ప్రకటనలకు ఒక్కొక్కదానికి ఎంత వసూలు చేస్తారో తెలుసా ? ఈ హంగామా, హంగులూ అన్నీ కార్పోరేట్ లెవల్లో ఉండాలి మరి".

"నిజంగానా ! అంత పే చేస్తారా ?"

"ప్రకటన బట్టి ! పేపర్లో ప్రకటనలను బట్టి, విజువల్స్ ఎంతో రిచ్‌గా ఉండాలంటే కోట్లు, చిన్న ప్రోడక్ట్‌కి లక్షల్లో. ఒక్కొక్కదానికి ఒక్కో రేటు. నాలుగు వందల మంది జీతాలు, ఆఫీస్ మెయిన్‌టెనెన్స్, ఎక్విప్‌మెంటు, కాంట్రాక్ట్ లేబర్స్, డైరెక్టర్స్, స్క్రిప్ట్ రైటర్స్, యాక్టర్స్ ... అబ్బో ! అంతా కోట్లలో వ్యవహారం.

"అవును. అడ్వర్టైజింగ్ వరల్డ్ ... ఇదో లోకం ! వినడమే గాని చూడలేదు. ముద్రాలో కోర్స్ చేస్తున్నప్పుడే చాలా చెప్పారు ..."

"నీ పని అవుతోందా ! ఏమయినా హెల్ప్ కావాలా ? ఏదన్నా తట్టిందా ఐడియా ..."

"ఆ ... సాయంత్రానికి రెండు ప్రోడక్టులూ పూర్తి చేసి ఇస్తాను. హోప్‌ఫుల్లీ!" తినడం పూర్తిచేసి, వాష్‌రూములోకి వెళ్లి ఫ్రెషప్ అయి, మళ్లీ ఎవరి సీట్లలోకి వారు వెళ్లారు అరగంటలో.

ఐదు గంటలకల్లా రెండు ప్రకటనలకి ఓ రూపు వచ్చి, ఫైనల్ కాపీ కంప్యూటర్‌కి ఎక్కించి, మీనన్‌కు పంపించి, ఒక కాపీ తన మెయిల్‌లో సేవ్‌చేసి, పనిపూర్తిచేసి, మీనన్ క్యాబిన్ వైపు నడిచింది.

అప్పటికే మీనన్ మహిమ పంపిన ఫైనల్ వెర్షన్ చూస్తూ మహిమ లోపలికి రాగానే, "కమాన్" కంప్యూటర్ చూస్తూనే అన్నాడు. అతని మొహంలో ప్రసన్నత కనపడింది. 'తనిచ్చిన కాప్షన్స్ నచ్చినట్టే ఉన్నాయి' అనుకుంది. 'గుడ్ ! రెండు కాప్షన్స్ బాగానే ఉన్నాయి. వెల్‌డన్ ! ఫైనల్‌గా సెలెక్ట్ చేసేముందు విశాల్ గారికి కూడా పంపి, ఓకే చేయించుకోవాలి. రేపటివరకు టైముంది. ఈలోగా ఇంకా బెటర్ ఐడియా తడితే మార్చవచ్చు. ప్రయత్నించండి. యూ డిడ్ గుడ్ జాబ్ ఆన్ ది ఫస్ట్ డే కంగ్రాట్స్ !" ప్రోత్సాహకరంగా మాట్లాడాడు.

మహిమ పెద్ద బరువు దిగినట్టు తేలికగా "థాంక్స్ సార్ ! రేపు ఆఫీసుకు వచ్చేలోగా ఆలోచిస్తూనే ఉంటాను ఫర్ బెటర్ ఐడియా" అంది.

"ఓకే ... మీరింక వెళ్ళవచ్చు" పావు తక్కువ ఆరవడం చూసి అన్నాడు.

మహిమ రూమ్‌లోంచి బయటకు రాగానే అనుపమ కంప్యూటర్ ఆఫ్ చేసి, హ్యాండ్‌బ్యాగు పట్టుకుని లేచి, ఆరాటంగా, "ఏమన్నాడు ? నచ్చాయటనా? లేక మళ్లీ మార్పులంటూ నసిగాడా ... ?" తన అనుభవంతో అడిగింది.

"లేదు లేదు. బాగున్నాయని మెచ్చుకున్నాడు. ఇంకా ఏమన్నా బెటర్ థాట్ ఉంటే ఆలోచించు, లేదంటే ఇది కన్‌ఫర్మ్ చేసేస్తా అన్నాడు".

"గుడ్ ! ఫరవాలేదు, మొదటి రోజే కాంప్లిమెంట్ ఇచ్చేశాడంటే ... ! ఈ మీనన్ గాడు ఒక పట్టాన ఏదీ నచ్చడు. అంచేత నేనేం చేస్తానో తెలుసా ? మూడు వెర్షన్స్ తయారుచేసి ముందు మూడోది ప్రెజెంట్ చేస్తా. అది నచ్చలేదంటే రెండోది పెడతా. ఆఖర్న మొదటి వెర్షన్ ఇస్తాను. మొదటే మంచిది ప్రెజెంట్ చేస్తే 'ఇంకా బాగా రావాలి' అంటూనే ఉంటాడు. రెండుసార్లు రిజెక్ట్ చేశాక, మూడోది చచ్చినట్లు ఓకే చేస్తాడు" నవ్వుతూ అంది లిఫ్ట్ వైపు నడుస్తూ.

"ఈ కిటుకులన్నీ నాకు నేర్పు ... ఫాలో అవుతా" మహిమ నవ్వింది.

"ఇంటికేనా ... ?" ఆరాతీసింది.

"లేదు. సీమ వస్తుంది. ఇద్దరం కలిసి వెడతాం".

"ఓకే దెన్ బై" చెప్పి అనుపమ వెళ్లిపోయింది. రిసెప్షన్ దగ్గర మ్యాగజైన్స్ తిరగేస్తుండగా సీమ వచ్చింది. "వచ్చేశావా పద వెడదాం" అంది లిఫ్ట్ వైపు నడుస్తూ. "ఎలా ఉంది మొదటిరోజు అనుభవం" ?

"నాకేం పెద్ద టెన్షన్, భయం వేయలేదు. ముద్రాలో ట్రైనింగప్పుడు ఇలా ప్రకటనలిచ్చి వర్క్ చేయించేవారు. ఆ అనుభవం ఉంది. ఎటొచ్చి ప్రతి ప్రకటనకి బుర్రకి పదును పెట్టాలి. ఒకరోజు వెంటనే మంచి క్యాప్షన్ తడుతుంది. మరో రోజు చచ్చినా రాదు. సడన్‌గా ఫ్లాష్‌లా ఐడియా వెలుగుతుంది. ఇదంతా అలవాటే. అయినా నా ప్రెజెంటేషన్ మీనన్‌కి నచ్చినట్టే ఉంది. మొహం వికసించింది".

"ఓ గుడ్ ! మొదటిరోజునే ఇంప్రెస్ చేశావన్నమాట" ఇద్దరూ లిఫ్ట్ దిగి స్కూటీ వైపు వెళ్ళారు.

✻ ✻ ✻

**సశేషం**

❖❖❖❖❖

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం : భాగ్యలక్ష్మి (1984)

సంగీతం : ఎమ్మెస్ విశ్వనాథన్

సాహిత్యం : దాసరి

గానం : సుశీల

కృష్ణశాస్త్రి కవితలా కృష్ణవేణి పొంగులా
కృష్ణశాస్త్రి కవితలా కృష్ణవేణి పొంగులా
పాలలా తేనెలా దేశభాషలందు లెస్సగా
పాలలా తేనెలా దేశభాషలందు లెస్సగా
తీపి తీపి తెలుగు ఇది తేట తేట తెలుగు
తీపి తీపి తెలుగు ఇది తేట తేట తెలుగు
కృష్ణశాస్త్రి కవితలా కృష్ణవేణి పొంగులా
కృష్ణదేవరాయల కీర్తి వెలుగు తెలుగు
తెలుగూ... ఆఆ.ఆఆఆఅ.ఆఆఅ...
కృష్ణదేవరాయల కీర్తి వెలుగు తెలుగు
కాకతీయ రాజుల పౌరుషాగ్ని తెలుగు
కాకతీయ రాజుల పౌరుషాగ్ని తెలుగు
కూచిపూడి నర్తన త్యాగరాజ కీర్తన
కూచిపూడి నర్తన త్యాగరాజ కీర్తన
అడుగడుగు అణువణువు
అచ్చతెలుగు జిలుగు తెలుగు
సంస్కృతికే ముందడుగు

తీపి తీపి తెలుగు ఇది తేట తేట తెలుగు
కృష్ణశాస్త్రి కవితలా కృష్ణవేణి పొంగులా
పోతులూరి వీరబ్రహ్మ సూక్తులన్ని తెలుగు
పొట్టి శ్రీరాముల త్యాగనిరతి తెలుగు
పొట్టి శ్రీరాముల త్యాగనిరతి తెలుగు
కందుకూరి సంస్కారం చిలకమర్తి ప్రహసనం
కందుకూరి సంస్కారం చిలకమర్తి ప్రహసనం
నేటి తరం ముందు తరం అనుసరించు బాట తెలుగు
జాతికిదే బావుటా...
తీపి తీపి తెలుగు ఇది తేట తేట తెలుగు
కృష్ణశాస్త్రి కవితలా కృష్ణవేణి పొంగులా
పాలలా తేనెలా దేశభాషలందు లెస్సగా
తీపి తీపి తెలుగు ఇది తేట తేట తెలుగు
తీపి తీపి తెలుగు ఇది తేట తేట తెలుగు
కృష్ణశాస్త్రి కవితలా కృష్ణవేణి పొంగులా
పాలలా తేనెలా దేశభాషలందు లెస్సగా

https://www.youtube.com/watch?v=ikTu9z8u388



**INDAUS Celebrating 15 years of excellence**

We Provide Services Related To:

- General Skilled Migration Visas
- Family Visas
- Employer Based - Skilled Visas
- Long Term Business Visas
- Visitor Visas
- Student Services and Visas
- MRT - Migration Review Tribunal

## INDAUS IMMIGRATION

Home to all your migration needs...

**You enroll for professional year through us and we do 485 Visa for FREE**

**Good Scholarships & discounts for professional year program**

**Want to Know More Call Sree on 0416 799 306**

**What we do for Students**

**Student Visa Extensions**

**University & Course Change**

**Temporary Visas ( Post Study Work)**

***Sydney (Branch Office)***

Strathfield Plaza
Suite 7, Level 7, 11 The Boulevard
Strathfield NSW - 2135

***Melbourne (HQ)***

Suite 14, Level 11
401 Docklands Drive
Docklands VIC 3008

***Hyderabad, India***

Office
F.No. 303, Star G.B.R P.R.K. Enclave,
Dharam Karam Road, Ameerpet,
Hyderabad 500016 INDIA

Phone: +91 72070 44933

www.indausimmigration.com **Call 1300 699 306** info@indausimmigration.com

## బహుముఖ ప్రజ్ఞాశాలి భానుమతి- మానవత్వంతో మలుపు తిరిగిన జీవితం

- కళాబ్రహ్మ శిరోమణి డా॥ వంశీ రామరాజు, హైద్రాబాద్

### గుర్తుకొస్తున్నాయి

పద్మభూషణ్, డా॥ భానుమతీ రామకృష్ణగారి జయంతి (7.9.1924-25.12.2005) సందర్భంగా ప్రత్యేక వ్యాసం





మనం ప్రతిరోజు మీడియాలో సినిమా అభిమానుల గురించి వింటూ ఉంటాం, చూస్తూ ఉంటాం. ఫలానా ఆస్పత్రిలో ఒక చిన్నపిల్లవాడు క్యాన్సర్‌తో బాధపడుతూ తన అభిమాననటుడ్ని చూడాలని కోరుకుంటున్నాడు. అది తెలిసి ఆ అభిమాన హీరో ఆ పిల్లవాడిని సందర్శించడం వంటి సంఘటనలెన్నో... నాకు కొంచెం ఇవి చూసినప్పుడు విచిత్రంగా అనిపించేది. కానీ నావరకు నాకు అనుభవంలోకి వచ్చినప్పుడు నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అదిప్పుడు మీతో పంచుకుంటాను.





నేను చెప్పబోయేది యదార్థసంఘటన. 1999లో జరిగింది.

ప్రముఖ సంగీతదర్శకులు సాలూరు రాజేశ్వరరావుగారు 25 అక్టోబరు 1999లో కీర్తిశేషులైనారు. 1975 నుంచి వారికి వంశీసంస్థతో ఎంతో అనుబంధం ఉంది. వ్యక్తిగతంగా వారు నాకు చాలా ఆప్తులు. నన్ను అభిమానించేవారు. వారి పేర ఒక అవార్డు స్థాపించి, ప్రముఖ నేపథ్యగాయని, సంగీతదర్శకురాలు, నటి, నిర్మాత డా॥ భానుమతీ రామకృష్ణగారికి బహూకరించాలని అనుకున్నాము. భానుమతిగారికి ఆ విషయం చెప్పాను. అనుకోకుండా ఆవిడ ఆ సమయంలో హైదరాబాదులోనే ఉన్నారు. 16.11.1999లో భానుమతిగారికి త్యాగరాయ గానసభలో సాలూరివారి పురస్కారప్రదానం చేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో కళాభారతి జమున, డా॥ టి. సుబ్బిరామిరెడ్డి, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు. భానుమతిగారు పాడిన పాటలను అనేకమంది గాయనీగాయకులు మధురంగా ఆలపించారు. ఆవిడ చాలా సంతోషించారు, ఎందుకంటే తన ముందు తన పాటలు తప్పులు లేకుండా, అపస్వరాలు లేకుండా గానం చేశారని ఆనందించారు, వేదికమీద వీల్ చెయిర్‌లో కూర్చుని విప్రనారాయణలోని 'సావిరహే తవ దీనా' అనే పాట పాడుతున్న అమ్మాయిని చూసి మైమరచి, తన్మయత్వం చెంది కళ్ళు తుడుచుకుంటూ వేదికపైకి వెళ్ళి ఆమె కప్పుకు వచ్చిన శాలువాను ఆమెకు కప్పి, ముద్దాడి 1,116 రూపాయలు గాయనికిచ్చి అభినందిస్తూ 'నిజమైన గానకోకిలవి' అంటూ ప్రశంసిస్తూ మరల వేదికనుంచి దిగి వెళ్ళి తన సీట్లో కూర్చున్నారు. అప్పటికింకా భానుమతిగారి సన్మానకార్యక్రమం మొదలు కాలేదు. ఒక గొప్ప గాయని, తెలుగువారి గుండెల్లో విశిష్టస్థానాన్ని పొంది ఉన్న గొప్ప వ్యక్తి ఔత్సాహిక గాయనిని పైకి వెళ్ళి అభినందించి ముద్దాడటం ఒక అపూర్వఘట్టం. అంతేకాదు, ఆ దివ్యాంగురాలి జీవితంలో మలుపు తిప్పిన సంఘటన కూడా!

అది ఎలా అంటారా?

దివ్యాంగురాలైన ఆమె పేరు బి.వి. నాగలక్ష్మి. చిన్నతనంలోనే పోలియోతో అష్టావక్రలాగా ఇతరుల మీద ఆధారపడిన జీవితమామెది. నేను 1988లో వేగేశ్న ఫౌండేషన్ పేరుతో దివ్యాంగుల ఆశ్రమాన్ని నెలకొల్పాను. ఇలాంటి ఆశ్రమం ఇంతకుముందే ఉండినట్లైతే నాగలక్ష్మి వంటి దివ్యాగులు సకలాంగులుగా నిలబడగలిగేవారు.

ఆ విషయం పక్కన పెడితే నాగలక్ష్మి తండ్రి మూర్తి శ్రీకాకుళంలో టీచర్‌గా పనిచేసేవారు. వారికి నాగలక్ష్మి కాకుండా ముగ్గురు అమ్మాయిలు, ఇద్దరబ్బాయిలు, మొత్తం ఆరుగురు. భార్య గతించింది. మూర్తిగారు రిటైరైన తరువాత నాగలక్ష్మిని ఒక వీల్ చెయిర్‌లో పెట్టుకొని రవీంద్రభారతిలో ప్రముఖ రంగస్థల నటులు పృథ్వీ వెంకటేశ్వరరావుగారిని కలవడం జరిగింది. నాగలక్ష్మి అద్భుతమైన గాయని అంటూ పృథ్వీగారు నాకు చెప్పారు. ఆ విధంగా నాగలక్ష్మి తండ్రి వేగేశ్న దివ్యాంగుల ఆశ్రమంలో ఆశ్రయం పొందారు. నాగలక్ష్మి అక్కడే ఉన్న లక్ష్మీనృసింహస్వామివారి ఆలయంలో కింద పాకుతూ ప్రతిరోజూ స్వామివారికి తన గానంతో అర్చన చేస్తూ అక్కడ ఉన్న దివ్యాంగులైన పిల్లలకు సంగీతం నేర్పుతూ ఉండేది.

నేను ఆ దృశ్యం చూసినప్పుడల్లా నాగలక్ష్మికి లక్ష్మీనృసింహ స్వామివారు మంచి భవిష్యత్తునిస్తారని అనుకుంటూ ఉండేవాడిని. ఆమె శరీరస్థితిని చూసి ఆమె సోదరులు, అక్కచెల్లెళ్ళు ఆదరించి ఉండరేమో అనిపించేది. ఎందుకంటే ఆమె ఎక్కడకన్నా బయటికి వెళ్ళాలన్నా వయస్సులో ఉన్న ఆమెను సెక్యూరిటీవారో, ఆటోవారో రెండు చేతులతో ఎత్తి సహకరించవలసి వచ్చేది. నాగలక్ష్మి 'శ్రీకృష్ణతులాభారం'లో వీల్‌చెయిర్‌లో కూర్చుని రుక్మిణి పాత్ర అద్భుతంగా పోషించింది. డా॥ సినారె, కళాభారతి జమున, డా॥ అక్కినేనిగార్ల అభినందనలందుకుంది.

అలాంటి నాగలక్ష్మిని కొంత కష్టమైనా అమెరికా తీసుకువెళ్ళి ఆమె గానాన్ని వినిపించాలని 25.1.2000లో నా ఆఫీసురూములో పాస్‌పోర్టు కోసం అప్లికేషన్ పూర్తిచేస్తున్నాము. ఈలోపల ఆమె తండ్రి మూర్తిగారు కర్నూలుకు చెందిన యు. రవికుమార్ అనే కుర్రవాణ్ణి తీసుకుని నాదగ్గరకు వచ్చారు. "సార్! ఈ అబ్బాయి మీతో మాట్లాడాలనుకుంటున్నాడు" అన్నారు. "ఏమిటి బాబూ! చెప్పు" అన్నాను. అతను "నేను భానుమతిగారి అభిమానిని. ఆమె సినిమాలన్నీ చూశాను, చూస్తాను. ఆమె నటన, పాటలు నాకు చాలా ఇష్టం. మొన్న మీరు చేసిన సన్మానకార్యక్రమానికి వచ్చాను. ఆ రోజు అక్కడ వేదికమీద నేను అభిమానించే భానుమతిగారు (నాగలక్ష్మిని చూపిస్తూ) ఈమెను సన్మానించారు. ఆమె గురించి బాగా మాట్లాడారు. నేను ఒక నిర్ణయానికి వచ్చాను. నా అభిమాన నటీమణి ఎంతగానో మెచ్చుకున్న ఈమెను (నాగలక్ష్మిని) పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను" అన్నాడు.

ఒక్కసారిగా నేను స్థాణువైపోయాను. ఇక్కడ భానుమతిగారు గొప్పా, అభిమాని గొప్పా, దివ్యాంగురాలు గొప్పా ` అని ఆలోచిస్తూ "చూడు రవికుమార్! నీకు నాగలక్ష్మి గురించి ఏమి తెలుసు? ఆమె పూర్తిగా ఒకరిమీద ఆధారపడి జీవించే దివ్యాంగురాలు. నడవలేదు, కూర్చోలేదు, మంచం ఎక్కలేదు, దిగలేదు. వంట చెయ్యలేదు. పైగా ఈమె దాంపత్యజీవితానికి అర్హురాలో కాదో తెలియదు. నువ్వు చూస్తే చంద్రమోహన్‌లాగా ఉన్నావు. మీ పెద్దవాళ్ళు ఈ పెళ్ళికి ఒప్పుకోవాలి కదా! దివ్యాంగురాలంటే ఎవరైనా ఆలోచిస్తారు" అన్నాను.

"నాకు తెలుసు సార్! త్యాగరాయగానసభలో మీరు ఆమెను ఆటో ఎక్కించడం, దింపడం చూశాను. అందరి మాటలూ విన్నాను. ఇంటికి వెళ్ళి మా అమ్మా, నాన్నతో చెప్పాను. వాళ్ళు అంగీకరించలేదు. నేనొక నిర్ణయానికి వచ్చాను. నాగలక్ష్మిని పెళ్ళిచేసుకోదలచుకున్నాను" అన్నాడు దృఢంగా.

ఒక్క క్షణం ఆలోచించి కొద్దిసేపు అతణ్ణి బయట కూర్చోమని మూర్తిగారిని, నాగలక్ష్మిని ఉండమని దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే సహాయం ఏమన్నా ఆర్థికంగా అందుతుందని ఆశిస్తున్నాడా అని మనసులో అనుకున్నాను. మూర్తిగారిని అడిగాను. "మా అమ్మాయిని పెళ్ళిచేసుకుంటే నాకున్నదంతా ఇస్తానని ఎవరితోనైనా అన్నారా? ఇతను ఇంతకుముందు తెలుసా?" అని ప్రశ్నించాను.

"అనలేదు. అతణ్ణి నేనెరుగను" అన్నాడు.

"మరి ఈమెను వదిలించుకోవాలని చూస్తున్నారా?" అని సూటిగా అడిగాను.

"అలా ఎప్పుడూ అనుకోలేదు" అన్నారు మూర్తిగారు.

"సరే మీరు బయటికి వెళ్ళండి" అన్నాను.

వేగేశ్న దివ్యాంగుల ఆశ్రమం వైస్ ఛెయిర్‌పర్సన్ శైలజా సుంకరపల్లిని, నాగలక్ష్మిని లోపల ఉండమని నాగలక్ష్మితో "అమ్మాయ్! నువ్వు అన్నీ విన్నావు కదా! ఈ పాస్‌పోర్ట్ అప్లికేషన్ ఫిలప్ చెయ్యనా? అమెరికా వస్తావా? పెళ్ళి చేసుకుంటావా?" అని అడిగాను.

నాగలక్ష్మి మరో ఆలోచన లేకుండా "పెళ్ళిచేసుకుంటాను సార్" అంది.

"నీ పరిస్థితి ఇలా ఉంది. కేవలం భానుమతిగారి అభిమానిగా ఆమె నిన్ను అభినందించిందన్న ఉద్దేశంతో మాత్రమే ఇతను నీ దగ్గరకు వచ్చాడు. ఇతణ్ణి ఎంతవరకూ నమ్మవచ్చు? పెళ్ళి చేసుకున్నాక నిన్ను వదిలేస్తే పర్యవసానం ఏమిటి? మనం సినిమాల్లో, కథల్లో ఇలాంటి సంఘటనల్ని చూస్తున్నాం. వింటున్నాం.

అతన్నేది ప్రశ్నించినా భానుమతిగారి మల్లీశ్వరి, విప్రనారాయణ, బాటసారి, సారంగధర అని ఆమె సినిమాల లిస్టు చదువుతున్నాడు. నాకేమీ అర్థం కావడం లేదు" అన్నాను. నాగలక్ష్మికి శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి అనుగ్రహం దొరికిందనుకుంటాను. నాగలక్ష్మి తొణకలేదు, బెణకలేదు.

మామూలుగా నేను దివ్యాంగుల సేవలోకి వచ్చిన తరవాత ముఖ్యంగా ఆడపిల్లలు నన్ను 'నాన్నగారూ!' అని పిలుస్తుంటారు. నాగలక్ష్మి నాతో అన్న మాటలు నాకిప్పటికీ బాగా గుర్తు. "నాన్నగారూ! నేను పెళ్ళి చేసుకుంటాను. అధైర్యపడను. నేను బతకగలను. నేనెందుకు పెళ్ళిచేసుకుంటానంటే నా తోడబుట్టినవారందరూ నన్నొక మనిషిగా చూడలేదు. మా అమ్మ వెళ్ళిపోయింది. ఆ నాన్న వార్ధక్యంలో నా వీల్ ఛెయిర్ నెట్టలేక, నన్ను చూసుకోలేక ఇబ్బంది పడుతున్నారు. దీనికి పెళ్ళవుతుందా అని అనుకునేవారికి నా మంగళసూత్రాలు చూపిస్తాను గర్వంగా" అంది. నాగలక్ష్మి చాలా నిబ్బరంగా మాట్లాడిరది. కళ్ళల్లో తడి లేదు. ఇది నిజంగా దేవుడు చేసిన పెళ్ళి.




25.1.2000 సంవత్సరంలో మధ్యాహ్నం 12 గంటలైంది. మా ఆశ్రమానికి దగ్గర్లో ఉన్న హయత్‌నగర్‌నుంచి తాళిబొట్టు తెప్పించి టీచర్లు, దివ్యాంగులైన చిన్నారులు, అమెరికానుంచి వచ్చిన డా॥ జనని దంపతులు జయంత్‌కుమార్, బాలాత్రిపురసుందరి, శైలజ ` అందరి ముందు వైభవంగా మూర్తిగారు కన్యాదానం చేశారు. భానుమతిగారి అభిమాని రవికుమార్ నాగలక్ష్మి మెడలో మంగళసూత్రం కట్టి అర్ధాంగిని చేసుకున్నాడు. అదే రోజు ఇంటికి వెళ్ళి నా శ్రీమతి సుధతో విషయం చెప్పాను. వారిద్దరి మూడు రాత్రులు మా బిడ్డలా మా ఇంట్లో ఉన్నారు. నాగలక్ష్మి దాంపత్యజీవితానికి అర్హురాలని 11.11.2000 సంవత్సరంలో ఆమె ఒక మగపిల్లాడికి జన్మనిచ్చి రుజువు చేసుకుంది.

నేను మిగతా విషయాల్లోకి వెళ్ళను గానీ నాగలక్ష్మి ప్రస్తుతం శ్రీకాకుళం జిల్లా పాలకొండలో హాస్టల్ వెల్‌ఫేర్ ఆఫీసర్‌గా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగినిగా ఉద్యోగవిధులు నిర్వర్తిస్తోంది. ఆమె కొడుకు సాయి శ్రీవాత్సవ బి.టెక్. రెండో సంవత్సరం చదువుతున్నాడు. నాగలక్ష్మి 'జీ టీవీ తెలుగు'లో 'నీ ఇల్లు బంగారం'గాను అనే కార్యక్రమంలో పాల్గొని 72 గ్రాముల బంగారాన్ని గెలుచుకుంది.

"నా భర్త రవికుమార్ చాలా మంచివాడు. భానుమతిగారిని ఎప్పుడూ తలుచుకుంటూ ఉంటాడు. రణస్థలంలో ఉన్న యునైటెడ్ బేవరేజెస్‌లో ఉద్యోగి. నేను స్వంతంగా కాళ్ళమీద నిలబడలేను గానీ, ఆర్థికంగా నిలబడ్డాను. రెండు ఇళ్ళుకట్టుకున్నాను. కారు కొనుక్కున్నాను. ఒక అసిస్టెంటును పెట్టుకున్నాను. నేను నడవలేను కదా! నన్ను ఎత్తి వీల్ ఛెయిర్లో, కార్లో కూర్చోపెట్టవలసిందే! మీరు చెప్పారు, భానుమతిగారితో మా పెళ్ళి గురించి చెప్పామని. ఆమె మమ్మల్ని చూడాలన్నారు.

**మేము అనుకునేలోపలే భానుమతిగారు కీర్తిశేషులైనారు. నిజానికి నాది భానుమతిగారు చేసిన పెళ్ళి అనుకుంటూ ఉంటాను. అయితే ఆ భానుమతిగారి పిచ్చి అభిమాని నా భర్త మనుషుల్లో దేవుడు. ఇలాంటివారు కూడా ఉంటారా అనిపించేటటువంటి ఉత్తముడు రవికుమార్. ఎందుకో తెలియదు 28.12.2018 రోజున నన్ను వదిలి పైలోకాలకు వెళ్ళిపోయారు. నేను ఇబ్బంది పడకుండా ఒక కొడుకునిచ్చి, అన్ని సౌకర్యాలు కల్పించి" అని శ్రీమతి నాగలక్ష్మి ఫోన్‌లో చెప్పింది తొణకకుండా, బెదరకుండా భానుమతిగారిలా.**

**'నాగలక్ష్మి ఆత్మవిశ్వాసానికి ప్రతీక, దివ్యాంగులకు స్ఫూర్తి' అని సభలో భానుమతీ రామకృష్ణగారు అన్న మాటలు గుర్తుకొస్తున్నాయి.**





❖❖❖❖❖

తెలుగులో పొడవైన పదం - 'ధూమచక్రశకటఆగమననిర్గమననివాసస్థలము' – Railway Station

**తెలుగు పదాలలో రకాలు:**

1. తత్సమము: సంస్కృత ప్రాకృత పదము, తెలుగు ప్రత్యయములతో కూడి వ్యవహరింపబడినచో తత్సమము అంటారు. సంస్కృత ప్రాతిపదికపై తెలుగు విభక్తి ప్రత్యయమును చేర్చుట వలన తత్సమము ఏర్పడును. వీనినే ప్రకృతి అంటారు. ఉదాహరణ: బాలః - బాలురు; పుస్తకమ్ - పుస్తకము

2. తద్భవము: సంస్కృత, ప్రాకృత పదముల నుండి కొద్ది మార్పులు చెంది ఏర్పడిన పదములను తద్భవములు అంటారు. వీటినే వికృతి అంటారు. ఉదాహరణ: యజ్ఞము - జన్నము; పంక్తి - బంతి

3. దేశ్యము: తత్సమము, తత్భవములు కాక, తెలుగు దేశమున వాడుకలో ఉన్న పదములు దేశ్యములు అంటారు. ఉదాహరణ: పీట, చెట్టు

4. అన్యదేశ్యము: ఇతర భాషలకు చెందియుండి తెలుగులో వాడబడుచున్న పదములను అన్యదేశ్యములు అంటారు. ఉదాహరణ: స్టేషను, రోడ్డు మొదలైనవి.

❖❖❖❖❖





SYDNEY TELUGU ASSOCIATION


Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE Initial Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au



## బాలవాహిని

### 32. విశ్వనాథ సత్యనారాయణ



*విశ్వమంత గంటంతో*
*రామకథను రచించి*
*తొలి జ్ఞాన పీఠము గొని*
*వివిధ సాహితీ రీతులు*
*వెలిబుచ్చిన విశ్వనాథ!*
*అభివందన చందనం!*

- ★ జననం :- 1895 సెప్టెంబరు 10, నందమూరు, కృష్ణాజిల్లా.
- ★ బహుముఖ ప్రజ్ఞాభాస్వరులు, మహాకవి.
- ★ బహుముఖ ప్రక్రియా రచనా సంభాసురులు.
- ★ 1916 లో విశ్వేశ్వర శతకం ఇంకా 10 శతకాలు రాశారు.
- ★ ఏకవీర (నవల) కిన్నెరసాని పాటలు, వేయి పడగలు (నవల) రాశారు.
- ★ 25 పద్యకావ్యాలు, 20 నాటకాలు, 60 నవలలు, 10 విమర్శనాత్మకాలు, 200 ఖండకావ్యాలు, 35 ఇత్యాదులు రాశారు.
- ★ కవి సమ్రాట్ విశ్వనాథ బిరుదు.
- ★ 1928 బందర్ నేషనల్ కాలేజి.
- ★ 1958 ఎం.ఎల్.సి.గా నామినేట్ అయ్యారు.
- ★ 1961 కరీంనగర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్‌గా పదవీ విరమణ.
- ★ 1962 విశ్వనాథ మధ్యాక్కఱలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు.
- ★ 1964 కళాప్రపూర్ణ (ఆంధ్ర విశ్వ విద్యాలయం).
- ★ డి.లిట్ (శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం).
- ★ 1970 ఆస్థానకవి, 1970 పద్మభూషణ్.
- ★ 1971 తెలుగు లో వారికి తొలి 'జ్ఞానపీఠ' పురస్కారం వచ్చింది.
- ★ నిర్యాణం :- 1976 అక్టోబర్ 18, గుంటూరు.

**సూక్తి :- త్యాగమెఱుగని పూజలు, ధరణి వృథయె!** 37

**శ్రీ మీగడ రామలింగస్వామి గారి భారతాదిత్యులు గ్రంథ సౌజన్యంతో**

# తెలుగు బడి

Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School

**We provide:**

- Caring teachers
- Personal attention
- Attractive learning activities
- Outcomes based teaching

**A great opportunity for your child to learn Telugu.**

**Enrol in your nearest school today for 2020 starting on Sun, 2-Feb-2020.**

**Our Schools:**

- Strathfield South PS
- Hambledon PS (Quakers Hill)
- Darcy Rd PS (Wentworthville)
- Eastwood PS
- Beaumont Hills PS (Kellyville)

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au


BIRYANI HOUSE
PARADISE
Biryani House
BIRYANI HOUSE
14 George Street North Strathfield
Open 7 Days for Lunch and Dinner
Call us : 0297635282

❖❖❖❖❖



తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని
తెలుగువాణి
FM 98.5 MHz
DAB 2000 Languages
Telugu Association, Sydney
08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]
Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or
You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/
The program can also be listened over phone-audio by dialling: +61 2 8080 5650
via TuneIn App on Android | iPhone
తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని
2TripleO FM98.5 MHz
DAB 985
Saturdays 08:00 – 10:00AM Sydney Time
27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
వినండి. వినిపించండి. వింటూ ఉండండి.
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్థికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:
శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org
https://www.facebook.com/TeluguVaniSydney


❖❖❖❖❖



Sweet
UTSAV
Sweet UTSAV
When Only The Best Will Do
6/17 Brumby Street, Seven Hills, NSW, 2147 Tel: (02) 8608 7146 Mob: 0450 740 277


❖❖❖❖❖

# సహజ కవి పోతనామాత్యులు- కవితా సొగసులు

-శ్రీమతి లక్ష్మి గొర్తి, వైజాగ్

అలనాటి కవులలో నాకు ఇష్టమైన కవి బమ్మెర పోతన. ఇతను 14 ,15 శతాబ్దాలకు చెందినవాడు. జీవనోపాధి కోసం వ్యవసాయం చేసుకుంటూ సహజ పండితుడు అని పేరు గాంచిన పోతన భోగిని దండకం,వీరభద్ర విజయము అనే ఇతర గ్రంధాలు రచించాడు.

అన్నిటి కన్నా ముఖ్య మైనది 'పలికెడిది భాగవతామట పలికించెడివాడు రామభద్రుండట ' అని ఆంధ్ర మహా భాగవత కావ్యాన్ని సంస్కృతం నుండి తెలుగు భాష లోనికి అనువదించారు.ఆటవెలదిఛందస్సు ,శబ్దాలంకారాలు ఇతని కవిత్వంలో ప్రత్యేకతలు

దశమ స్కంధములో ప్రహ్లాద చరితలో ----ప్రహ్లాదుని తండ్రయిన హిరణ్య కశ్యపుడు'ఏడి నువ్వు పూజించే హరి ' అనగానే

ప్రహ్లాదుడు 'ఇందు గల డందు లేడని సందేహము వలదు చక్రి సర్వోపగతుండు ఎందెందు వెతకి చూచినా అందదే గలడు అని చక్కటి శబ్దాలంకార పద్యం లో వర్ణిస్తాడు

నిజమే ఇది ఈనాటికి వర్తిస్తుంది .నమ్మకం మనిషిని నడిపిస్తుంది.మనం నమ్మితే భగవంతుడు నమ్మకపోతే రాయి. భగవంతుడు అన్ని చోట్లా ఉన్నాడు అని నిరూపిస్తుంది.

అలాగే గజేంద్ర మోక్షములో ఏనుగు మొసలి చేత బంధింపబడి శ్రీహరి ని పాహి,పాహి అని శరణు వేడినపుడు 'ఆలా వైకుంఠ పురంబులో . నగరిలో.ఆ మూల సౌధంబు దాపల'అని శ్రీహరి ఏ సమయములో నైనా . ఎట్టి పరిస్థితిలో నున్న తన భక్తుని రక్షించు టకు వస్తాడు అని ఇందులో వివరించారు.

ఇక నరకాసుర వధ ఘట్టంలో సత్యభామ పాత్రకు సరిపడే పద్యాలలో ఆమె ధైర్య సాహసాలు పాఠకులకు కళ్ళకు కనబడే విధంగా రచించారు.

సత్యభామ యుద్ధానికి సన్నిద్ధమైన తీరు ,వర్ణనలు, నవరస భావ ప్రకటనలు ఈ పద్యం లో మనకు గోచరిస్తాయి
'వేణీం జొల్లెము వెట్టి సంఘటిత ఈవి బంధైయి,భూషణ శ్రేణిని దాల్చి ' ఈ పద్యం లో సత్యభామ ముఖ కవళికలు , భావాలు చక్కగా వర్ణన చేశారు.

నిజంగా స్త్రీ శక్తి ఆమోఘం .ఆమె తనకు ఇష్టమైన వారిపై ప్రేమ, అనురాగాలు కురిపించగలదు.శత్రువు పై నిప్పులు కురిపించి మటుకు పెట్ట గలదు

రాకేందు బింబమై రవి బింబమై యొప్పు నీరజాతేక్షణ నేమొగంబు ,
కందర్ప కేతుపై ఘన ధుమ కేతుపై యొప్పు అలరు బోణి చేలా చేలంబు

అనగా ఒకే సత్యభామ భర్త శ్రీ కృష్ణునకు .శత్రువైన నరకాసురునకు వేరు వేరు గా కనబడుతుంది
ఆమె ముఖము కృషుణకు చంద్రబింబామ్ గా ,నరకునకు మండే సూర్య బింబామ్ గా ఆమె చీర చెంగు కృష్ణునకు మన్మధ బాణం గా నరకునకు తోకచుక్క గా ,ఆమె సందర్శనం కృష్ణునకు అమృత ప్రవాహమై నరకునకు అగ్ని కీల వలె, ఆమె కురిపించే బాణాలు కృష్ణునకు సంతోషము , నరకునకు రోషము కలిగించాయి

ఈ పద్యం లో శృంగార ,రౌద్ర రసములు ఒకే సత్యభామ లో యిద్దరికీ గోచరించాయి మంచి ఉల్లేఖ అలంకారంతో రస భావ ప్రకటనలతో రచించారు. దీన్నిబట్టి ఆనాడు, ఈనాడు, ఏనాడు , స్త్రీ శక్తీ కి తిరుగు లేదు, అని తెలుస్తుంది.

ఇలాటి ఎన్నో మంచి పద్యాలను అందించిన పోతన కవితా పటిమ పొగడంగా నాకు తరమే ?

❖❖❖❖❖

# అవిశ్రాంత అక్షరతపస్వి శ్రీ రెంటాల గోపాలకృష్ణ



విద్యార్థిగానే రచనకు శ్రీకారం చుట్టిన రెంటాల 182 రచనలను వివిధ ప్రక్రియలలో చేశారు. ఇందులో పుస్తకరూపం దాల్చినవి 153 కాగా, దాల్చనివి 29. వీరు దాదాపు రెండు లక్షల పుటల సాహిత్యనిధిని తెలుగువారికి అందించారు.ఇంతటి అవిశ్రాంత కృషిచేసినవారు మరొకరు కనిపించరు. బహుళ ప్రక్రియల సాహితీ విన్యాసి రెంటాల. ఆయన 1920వ సంవత్సరం సెప్టెంబరు 5వ తేదీ, కృష్ణాష్టమి నాడు గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా రెంటాల గ్రామంలో జన్మించారు. స్కూలు ఫైనల్ లో ఉండగానే 1936లో పదహేరేళ్ళ ప్రాయంలో 'రాజ్యశ్రీ' అనే చారిత్రక నవలను రాశారు. మిత్రుల సాయంతో 1939లో ప్రచురించి, సంచలనం రేపారు. దాదాపు రెండువందల గ్రంథాల రచయితగా రెంటాల సాహిత్య ప్రస్థానాన్ని ఒక్కమాటలో చెప్పాలంటే- పండిత వంశంలో మొలకెత్తిన విత్తనం సంప్రదాయబద్ధంగా ఎదిగి అభ్యుదయవాదం దిశగా పెరిగి పెద్దది అయిందనాలి. రఘువంశంతో మొదలై రష్యన్ సాహిత్యం దాకా సాగిందనాలి. భారత భాగవత రామాయణాలను ఒంటిచేత్తో తెలుగు చేసిన ఖ్యాతి రెంటాలది. కాళిదాసు 'మేఘసందేశం' బాణుడి కాదంబరి, దండి 'దశకుమార చరిత్ర', భవభూతి 'మాలతీమాధవం'... వంటి సంస్కృత కావ్యాలు. తెలుగు ప్రబంధాలు పురాణాలు రెంటాల చేతిలో సరళ తెలుగువచనంలోకి సాఫీగా ప్రసరించాయి. ఇదంతా నాణానికి ఒకవైపు. మరోవైపు అభ్యుదయకవిగా ఎన్నో స్వీయ కవితాసంపుటాలను వెలువరించిన రెంటాల- రష్యన్ రచయితలు గోర్కీ 'భయస్థుడు', టాల్‌స్టాయ్ 'అన్నాకెరినినా' పుష్కిన్ 'ఇస్పేటురాణి' వంటి గొప్ప నవలలను తెలుగులోకి తెచ్చారు. విక్టర్ హ్యూగో, మపాసా, టాగోర్‌ల సాహిత్యాన్ని పరిచయం చేశారు. బాలసాహిత్యంలో లెక్కకు మించిన రచనలు చేశారు. సినిమాలకు మాటలు, సమీక్షలు రాశారు.

రెంటాల సాహిత్య నేపథ్యాన్ని పరిశీలిస్తే తెలుగు సాహిత్యంలో అభ్యుదయ భావనలతో నరసరావుపేటలో ఏర్పడిన నవ్యకళా పరిషత్తు సభ్యులైన అనిసెట్టి సుబ్బారావు, నయాగరా కవులు బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం, కుందుర్తి ఆంజనేయులులతో ఆప్తమిత్రులుగా మెలిగారు. వీళ్లందరికీ ఆప్తుడు ,'ఎర్రజెండాల' గంగినేని వెంకటేశ్వరరావు. వీరంతా 'యవ్వనంలో పులుపుల వెంకట శివయ్యగారి రహస్య కమ్యూనిస్టు పాఠాల బోధన వల్ల ప్రభావితులు' అన్న ఆరుద్ర మాట చారిత్రక సత్యం. నయాగరా కవులలో 'తానూ ఒకడు కాలేదు గాని, వారితో ఒకటయ్యాడనిపిస్తుందన్న' కె.వి.ఆర్. మాటలు నిజం. రెంటాల రచనల్లో సంఘర్షణ (1950), సర్పయాగం (1957) కవిత్వ సంపుటాలు ఎంతో ముఖ్యమైనవి, ప్రాచుర్యం పొందినవి.

'రెండు వ్యతిరేకశక్తుల పరస్పర విరుద్ధ విన్యాసాలే ఈ సంఘర్షణ' అనే మార్క్సిస్టు ప్రాపంచిక దృక్పథాన్ని ప్రదర్శించారు. 'మానవుడా! అంత్యరక్త బిం దువు భూస్థలి ప్రవహిల్లు వరకు ప్రళయాగ్నులు ప్రజ్వరిల్లు సంఘర్షణ సాగనిమ్ము' అని

ప్రబోధించారు. ప్రసిద్ధ కవి శ్రీరంగం నారాయణబాబు 'సంఘర్షణ'కు రాసిన 'ప్రవర'లో 'భాషా ప్రయోగంలో ఛందస్సుల పోకడలో ఒక వింత గమనం, ఉద్వేగం, భావౌన్నత్యం కనబడతాయి' అని విశ్లేషించారు.


రెంటాల రచించిన 'అంతా పెద్దలే' సాంఘిక, రాజకీయ వ్యంగ్యనాటకం ఆంధ్ర ప్రజానాట్యమండలి ద్వారా ప్రచారమైంది. రెంటాల నాటక సాహిత్య సంపుటి వెలు వడింది. మరికొన్ని నాటకాలతో కలిపి 'శిక్ష' నాటిక సంపుటినీ ప్రచురించారు. ఇవన్నీ ప్రజాకళారూపాలుగా ప్రాచుర్యం పొందాయి. రెంటాలకు చిట్టగాంగ్ పోరాటయోధురాలు, వీరనారి కల్పనాదత్ అంటే ఎంతో అభిమానం, స్ఫూర్తి. కవితా సంకలనానికి 'కల్పన' అనే కాక, కూతురికీ కల్పన అని పేరు పెట్టుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ నిషేధ కాలంలో విజయవాడలోని వారి ఇంటిపై పోలీసు దాడి జరిగింది. ఆ సందర్భంలో రెంటాల తప్పించుకోగలిగారు.

శోక నిర్మూలనార్థం అఖండ జ్యోతి వెలిగిస్తున్నా! లోక కల్యాణార్థం కఠోరక్రతు దీక్ష వహిస్తున్నా! చేస్తున్నా! చేస్తున్నా సర్పయాగం చేస్తున్నా' అన్నారు రెంటాల. సర్పయాగం చేసినవాడు జనమేజయుడు అయితే ఈనాటి సర్పయాగంలో జనమే జయిస్తారన్న ఆశాభావాన్ని ప్రకటించారు. అభ్యుదయ రచయితగా రెంటాల తన సమకాలీన సమాజంలోని సంఘటనలకు స్పందించారు. ఆ కాలంలో జరిగిన పోరాటాల పట్ల అమితాసక్తిని ప్రదర్శించారు. అందుకెన్నో ఉదాహరణలున్నాయి. అందులో 'తెలంగాణ సమరగీతం' ఒకటి.

రఘువంశం నుంచి రష్యన్ సాహిత్యం దాకా రెంటాల స్పృశించని అంశం లేదు. దీనికి నిదర్శనం వారి అనువాదాలు, ప్రాచీన సాహిత్య సరళ పరిచయం. ''కాళిదాసు, భవభూతి, బాణభట్టు, భారవి, దండి, శూద్రకుడు మొదలైన సంస్కృత మహాకవుల చెప్పు కోదగ్గ గ్రంథాలకు రెంటాల మెచ్చుకోదగ్గ వచనరూపం ఇచ్చాడు. టాల్‌స్టాయ్, పుష్కిన్, కుప్రిన్ వంటి రష్యన్ రచయితల గ్రంథాలను తెనిగించాడు. భారత భాగవత రామాయణాలను ఆధునికంగా వచనపరిచాడు''... రెంటాలవారితోనూ, వారి సాహిత్యంతోనూ ఉన్న ప్రగాఢ పరిచయంతో ఆరుద్ర అన్న మాటలివి.

అభ్యుదయ సాహిత్యోద్యమ వికాసానికి, ప్రజా సాంస్కృతికోద్యమ విస్తృతికీ దోహదపడే కొన్ని రచనలు చేసి, తెలుగు సమాజాన్ని తన సాహిత్యం ద్వారా ప్రభావితం చేసిన ప్రతిభామూర్తి, ప్రజ్ఞాశీలి రెంటాలకు శతజయంతి నివాళి.









❖❖❖❖❖

# మణిద్వీప వర్ణన

-శ్రీ మతి లలితా రాంభట్ల, హైద్రాబాద్



ఈ శ్రీమన్నగరం సుమేరు అనబడే పర్వతం మధ్య శిఖరంలో ఉంది "సుమేరు శృంగ మధ్యస్థా శ్రీమన్నగర నాయిక ప్రధాన ఆధార కేంద్రం అని అర్థం." ఇది కంటికి కనబడని ఒక తేజోమయమైన భూమి సర్వ బ్రహ్మాండాలకు ఆధారం. సర్వభువనాలకి ఆధారం సుమేరు పర్వతం. ఈ సుమేరుకు మూడు శిఖరాలు ఉన్నాయి అవి **బ్రహ్మ, విష్ణు, రుద్ర** శిఖరాలు ఈ మూడింటికీ మధ్యలో ఒక ముఖ్య శిఖరం ఉంది అది **త్రికుటా.** ఆ ప్రధాన శిఖరమే 'సుమేరు మధ్యశృంగం'. ఆ దివ్య శిఖరంపై శ్రీమన్నాగర నిర్మాణం జరిగింది. అమృతమైన ఒక రసప్రవాహం, దాన్ని మధ్యలో ఉన్న మణిద్వీపం దీనిలో మొత్తం **ఇరవై ఐదు ప్రాకారాలు** ఆ తర్వాత అమ్మవారి చింతామణి గృహం ఉంది దానిలో అమ్మవారు కూర్చున్నారు. మణిద్వీప మణి అంటే రత్నాలు, ఆ రత్నాలతో కొన్ని ప్రాకారాలు ఉన్నాయి. మణిద్వీపంలో ప్రధమ ప్రాకారంలో మొదటి ఎనిమిది ధాతు ప్రాకారాలు తర్వాత కొన్ని మణుల మండపాలు, చివరకు మహా పద్మాటవి, తరువాత చింతామణి గృహం.

ఏది నిరంతరం చింతన చేస్తే అదే అవుతారు. ఆ దివ్య ధామము చింతకులు ఆ శాశ్వత ధామానికి చేరుకుంటారు.

ధాతువులు=ఇనుము, వెండి, బంగారం మొదలైనవి.

1. **<u>ప్రధమ ప్రాకారం:</u>** ఉక్కు లోహంతో నిర్మించబడింది ప్రతి ప్రాకారానికి మధ్యలో ఏడు యోజనాల దూరం ఉంటుంది
2. **<u>కాంస్య (కంచు) ప్రాకారం:</u>** ప్రధమ ప్రాకారానికి ఏడు(7) యోజనాల దూరంలో కాంస్య ప్రాకారం ఉంది. ఈ ప్రాకారంలో చక్కటి గోపురాలు వసతులు ఉన్నాయి. ఉక్కు ప్రాకారానికి కాంస్య ప్రాకారానికి మధ్య ఉన్న ఏడు యోజనాల విస్తీర్ణమైన భూమిలో రకరకాల దివ్య వృక్షాలు ఉన్నాయి.

మణిద్వీపం అంటే ప్రపంచమనే వృత్తానికి కేంద్రం. కేంద్రంలో ఏది ఉందో అదే వృత్తంలో విస్తరించి కనిపిస్తుంది. ప్రపంచంలో ఏవైతే చూస్తున్నారో వాటిలో పోషించేవి, రక్షించేవి, కాపాడేవి దివ్య వృక్షాలు చాలా ఉన్నాయి.

మణిద్వీపంలో ఏ ఏ వృక్షాలు చెప్తున్నారో అవి ఈ భూమి మీద ఉన్నట్లే అనిపిస్తాయి అవి దివ్యత్వ రూప వృక్షాలు అందుకే దీని పేరు నానా వృక్షమహోద్యానం.

ఈ ప్రాకారంలో ఉన్న ఒక్కొక్క ఉద్యానవనానికి ఒక్కొక్క అధిదేవత ఉంటారు.

3. **తామ్రమయ (రాగి) ప్రాకారం:** కాంస్య ప్రాకారం, రాగి ప్రాకారం మధ్యలో ఉన్నది కల్పవృక్షాల తోటల, కల్పవాటిక ఇక్కడనుండి ఆరు ప్రాకారాలు. మందారం, కల్పవృక్షము, పారిజాతం, సంతానం, హరిచందనం అని ఐదు రకాల కల్పవృక్షాలలో మొదటిది కల్పకం దీని తరువాత
4. **సిసామయమైన ప్రాకారం:** ఈ ప్రాకారంలో సంతాన వాటిక అనే కల్పవృక్షాల తోట ఉంది
5. **ఆరకూటమయమైన (ఇత్తడి) ప్రాకారం:** ఇటు సీసామయ ప్రాకరానికి, అటు ఆరకూట ప్రాకరాల మధ్యలో ఉన్నది హరిచందన వాటిక అనే కల్పవృక్ష తోట.
6. **పంచలోహ ధాతువులతో** కూడుకుంది ఈ ప్రాకారానికి మధ్య ఉన్నది, మందారద్రుమ వాటిక (మందార కల్పవృక్ష తోట).
7. **రజత(వెండి) ప్రాకారం:** వెండి మయమైనది పంచలోహ ధాతుప్రాకారానికి, రజత ప్రాకరానికి మధ్యలో పారిజాతం అనబడే కల్పవృక్షవాటిక ఉంది. ఇక్కడితో కల్పవృక్షాలు పూర్తి అయ్యాయి
8. **హేమసాలం ప్రాకారం:** ఇది పూర్తి బంగారంతో చేయబడింది ఇది **శ్యామలా దేవి** ఉండే చోటు. హేమసాలానికి రజత ప్రకారానికి మధ్య ఉన్నవి కడిమి చెట్లు, అవి కదంబ వృక్షాలు. ఈ తల్లిని కదంబవనవాసిని అని పిలుస్తారు. ఆ కదంబ వనాలలో శ్యామలా అమ్మవారు తన అంగ దేవతలు పరివార దేవతలు, సేనలతో కూడి ప్రత్యేక నివాసం ఉంటుంది, ఈ తల్లికి ఇక్కడ ప్రత్యేక భవనం కాక, అమ్మవారి చింతామణి గృహానికి పక్కన మరొక భవనం కూడా ఉంది. ఇక్కడ శ్యామలా దేవి మరొక రూపంతో అమ్మవారిని కొలుచుకుంటూ ఉంటుంది. ఈవిడే **మాతంగ కన్య.**

   "మాతంగ కన్యాం మనసాస్మరామి" అని కీర్తిస్తూ ఉంటారు, ఈవిడే శ్యామలా దేవి యొక్క మంత్రాలలో లఘుశ్యామల అనబడే తల్లి.

మొట్ట మొదటి ప్రాకారం నానా వృక్షమహోద్యానంలో మహాకాలుడనే ఆయన మహాకాళితో పాటు ఉంటారు. ఇక్కడ మహాకాళి-మహాకాలుడు ఉన్న యంత్రం ఉంటుంది. ఈ యంత్రంలో:

- మన్వంతర దేవతలు
- యుగ దేవతలు
- పగలు-రాత్రి దేవతలు
- చీకటి-వెలుగుల దేవతలు
- ప్రదోష దేవతలు
- సంధ్యా దేవతలు
- అర్ధరాత్రి దేవతలు
- అన్ని రకాల పూర్ణిమ అమావాస్య లో ఉన్న దేవతలు
- కాలం లో సూక్ష్మ విభాగాలైన కలా,కాష్ఠ, నిమేష, క్షణ, లవ, తృటి, ముహూర్త, కుతప, ఘోర ఇవన్నీ ఆవరణ దేవతలుగా ఉండి ఆ మధ్యలో మహాకాళి-మహాకాలుడు సర్వకాల స్వరూపం అని విరిది.

ఆరు కల్పవృక్షాలలో ఆరు ఋతువులు అధిదేవతలు ఉంటారు. ఈ ఋతువులకు మన శరీరానికి సంబంధం ఉంది. కొన్ని ఋతువులలో కొన్ని వస్తువులు దొరుకుతాయి, కొన్ని ఋతువులలో కొన్ని వ్యాధులు, బాధలు వస్తుంటాయి ఋతువులు మంచి, చెడు రెండూ చేస్తాయి. ఇప్పుడు ఈ ఋతు దేవతలను నమస్కరించుకుంటె, ఆ ఋతువుల యందు మేలు తప్ప కీడు జరగదు. ఈ ఋతు చక్రమంతా శరీరము నందే ఉంది. వారే షట్చక్రాధి దేవతలు, కాలమంతా ప్రధానంగా ఈ ఋతుశక్తుల

ద్వారానే మనకి అన్నిటినీ ఇస్తోంది. నీరు, గాలి, ఫలాలు, సస్యాలు ఇవన్నీ ఋతువుల యందు ఆధారమై ఉన్నాయి కనుక ఇక్కడి ఆరు కల్పవృక్షములు ఋతువులకి చెప్పబడుతున్నాయి.

రెండవ కల్పవృక్ష వాటికలో అధిదేవతగా ఉన్నవాడు ఆ ఉద్యానవన రక్షకుడు వసంతుడు ఈయనకు ఇద్దరు శక్తులు వారు మధు శ్రీ మాధవ శ్రీ.

మూడవ ఉద్యానవనం సంతాన_వాటిక ఇక్కడ ఉన్న ఋతుదేవత గ్రీష్మఋతువు. ఈయనకి ఉన్న రెండు శక్తులు శుక్రశ్రీ శుచిశ్రీ.

నాలుగవ ఉద్యానవనం హరిచందన వాటిక ఇక్కడ ఉండేవాడు వర్షఋతువు అధిదేవత, ఈయనకు చాలా శక్తులు ఉన్నాయి:

- నవ్యశ్రీ
- నభస్యశ్రీ
- సరసా
- సస్యమాలిని
- అంబాదుల
- నీతల్ని
- అభ్రయంతి
- మేఘయంతిక
- వర్షయంతి
- చిపుణిక
- వారిధార

ఇవి ముఖ్యమైనవి.  శ్రావణ భాద్రపదలలో మేఘయంతిక, వర్షయంతి, చిపుణిక, వారిధార ఇవి ముఖ్యమైనవి.

శ్రావణ భాద్రపద మాసాలలో మేఘాలు మబ్బులు గా మారి ధారలుగా కురిసి అన్నిటిని నింపడమనే మొత్తం పద్ధతిని ఒక్కొక్క స్థితిలో ఉండే శక్తులుగా వుండే ద్వాదశ శక్తులు.

ఐదవ ఉద్యానవనం మందార వాటిక ఇక్కడ శరదృతువు అధిదేవత ఉంటాడు. ఇషశ్రీ, ఊర్జశ్రీ అనే ఇద్దరు ప్రాణ శక్తులుగా భాసిస్తున్నారు

ఆరవ ఉద్యానవనం పారిజాత వాటికకు హేమంతఋతువు అధిదేవత, సహ:శ్రీ సహస్య శ్రీ అనే వారు ఈయన భార్యలు.

ఉద్యానవనాలలో ఏడవ దైన కదంబవన వాటిక అంటే ఎనిమిదవ ప్రాకారంలో ఉన్న దేవత శశిర ఋతువు. తపశ్రీ తపస్యశ్రీ శక్తులు వీరి స్మరణ ఆ ఋతు దేవతల అనుగ్రహాన్ని కలిగిస్తుంది.

పుష్యరాగం నుండి పగడం వరకు తొమ్మిది ప్రాక్రరాలు.

9. **<u>పుష్యరాగమయ ప్రాకారం:</u>** దీని యందు ఉన్న ప్రాకారం, బంగారు ప్రాకారం నుండి ఈ ప్రాకారం వరకు మధ్యలో ఉన్నదంతా పుష్యరాగమయమే.  ఇక్కడి నుండి అమ్మవారి ఉపాసకులు ఏ స్థాయికి చెందిన వారు ఏ ప్రాకారంలో ఉంటారో చెప్తారు. సిద్ధ జాతులలో లలితాదేవిని ఉపాసించే వారంతా పుష్యరాగమయ  ప్రాకారంలో అద్భుతమైన దివ్యానుభూతిని పొందుతూ అమ్మవారిని ఆరాధన చేస్తూ ఉంటారు. అక్కడ పొందే అనుభూతి చాలా విశేషం.
10. **<u>పద్మరాగమయ ప్రాకారం:</u>**  ఇక్కడ చారణులు అనే వారు ఉంటారు. పూర్వంలో అమ్మవారిని ఉపాసించడం వల్ల సిద్ధి పొంది దివ్య దేహములతో ఈ ప్రాకారంలో ఉంటారు. వారు ఈ లలితాంబికా దివ్య అనుగ్రహ ఆనందాన్ని పొందుతూ ఉంటారు. ఈ లోకమంతా ఆనందలోకమే, ప్రతి ప్రాకారము ఆనందమయమే. ఎవరి ఉపాసనా స్థాయిని బట్టి వారికి అనుభవం ఇక్కడ కలుగుతూ ఉంటుంది.
11. **<u>గోమేధిక ప్రాకారం:</u>** ఇది పదకొండవ ప్రకారం ఇక్కడ యోగ రూప శక్తులన్నీ ఉంటాయి. కోట్ల కొలది యోగినులు,  భైరవులు ఉంటారు. వీరు లలితాదేవిని కాలసంకర్షిణీ అనే రూపంతో ఆరాధన చేస్తుంటారు.

12. **వజ్ర ప్రాకారం:** ఇక్కడ గంధర్వులు అప్సరసలు మొదలైన వారంతా అమ్మని వజ్రేశ్వరి అనే పేరుతో ఆరాధిస్తారు. ఇక్కడ వజ్ర అనే నది ఉంది.

13. **వైఢూర్య ప్రాకారం:** ఇక్కడ పాతాళ వాసులైన నాగ జాతులైన శేష, కర్కోటక మహాపద్మ, వాసుకి, శంఖ, తక్షక, శంఖచూడ, మహాదంత, మహాఫణ మొదలైన వారంతా అమ్మవారిని ఆరాధించుకుంటూ ఉంటారు.

14. **ఇంద్రనీలమయ ప్రాకారం:** ఇక్కడ నదులు, సరస్సులు ఉంటాయి, నీరు కూడా మధురంగా ఉంటాయి. భూలోకంలో శ్రద్ధగా అమ్మవారి ఉపాసన చేసే వారంతా ఉండేచోటు ఇది. ఇక్కడివారు లలితాదేవిని ధ్యానిస్తూ ఆధ్యానానందాన్ని అనుభవిస్తారు, కానీ కర్మక్షయమైన తరువాత వారు భూమియందు ఉత్తమ జన్మలు పొందుతారు. అప్పుడు వాళ్లు జ్ఞానులై యోగులై విచారణ చేస్తారు. ద్వంద్వ రహితులు అంటే సుఖ-దుఃఖాలు, లాభ-నష్టాలు, శీతోష్ణాలకు అతీతులై, జితేంద్రియులై ఎవరైతే ఆత్మతత్వాన్ని తెలుసుకుంటారో ఆ జ్ఞానులు మాత్రమే చింతామణి గృహంలో ఉన్న అమ్మలో లీనమవుతారు.

ఇక్కడ ఉన్న వారంతా గట్టి సాధకులే సామాన్యులు కారు.

15. **ముక్తారత్నమయ ప్రాకారం:** అంటే ముత్యాల ప్రాకారం. ఇక్కడ తామ్రపర్ణి, మహాపర్ణి, సదాముక్తా, సాదోదకా అనే మంచి నదులు ప్రవహిస్తూ ఉంటాయి, ఇక్కడ ఉండే వారంతా దేవలోక వాసులు. ఇంద్రాది లోకాలలో ఉండే దేవతలు. అమ్మని ఆరాధిస్తే ఇక్కడకు చేరుతారు. ఆ దేవతలంతా ఇక్కడ దివ్యానంద అనుభవాన్ని పొందుతూ ఉంటారు.

ఇక్కడ ఉన్న దేవతలను రక్షించడానికి బ్రహ్మ, విష్ణు, రుద్ర లోకాల విభూతులు ఇక్కడ ఉంటాయి. బ్రహ్మ విష్ణు రుద్ర లోకాలు ప్రతీ బ్రహ్మండానికి ఉంటాయి. కానీ, వాటి మూలం ఇక్కడ ఉంది. ఈ పదిహేనవ ప్రాకారంలోనే అష్టదిక్పాలకుల లోకాలు ఉన్నాయి. దీని లోనే తూర్పువైపు రుద్రలోకం ఉంది.

ఈ రుద్ర లోకంలో 16 ఆవరణలు ఉంటాయి. ఈ 16 ఆవరణల మధ్యలో:

| | |
|---|---|
| 1. మహారుద్రుడు | 2. హిరణ్యబాహువు |
| 3. సేనాని | 4. దిశాంపతి |
| 5. హరికేశుడు | 6. పశుపతి |
| 7. సస్పింజరుడు | 8. త్విశీమంతుడు |
| 9. పథీనాంపతి | 10. బభ్రుశుడు |
| 11. వివ్యాధి | 12. అన్నపతి |
| 13. హరికేశుడు | 14. ఉపవీతి |
| 15. పుష్టానాంపతి | 16. భవస్యుడు |

అని ఇలా వీళ్ళ పేర్లు ఉంటాయి రుద్రం లో చెప్పబడ్డ దేవతలందరూ ఇక్కడ ఉన్నారు. ఈ భాగం వింటే రుద్రాభిషేకం, రుద్రోపనిషత్ జపించిన ఫలితాలు వస్తుందని చెప్పబడింది. అమ్మలో అన్ని విద్యలు ఉన్నాయి.

16. **మరకత ప్రాకారం:** ఇది రత్న ప్రాకారాలల్లో కీలకమైన ప్రాకారం. ఈ ప్రకారం దండనాధా దేవి అంటే వారాహి దేవి ఉండే చోటు. ఇక్కడ అద్భుతమైన గృహాలు, విస్తారమైన తాళ వృక్షములు(తాటి చెట్లు) ఉంటాయి అవన్నీ బంగారం ఆకుల తాటి చెట్లు. ఆ చెట్ల బెరడు కూడా బంగారంగా ఉంటుంది వాటి క్రిందకు వెడితే శాంతి లభిస్తుంది.

వారాహీ దేవి యొక్క సమస్త పరివార దేవతలు ఈ ప్రాకారంలోనే ఉంటారు. ఈ తల్లికి ఇక్కడే కాక అమ్మవారి చింతామణి గృహం దగ్గర మరొక భవనం కూడా ఉంది.

- ఉన్మత్త భైరవి దేవి
- స్వప్నేశీ దేవి
- తిరస్కరణీ దేవి
- కిరిపదా దేవి

మొదలైన వారాహీ శక్తులు ఇక్కడ భాసిస్తూ ఉన్నాయి.

17. **<u>విద్రుమ ప్రాకారం:</u>** అంటే పగడం దీనితో రత్న ప్రాకారాలు పూర్తి అవుతాయి. ఇది 17వ ప్రాకారం అనగా బ్రహ్మలోక వాసులందరూ ఉంటారు. అమ్మ అనుగ్రహం పొందితే ఇక్కడికి చేరుకుంటారు. బ్రహ్మదేవుని వాసం ఇక్కడ దివ్య మహర్షులు, వేదాలు కొలువై ఉంటాయి.
18. **<u>మాణిక్య మండపం</u>** దీనినే నానారత్నమయ ప్రాకారం అంటారు: ఇది చాలా ముఖ్యమైన ప్రాకారం. ఇక్కడ వైకుంఠంలో ఉన్న శక్తులన్నీ ఉంటాయి అమ్మ లోకాలలో అన్ని లోకాలు ఉన్నాయి. అమ్మలో అందరు దేవతలు ఉన్నారు. ఇక్కడే అమ్మ వారి నఖాల నుంచి పుట్టిన దశావతారాలు ఉన్నాయి. "కరాంగుళినఖోత్పన్ననారాయణదశాకృతి:" అని లలితా సహస్రంలో ఆదిశేషువు పర్యంకంపై నారాయణుడు శయనిస్తూ ఉంటాడు సమస్త ఆయుధాలతో, సర్వ శక్తులతో దామోదరుడు ఉంటాడు.
19. **<u>సహస్రస్తంభ మంటపం:</u>** ఇది 19వ ప్రకారం, ఇక్కడ శివుడు సాక్షాత్ మహేశ్వర స్వరూపుడు, మహాదేవుడు అన్న పేరుతో ప్రకాశిస్తూ ఉంటాడు ఇక్కడ 28 శైవాగమాలు రూపం ధరించి పూజలు అందుకుంటూ ఉంటాయి. లలితాదేవి భక్తులైనవారు ఈ మహాదేవుని ఆశ్రయిస్తే, వారి మంత్రం, తపస్సు సిద్ధించేటట్లు అనుగ్రహిస్తాడు.

ఇక్కడితో రత్న ప్రాకారాలు పూర్తి అయ్యాయి.

20. **<u>మనోమయ ప్రాకారం:</u>** ఇప్పటివరకు చెప్పినవన్నీ భౌతికంగా కనిపిస్తున్నాయి కానీ మనస్సు ఎన్నో కల్పించగలదు గాని భౌతికంగా వాటిని చూడలేరు. భౌతికంగా కూడా సాధ్యం కాని వాటిని సాధ్యం చేయగలిగే ప్రాకారాలు ఇక్కడ నుండి మూడు రకాలు వస్తాయి వాటిలో మొదటిది ఈ మనోమయ ప్రకారం. సహస్ర స్తంభ మంటపానికి, ఈ మనోమయ ప్రాకారానికి మధ్యలో ఒక బావి ఉంది. ఇది అమృతవాపి అమృతపు బావి. దీని స్మరణ చాలా పుణ్యప్రదం. దీనిలో జలాన్ని తాగిన వారు సిద్ధులు, మహాబలులు, వజ్ర శరీరులు, ప్రాజ్ఞులు అవుతారు. ఈ నీరు ఎంత శక్తిమంతమైనది అంటే వాసన చూసినా దాని యొక్క శక్తి లభిస్తుందని చెప్తారు. ఇక్కడ అనేక రకాల పక్షులు ఉంటాయి, ఈ పక్షులన్నీ లలితా మంత్రమే జపిస్తూ ఉంటాయి. అమృతవాపి అతి విశాలమైనది, దానిలో నౌకలు తిరుగుతూ ఉంటాయి. అక్కడికి చెరగలిగే స్థితిగల సిద్ధులకు ఆ నౌకలో విహారం చేయిస్తూంటారు. ఆ నౌకలలో ఎవరు ఎక్కాలి అనేది చూసుకొని నడిపే ఒక ఈశ్వరి ఉంటుంది. ఆవిడ నౌకేశ్వరి దేవి, ఆ నౌకేశ్వరి దేవి వారాహీ దేవి చేత నియమింపబడిన ఒక శక్తి ఆవిడ పేరు తార, తార అంటే దాటించునది

ఇక్కడ నౌకేశ్వరీదేవికి:

- సుధామాలిని
- వారుణీ దేవి

- అమృతేశ్వరీ

అని మూడు పేర్లు చెప్పారు. నల్లకలువల వంటి నీలకాంతులతో పరిచారకులు ఈ తారదేవికి ఉంటారు. తర్వాత వచ్చేది బుద్ధిశాలము

1. **బుద్ధిశాలము** : మనో ప్రాకారానికి, బుద్ధి ప్రాకారానికి మధ్యలో ఆనందవాపి అనే బావి ఉంది. ఈ బావిలోని నీరు మద్యంలా ఉంటుంది, అంటే మత్తెక్కిస్తుంది. లోకంలో చూసేవి కావు ఇవి దివ్యమైనది దీనికి పొగడపూల వాసన ఉంటుంది. బావిలోని నీరు బంగారు రంగులో భాసిస్తూ ఉంటుంది.
2. **అహంకారమయ ప్రాకారం:** ఇక్కడ విమర్శవాపి అనే పెద్ద బావి ఉంది. సుషుమ్నానాడిస్రవించే అమృతపురుచి ఇక్కడ ఉంటుంది, సుషుమ్నాంతర్గతమైనది. సుషుమ్నలో ప్రతి వారికి చిదెక్రసారూపిణి అని ఒక అమృతధార ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనలో ఒక్కొక్క ఇంద్రియ ప్రజ్ఞను దాటి ఎదిగినవాడు ఒక్కొక్క ప్రాకారానికి చేరుకుంటాడు. ఇక్కడ భక్తుడి ప్రజ్ఞ ఏ స్థాయి దాకా వచ్చాక దేహం చాలించాడో ఆ స్థాయిలో అక్కడకు చేరుతాడు. సుషుమ్నలో ఉన్న ఆ పరమమృతరసాన్ని పట్టుకూగలిగినవాడు ఇక్కడికి చేరుకుంటాడు. ఏ స్థితిలో దేహాన్ని విడిచి పెడతాడో ఆ యోగస్థితిని అక్కడ అనుభవిస్తాడు, ఇక్కడి నౌకేశ్వరీ దేవికి మరో పేరు కూరుకుళ్ళా దేవి, ఈ మూడు వాపికలు ఇడా, పింగళా, సుషుమ్నలుగా భావించవచ్చు
3. **సూర్యబింబమయ ప్రాకారం:** మన భూమికి ఒక సూర్యుడు, కానీ ఇలాంటి సూర్యులు ఎందరో ఉన్నారు వారందరికీ మూలస్థానం ఈ ప్రాకారం. ఇక్కడ తల్లి సంకల్పంలోంచి సూర్యమండలాలకి మూలస్థానం ఈ ప్రాకారం. ఇక్కడి తల్లి సంకల్పంలోంచి సూర్యమండలాలకి మూలమైన ఒక తేజఃస్వరూపుడు వచ్చాడు ఆయన పేరు **మార్తాండ భైరవుడు.** ఆయన నుండే సమస్త బ్రహ్మాండాలలోకి సూర్యుడు వచ్చాడు, ఇక్కడ ఎండ ఉంటుంది కానీ అది వేడిగా కాకుండా ఆహ్లాదమయంగా ఉంటుంది. ఇక్కడ ఉండే సురలు, సిద్ధులు, నరులు, అసురులు అందరి శరీరం సూర్యకాంతిలా ఉంటుంది. ఈ సూర్యమణ్డలం దగ్గర మార్తాండ భైరవుడు పనెండు రూపాలతో ప్రకాశిస్తూ ఉంటాడు. వీరే ద్వాదశాదిత్యులు, మార్తాండ భైరవుని దగ్గర ముగ్గురు ప్రధాన శక్తులు ఉంటారు ఆ పేర్లను విని ఆ దేవతలు అనుగ్రహించాలని నమస్కారం చేసుకుంటే చాలు బ్రతుకు బాగుంటుంది. వీరంతా అమ్మవారిని ఆరాధన చేస్తూ ఉంటారు. అవి మహాప్రకాశక శక్తి, చక్షుష్మతీ, ఛాయాదేవి అనే మూడు శక్తులు వీరి వల్లే వెలుగు వస్తోంది. మహా ప్రకాశం అంటే కాంతి, చక్షుష్మతీ అంటే కన్ను చూడగలిగే శక్తి, ఛాయ ఆంటే నీడ. వెలుగు ఉంటేనే నీడ ఉంటుంది. ఇక బాలాతపోద్గార భూమి ఆతపం ఆంటే ఎండ లేదా కాంతి. ఆ లేత సూర్యకాంతి ఉద్గారమై ఉన్న చోటు కాబట్టి దీన్ని సూర్యబింబమయ ప్రాకరమని బాలాతపోద్గారమని అంటారు.
4. **చంద్రబింబమయ ప్రాకారం:** ప్రతి ప్రాకారమధ్యలో దూరం 7 యోజనాలు. ఈ ప్రాకారంలో వెన్నెల కాంతి పరుచుకుని ఉంటుంది దీని పేరు చంద్రికొద్గారము సర్వచంద్రులకు, రసాలకు అదిదేవుడైన చంద్రుడు సోమనాథుడు అనే పేరుతో ప్రకాశిస్తూ ఉంటాడు. నిర్మలమైన ఆకారం కలిగి ఉంటాడు సోమనాథుడు వీరందరితో కలిసి అమ్మను ఆరాధిస్తూ ఉంటాడు. ఆయన చుట్టూ అశ్విన్యాది నక్షత్రాధిదేవతలు ప్రకాశిస్తూ ఉంటారు.
5. **శృంగార ప్రాకారం:** శృంగారం అంటే అలంకారం, శోభ. దీన్నే శృంగారం అంటారు. ఇది కౌస్తుభామణులతో నిర్మించబడింది. ఇది భూమియందు దొరికే మణి కాదు, సముద్రమథనంలో ఉద్భవించిన మణి. నారాయణుడు వక్షఃస్థలంలో పెట్టుకునే

మణులు. ఇక్కడ మహా శృంగార పరిఘ ఉంది హరిఘ= కందకం(అగర్త). కోటల దగ్గర కందకం తవ్వి దానిలో నీరు పోసి శత్రువులు దాటి రాకుండా ఏర్పాటు చేస్తారు. ఆ విధంగా అక్కడ మహాశృంగార పరిఘ ఉంది. దాని నిండా మంచి రసమయమైన జలం నింపబడి ఉంటుంది. దానిలో చాలామంది చక్కగా అలంకరించుకున్న అందగాళ్ళు, అందగత్తెలు విహరిస్తూ దివ్యమైన ఆనందాన్ని అనుభవిస్తూ ఉంటారు. వారందరి మధ్యలో కూర్చుని, ఆ పరిఘ అంతటిని జాగ్రత్తగా చూసుకునేవాడు మన్మధుడు. ఇక్కడ ఎవరు చింతామణి గృహంలోకి వెళ్లాలో నిర్ణయించేది ఇతడే. అది దాటి వెళ్లడం మహా కష్టం, మోహాన్ని ఎవరు పూర్తిగా జయిస్తారో వారు మాత్రమే దీనిని దాటి వెళ్ళగలరు.

ఇక్కడితో 25 ప్రాకారాల లో ప్రధానమైనవన్నీ అయిపోయాయి వీటన్నిటిని తరువాత వచ్చేది అమ్మవారు నివాసమైన చింతామణి గృహం. 25 ప్రాకారాలలో ప్రతీ ప్రాకారానికి నాలుగు గోపురాలు ఉన్నాయి. మొత్తం నూరు(100) గోపురాలు దాటాక చింతామణి గృహంలోకి ప్రవేశం. ఇది ప్రాక్రంగా చెప్పబడలేదు. ఈ చింతామణి గృహం చుట్టూ పెద్ద వనం ఉంది దాని పేరు **మహాపద్మాటవీ వనం**

మహాపద్మాటవీ వనం: మహాపద్మాటవీలో ఉన్నవన్నీ మెట్టతామరలు, మెట్టతామర అంటే నెల మీదవచ్చే తామరలు ఇవి చింతామణి గృహానికి ఆరు యోజనాల దూరంలో విస్తీర్ణంగా వ్యాపించి ఉంటాయి.

ఇక్కడి మట్టి అంతా నవరత్నమయమైనది. ముందు చెప్పుకున్న పద్మరాగ మాయప్రాకారం దగ్గర ఉన్న భూమి కూడా ఆ విధంగానే ఉంటుంది. మణులకి స్వయం ప్రకాశక లక్షణం ఉంటుంది, అమ్మవారి చోటు మణిద్వీపం అంటే స్వయంప్రకాశమైన ద్వీపం.

ఈ భూమిరత్నమయమైనది, ఆ భూమిలో బంగారు కాడలతో కూడిన పెద్ద పద్మాలు ఉంటాయి, ఒక్కొక్క కాడ పొడవు ఒక యోజనం ఉంటుంది. ఈ పద్మాల పత్రాలు పది తాటి చెట్ల పొడవు కలిగి ఉంటాయి. పూల మధ్యభాగం ఉన్న దిద్దు వంద (100) మూరల ఎత్తుతో ప్రకాశిస్తు ఉంటుంది. వాటి కాండాల నిండా చిన్న కంటకాలు అందంగా బాసిస్తూ ఉంటాయి.

మహాపద్మాటవి కక్ష్యకి తూర్పు భాగంలో అర్ఘ్య పాత్ర ఉంటుంది. శ్రీవిద్యోపాసకులు నవావరణార్చన చేసేటప్పుడు ఈ అర్ఘ్య పాత్రని పెట్టుకుంటారు. అర్ఘ్య పాత్రలో మూడు భాగాలు ఉంటాయి: ఆధారము, పాత్ర, పాత్రలో రసం. ఆధారం అగ్ని కళలతో చేయబడింది. ధూమ్రార్చి, జ్వలిని, ఊష్మ, జ్వాలిని, విస్ఫులింగిక మొదలైనవి 10 కళలతో అగ్ని అక్కడ ఉంటాడు దానిపైన 12 సూర్య కళలతో పాత్ర ఉంటుంది. దానిలో అనేక ఔషధీ జలములతో నింపిన అమృతం ఉంటుంది దీనిలో చంద్రకళలు-16 బ్రహ్మ కళలు-10 విష్ణు కళలు-9 రుద్ర కళలు-10 మహేశ్వర కళలు-4 సదాశివ కళలు-16 భావిస్తూ ఉంటాయి.

ఈ కళలతో భాసిస్తూ విశాలమైన పాత్రలో చిన్న నౌకలు ఉంటాయి. ఆ నౌకలో ఈ కళా దేవతలు క్రీడిస్తూ ఉంటారు. ఇది ఆ పాత్ర లో ఉండే సొగసు.

ఈ పాత్రలోని సర్వౌషధీ రసాన్ని మహాపద్మాటవిలో ఉండే వాళ్ళు, అమ్మవారి శ్రీ చక్రంలోని తొమ్మిది ఆవరణలో ఉండే దేవతలు తాగుతూ ఉంటారు.

వీళ్లు తాగడానికి మోసుకుని వెళ్లే పరిచారికలు ఉంటారు, శ్రీచక్రంలో త్రైలోక్య మోహన చక్రం నుండి సర్వానందమయ చక్రం వరకు చెప్పబడ్డ అణిమ మొదలైన శక్తుల నుండి కామేశ్వరి, భాగమాలినీ వరకు అందరికీ అడపా దడపా ఈ పానీయం కావాలి. వీరిని అది తృప్తి పరుస్తుంది శ్రీవిద్యలో అర్ఘ్య పాత్రను పెట్టి “తర్పయామి పూజయామి” అని చెప్తూ ఉంటారు. పరిచారకులు వచ్చి కోట్ల కొలది బంగారు రత్న కుంభాలతో తీసుకుని వెళ్లి అణిమాది దేవతలకు ఇస్తూ ఉంటే వారు తాగుతూ ఉంటారు. అటువంటిదే ఈ అర్ఘ్య పాత్ర.

మహాపద్మాటవి కక్ష్యకు ఆగ్నేయ దిగ్భాగంలో అగ్నికుండం ఉంది. ఒక్క ఇంటికే అగ్నిహోత్రం చేసుకోవాలి అన్నప్పుడు, విశ్వమనే ఇంటికి దంపతులైన ఆ కామేశ్వరి కామేశ్వరులు విశ్వరక్షణ కోసం అగ్నిహోత్రం చేస్తారు. అక్కడ ఆగ్నేయ దిగ్భాగంలో చిదగ్ని రగులుతూ ఉంటుంది. ఆ చిదగ్నికుండంలో హోత్రిగా లలితా మహాదేవి, హోతగా మహాకామేశ్వరుడు ఈ సుధాధారాలు హోమంలో వేస్తూ ఈ గృహానికి నైఋతి భాగంలో చక్రరాజరథం భాసిస్తూ ఉంది.

గృహ రాజానికి వాయువ్య భాగంలో మంత్రిణీ దేవి యొక్క గేయచక్ర రథం ఉంటుంది. ఈశాన్యభాగంలో వారాహీ దేవి యొక్క కిరిచక్ర రథం ఉంటుంది. చింతామణి గృహానికి ఆగ్నేయ దిక్కులో ఉన్న చిదగ్నికుండానికి పడమటి దిక్కులో గాయత్రి దేవి మందిరం దాని పక్కన అభయంకర మందిరం ఉంటుంది. దాని పక్కన సూర్య మందిరం, ఓంకార మందిరం, చక్షుష్మతి మందిరం, గంధర్వరాజ మందిరం, తురీయ గాయత్రి మందిరం, శ్రీహరి మందిరం, మహాగణపతి మందిరం, పంచాక్షరీ మంత్ర వాచ్యుడైన శివ మందిరం, త్ర్యక్షర మంత్ర వాచ్యుడైన మహామృత్యుంజయ మందిరం, సర్వమంత్రాధి దేవతలు అక్కడ ఉన్నారు. ఇవన్నీ చింతామణి గృహానికి చుట్టూ ప్రధానంగా ఈ అగ్నిహోత్రానికి చుట్టూ ఉన్నాయి. చింతామణి గృహం యొక్క తూర్పు ద్వారానికి దక్షిణం వైపు మంత్రిణీ దేవి అయిన శ్యామల దేవి యొక్క ఇల్లు ఉంది. వామ భాగంలో దండనాథ అయిన వారాహీ దేవి యొక్క ఇల్లు ఉంది. మధ్యలో ఉన్న చింతామణి గృహం రెండు యోజనాల విస్తీర్ణం కలిగి ఉంది. ఇక్కడ గోడలు ఒక్కొక్కటి క్రోసెడు విస్తీర్ణంలో ఉంటాయి. ఆ గోడలలో ఇటుకలు, మట్టి, రాయి,  ఏమీ లేవు అన్నీ చింతమనులే చిచ్ఛక్తి స్వరూపమే చింతామణి గృహం.

చిచ్ఛక్తి మహాతేజస్సే శివశక్త్యైరూపిణీ లలితాంబిక భాసిస్తున్నది. కోరుకున్నవన్నీ ఇచ్చే మణులే చింతామణులు ఇల్లాలి లక్షణమే ఇంట్లో కనబడుతుంది. అమ్మ అందరి చింతనలను తీర్చే అసలు చింతామణి కనుక ఆవిడ ఉన్న ఇల్లు కూడా ఆవిడ వెలుగుతోనే నిండి ఉంది.

చింతామణి గృహం యొక్క అన్ని ద్వారాలలోన శక్తి దివ్యమైన శక్తుల నివసిస్తూ ఉంటాయి, ఆ ప్రాంతమంతా తల్లి యొక్క ఎర్రని కాంతులతో ప్రకాశిస్తూ ఉంటుంది. ఈ చింతామణి గృహం మధ్యభాగంలో ఒక మహా పీఠం ఉంది, అదే శ్రీచక్రం. శ్రీచక్రానికి మధ్యభాగంలో బిందువు, బిందువు దగ్గర ఒక మంచం పరచబడి ఉంది ఇక్కడ శ్రీచక్రంలో దేవతలందరూ వర్ణింపబడ్డారు మంచానికి నాలుగు కోళ్ళు, మధ్యలో ఒక బల్ల ఉంది, వాటిలో ఒక పాదం జపాకుసుమంలా ఉంది అంటే అది మంచానికి ఆగ్నేయ భాగంలో ఉంది. ఆ కోడు బ్రహ్మ దేవుని స్వరూపం, అలా బ్రహ్మాత్మకమైన పాదం ఆగ్నేయ దిశలో ఉంది.

రెండవ పాదం నైఋతి దిక్కులో ఉంది, ఇది విష్ణ్వాత్మక మైనది. ఇది ఇంద్రనీల కాంతులతో భాసిస్తూ ఉంటుంది. మూడవది రుద్రాత్మక పాదం శుద్ధస్ఫటికంలా ఉండి వాయువ్య దిక్కులో ఉంటుంది. ఈశ్వరాత్మకమైన పాదం కర్ణికారము (కొండ గోగుపువ్వు) రంగులో భాసిస్తూ ఉంటుంది, ఇది ఈశాన్య దిక్కున ఉంటుంది. మహేశ్వర శక్తి మధ్యలో పరచబడిన బల్ల దానిమ్మ పువ్వు రంగులో ఉంటుంది అది దానిమ్మ పువ్వు రంగులో ఉండటానికి ఆదిశంకరులు భావిస్తూ "నిజానికి అది తెల్లనిదమ్మ!" కారణం అది సదాశివుడు విశుద్ధమైన తత్వం అది,  సర్వారుణ అయిన తల్లి అక్కడ కూర్చోవడంతో అది సదాశివుడు విశుద్ధమైన తత్వం అది. సర్వారుణ అయిన తల్లి అక్కడ కూర్చోవడంతో అది అంతా వ్యాపించి ఆయన ఎర్ర పడిపోయాడని వర్ణించారు. విశుద్ధమైన ఆత్మ ఇన్నటికి కారణమని భావింప చేసేది ఆయన యొక్క అఖండ శక్తి అయిన జగదంబిక అని దీనిలో తత్వం. ఈ విధంగా భాసిస్తున్న ఆ బల్లపైకి ఎక్కడానికి 36 రకాలు మెట్లు ఉన్నాయి ఇవే ప్రపంచంలో వ్యాపిస్తున్న 36 తత్వములు.

దానిపైన "శివకారే మంచే పరమశివ పర్యంత నిలయాం" కామేశ్వరుడైన పరమశివుడు ఉన్నాడు. ఆయనే ఐదు అయ్యాడు మొత్తం కలిపి "శివాకారేమంచే" అన్నారు. పేరుకి నాలుగు కోళ్ళు బల్ల అని చెప్పినా అంతా కలిసి ఒకే కర్ర కదా! చూడటానికి ఐదుగురైనా అంతా కలిపి ఒకే శివుడు. సృష్టి పని పెట్టుకుంటే ఐదు సృష్టి పని లేకపోతే విసుద్ధతత్త్వమైనవాడే. సృష్టి

చెయ్యాలనుకున్నప్పుడు కామేశ్వరుడు, ఆ కామేశ్వరునీ యొక్క అంకంలో అమ్మవారు ఉన్నారు ఆయన ఎంత అందగాడో! ఈయన తూర్పు దిక్కుకు అభిముఖంగా ఉన్న దయాన్వితుడు అద్భుతంగా అలంకరించుకుని కూర్చుని ఉన్నాడు. ఈయనిది ఎప్పుడూ 16 ఏళ్ల వయసు, అందమైన వెన్నెలవంటి నవ్వులతో ఆయన బుగ్గలు మెరిసిపోతున్నాయి అంత అందంగా ఉన్నాడు స్వామి. ఆయన యొక్క అంకంలో అమ్మ ఉంది "శివకామేశ్వరాంకస్థా" అయ్యింది. ఆయన నుంచి విడదీయలేని శక్తిని అని చెప్పడానికి అమ్మ ఆయన ఒడిలో కూర్చుంది.

ఆ తల్లి చుట్టూ పెద్ద తెర (చాందినీ) కట్టబడింది, అదే మహామాయా యవనిక, ఆపైన ఒక చక్రం ఉంది,

అది ఇంద్రగోపా వితానం దాని నుండి అద్భుతమైన రత్నకాంతులు వస్తూ ఉంటాయి. వాటిని ధ్యానించాలి అక్కడ బాసిస్తున్నది ఈ తల్లి.

ప్రాకారాలు అన్నీ చూసి ఆనందించిన మనం చేరవలసిన చోటు ఇది, మన మనసు అక్కడ నిలిచిపోవాలి.

<u>ఫలశ్రుతి</u>

ఎవరైతే ఈ నానా వృక్ష మహోద్యానం నుండి క్రమంగా ధ్యానిస్తూ బిందు స్థానంలో ఉన్న లలితాదేవి వరకు

భావిస్తారో వారికి పరమ పరమైన గతి తప్పకుండా లభిస్తుంది. ఇది శ్రద్ధగా విన్నా స్మరించినా వివరించి చెప్పిన కుతూహలంతో అడిగిన వారంతా ధన్యులు, వారికి సద్గతి లభిస్తుంది. ఈ విషయాలను ఒక పుస్తకంలో రాసి ఆ పుస్తకాన్ని పట్టుకున్నా పరమగతిని పొందుతారు.

25 తత్వాలే 25 ప్రాకారాలు ఈ ప్రపంచమంతా వ్యష్టిగాని సవిష్టిగాని ఈ జీవుడు 25 తత్వాలతో నిండి ఉన్నదే సంఖ్యా ప్రకారంగా పంచతన్మాత్రలు, పంచభూతాలు, పంచజ్ఞానేంద్రియాలు, పంచకర్మేంద్రియాలు, మనో బుద్ధి అహంకారం ఇవి మొత్తం 25. ఈ 25 కూడా 26వదైన పరమేశ్వరి చైతన్యం చేతనే వెలుగుతున్నాయి 24 నేను అనుకునేవాడు జీవుడు ఎవరి హృదయం అమ్మవారిని నిరంతరం ఆరాధన చేస్తూ ఉంటుందో వారి శరీరమే శ్రీమన్నగరం, అదెప్పుడు శ్రీమంతమే, శ్రీమంతమంటే జ్ఞానవంతం, ప్రకాశవంతం, కాంతివంతం, లక్ష్మీవంతం మన శరీరంలో అమ్మ వెలుగు ప్రసరిస్తోదని ఎరుక కలగాలి. అలాంటి వారికి ఇంద్రియాలు ఇంద్రియాల్లా కాకుండా అమ్మవారి విభూతులు వలే గోచరిస్తూ ఉంటాయి. అవి తెలుసుకొని క్రమంగా "స్వాత్మైవ దేవతా లలితా విశ్వ విగ్రహా" అని ఆ మూలంలో సహస్రార కమలంలో భావిస్తున్న ఆ తల్లిని గ్రహించగలమని చెప్పడమే ఇప్పటివరకు తెలియజేసిన శ్రీమన్నగర వర్ణనకతటికి అసలైన పరమార్థం.

ఎవరైతే ఈ చింతనం నిరంతరం చేస్తూ ఉంటారో వారి యొక్క ఇంద్రియ ప్రవృత్తులు, మనోప్రవృత్తులు, బుద్ధిప్రవృత్తులు ప్రాణప్రవృత్తులు మొత్తం లలితామయమై వారి ఉనికే మణిద్వీపం అయిపోతుంది. అలాంటివారు సంచరిస్తుంటే అమ్మవారు తిరుగుతున్నట్లే కనుకనే దీనిని భావన చేస్తూ అమ్మవారి మంత్రం చేయాలి.

ఉదయాన్నే నిద్ర లేచి మంచం మీద కూర్చుని క్రమంగా ఒక్కొక్క చక్రాన్ని దాటుతున్నట్లు ధ్యానం చేసి పైనున్న శిరస్సులో సద్గురు పాదుకలను స్మరించాలి. వేడి నీళ్ళ స్నానం సాధకుడికి మంచిది జలమును శుద్ధి చేస్తుంది, వేడి చేయడం వల్ల అగ్ని కూడా కలుస్తుంది కనుక అది శుద్ధం చేస్తుంది.

ఆ తర్వాత ఎర్రని రంగు అమ్మకి ప్రీతిపాత్రమైనది కనుక ఎర్రని కనకాంబరం రంగు కలిగిన పట్టుబట్టగాని లేదా మడి వస్త్రం కాని కట్టుకుని పవిత్రంగా తనని తాను అలంకరించుకొని కుంకుమ బిందువు ఫాలభాగాన్ని అలంకరించుకోవాలి. కొంతమంది తల్లిని కాంతితో భాసిస్తూన్నట్లు ధ్యానిస్తారు అటువంటివారికి దివ్యమైన జ్ఞానసిద్ధి వాక్సిద్ధి లభిస్తాయి.

ఎవరైతే అనాహత చక్రంలో అమ్మవారిని తెల్లని కాంతులతో ధ్యానిస్తారో వారికి దివ్యమైన సిద్ధులు లభిస్తాయి తర్వాత అమ్మవారిని నీల కాంతులతో భాసిస్తూ హృదయం నుంచి ఫాలం వరకు ధ్యానించాలి. అక్కడి నుండి ఫాలభాగం పైన అంతా కూడ శశి జ్యోత్స్న ధవళాకృతి: అని చెప్పారు.

"శిర:స్థితా చంద్రనిభా ఫాలస్థేంద్ర ధను:ప్రభా
హృదయస్థా రవిప్రఖ్యా త్రికూణాంతరదీపికా"

అని లలితాసహస్త్రంలో చెప్పారు. ఇలా అమ్మవారిని హృదయం నుండి శిరస్సువరకు ఊర్ధ్వచక్రాలలో ధ్యానించాలి. ఇది ఉత్తతమైన సాధన. ఇది దివ్యమైన విద్య ఉత్తతమైన గురువుల దగ్గర పొందాల్సింది. ఎవరికైతే లలితా దేవిని పూజించాలని బుద్ధి పుడుతుందో వారికింక భయంలేదు వారింక క్రింద పడరు. వారిస్థానం బట్టి పై పైకి వెళ్ళుతూ ఉంటారని చెప్పారు. ఇది ఆత్మవిద్య అని చెప్పబడుతోంది.



❖❖❖❖❖









తెలుగు అసోసియేషన్ సిడ్నీ

